


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 187 శుక్రవారం 06 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

# 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మంత్రులు సవిత, సంధ్యారాణి**

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు**

**మహిళల ఉపాధి కల్పనే లక్ష్యం 36 ఎంవోయూలు**


**డ్వాక్రా సంఘాలకు చెక్ ల పంపిణీ**

**మహిళా లబ్ధిదారులకు వాహనాల అందజేత**



**అమరావతి**

ఈ నెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రులు ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అమరావతి లోని పేరెడ్స్ గ్రౌండ్ లో జరగనున్న ఈ వేడుకల సందర్భంగా మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా 36 ఎంవోయూలు చేసుకో నున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, చేనేత, జౌళి శాఖ, సీఆర్డీయే, గుంటూరు జిల్లా అధికారులతో మంత్రులు సవిత, - మిగతా3లో



## శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం

- సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు
- యుద్ధాలకు ముగింపు పలకాలి
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం

### జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో

# దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

- జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం: అసెంబ్లీలో చంద్రబాబు
- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్లు కొత్త నినాదం
- రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడం భవిష్యత్తుకు ప్రమాదకరమని వెల్లడి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తామని ప్రకటన
- తెలుగు జాతి శక్తిమంతంగా ఉండాలంటే జనాభా 5 కోట్లకు తగ్గకూడదని ఉద్ఘాటన



**అమరావతి**

గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అసెంబ్లీ వేదికగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ప్రకటనపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా ప్రసంగించారు. ఒకప్పుడు జనాభా నియంత్రణే పరమావధిగా భావించిన తాము, నేడు జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్ మెంట్) వైపు ఎందుకు అడుగులు వేయాల్సి వచ్చిందో సవివరంగా తెలియజేశారు. - మిగతా3లో

## ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

- కుటుంబ నియంత్రణ నుంచి పాపులేషన్ మేనే-జ్మెంట్ వైపు ఏపీ అడుగులు
- 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం వృద్ధులే ఉండే ప్రమాదం
- పిల్లలు లేని వారికి ఐవీఎఫ్ ద్వారా ప్రభుత్వమే సాయం

## బీహార్‌లో బీజేపీకా బాస్?

బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం

రాజ్యసభకు నితీష్.. లః బీహార్ సీఎం రేసులో ఇద్దరు?

బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చు

సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు





## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్

- ఇక పెద్దల సభకు వెళ్లనున్న బిహార్ సీఎం నీతీశ్
- రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



## ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

- అంతర్జాతీయ పరిస్థితులు ఎలా ఉన్నా భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు సిద్ధమన్న రష్యా రాయబారి



## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి భారత్ సంతాపం

- ఐదు రోజుల క్రితం ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడిలో ఖమేనీ మృతి
- ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి విదేశాంగ కార్యదర్శి

## రీ లొకేషన్ కోసం

# ప్రత్యేక పాలసీ

- 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'
- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ



**అమరావతి**

రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశా-ఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు. ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో - మిగతా3లో



## కల్తీ పాపం వైఎస్సార్సీపీదే

ఆందోళనల మధ్యే మండలిలో నెయ్యిపై ప్రకటన

వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనల మధ్యే మండలిలో కల్తీ నెయ్యిపై ప్రకటన

నివేదికలన్నీ నెయ్యిలో కల్తీ జరిగినట్లు చెబుతున్నాయని వెల్లడి

వారి ఐదేళ్ల పాపాలే శాపాలై 11 సీట్లకు పరిమితమైందని మండిపాటు

## భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

- ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారు
- భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- అయినా మోదీ మౌనమే వహిస్తారా? : రాహుల్ గాంధీ



## ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న

# మావోయిస్టులు

**ఒకట్రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో లొంగిపోనున్న సాయుధ మావోయిస్టులు**

**రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం**

**100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలిసే అవకాశం**



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# బీహార్‌లో బీజేపీకా బాస్?





**పాట్నా:** బీహార్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోనున్నట్లు నితీష్ కుమార్ అధికారికంగా ప్రకటన చేశారు. తాను రాజ్యసభకు వెళ్తున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో తదుపరి బీహార్ ముఖ్యమంత్రి ఎవరు? అనే చర్చ మొదలైంది.

అయితే, బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో ఇద్దరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చని తెలుస్తోంది. అలాగే, నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కాగా, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక, సామ్రాట్ చౌదరి బీహార్ రాజకీయాల్లో అంతర్భాగంగా ఉన్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పటి నుండి ప్రస్తుతం రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వరకు బీజేపీ నాయకుడిగా కీలక పదవులను నిర్వహించారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా రెండవసారి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు. రాయ్ ప్రస్తుతం హోంమంత్రిగా పనిచేస్తున్నారు. కేంద్రంలో పని చేయడానికి ముందు, రాయ్ బీహార్‌కు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. రాయ్ హాజీపూర్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. 2015లో రాయ్ పార్లమెంటరీ టికెట్ గెలుచుకుని ఉజియార్‌పూర్ నుండి ఎంపీగా పనిచేశారు. మరోవైపు.. నితీష్ కుమారుడు నిశాంత్ డిప్యూటీ సీఎం అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

**నితీష్ కీలక వ్యాఖ్యలు..**

అంతకుముందు సీఎం నితీష్ కుమార్ ట్విట్టర? వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.'గత రెండు దశాబ్దాలకు పైగా మీరు నాపై ఉంచిన విశ్వాసం, మద్దతు నిరంతరం కొనసాగుతోంది. అదే బలంతో మేము బీహార్ రాష్ట్రానికి, మీ అందరికీ సంపూర్ణ నిబద్ధతతో సేవ చేయగలిగాం. మీ విశ్వాసం, మద్దతు వల్లే బీహార్ ఈరోజు అభివృద్ధి మరియు గౌరవానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఇందుకు నేను గతంలో కూడా మీ అందరికీ పలుమార్లు కృతజ్ఞతలు తెలిపాను. నా పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచే ఒక కోరిక నా మనసులో ఉంది.

బీహార్ శాసన మండలి (విధాన మండల) రెండు సభలతో పాటు, పార్లమెంట్‌లోని రెండు సభల సభ్యుడిగా కూడా ఉండాలని ఆశించాను. ఆ క్రమంలో ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా మారాలని కోరుకుంటున్నాను. మీతో నా ఈ అనుబంధం భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతుందని నేను పూర్తి నిజాయితీతో హామీ ఇస్తున్నాను. మీ అందరితో కలిసి అభివృద్ధి చెందిన బిహార్ నిర్మాణం అనే సంకల్పం అలాగే కొనసాగుతుంది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వానికి నా పూర్తి సహకారం మరియు మార్గదర్శనం ఉంటుంది' అని ఆయన అధికారిక ప్రకటన చేశారు.

# శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.

**పరస్పర గౌరవం ద్వారా సమస్యలను!**

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

**సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!**

అదే సమయంలో భారత్- ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలై జేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.



**గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!**

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్?లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

**దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు**

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదు-ర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

**ఐరాసలో భారత్‌తు స్థానం అత్యంత అవసరం!**

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

**వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!**

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని, శాశ్వత శాంతి ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే భారత్ య-ూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతుండటం రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేస్తోందని స్టబ్ చెప్పారు. ముఖ్యంగా హెల్సింకి, ఎస్పో ప్రాంతాల్లో వేలాది భారతీయులు నివసిస్తున్నారని వెల్లడించారు. ఇక స్టబ్ ఐర-న్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ మోదీ సరదాగా స్పందించారు. "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే ట్రయాథ్లాన్‌ను భారత్--ఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని అన్నారు. ఏదేమైనా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణంలో శాంతి, సంభాషణ, రాజనీతిని ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది.

# భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు



పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు.

ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు.

**భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు**

భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారు-ణమన్నారు.

**'భారత్ ఆహ్వానించకపోతే ఇరాన్ నౌక వచ్చేదే కాదుట'**

భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తెలిపారు. 'ఆ నౌకను అమెరికా అన్యాయంగా ముంచేసిన ఘటనపై స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంటుంది. ఇలాంటి సున్నితమైన అంశాన్ని భారత్ విస్మరించడం సరికాదు. భారత్ ఆహ్వానించకుంటే, ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదు. మనమే ఆ నౌకకు ఆతిథ్యం ఇచ్చాం. సైనిక విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు, ఆత్మరక్షణ సాధనాలను తీసుకొని రాలేదు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్



బిహార్ సీఎంగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్ ఇక పెద్దల సభకు వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్యసభ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు ఎన్?డీఏ అభ్యర్థులు ఉపేంద్ర కుశ్వాహా, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో త్వరలోనే నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. త్వరలో బిహార్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని నీతీశ్ కుమార్ అంతకుముందు ఎక్స్‌లో పోస్టు చేశారు. శాసనసభ, శాసనమండలితో పాటు పార్లమెంటు ఉభయ సభల్లోనూ సభ్యుడిగా ఉండాలనేది తన ఆకాంక్ష అని అందులో రాసుకొచ్చారు. అదేవిధంగా రెండు దశాబ్దాలుగా తనను నమ్మి మద్దతు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వారి మద్దతు వల్లే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజ్యసభ ఎంపీగా తన ప్రయాణాన్ని ప్రారంభించాలని, అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, బిహార్?తో తన బంధం కొనసాగుతోందని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ బిహార్ అభివృద్ధికి కృషి చేస్తానని నీతీశ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**అమిత్ షా హాజరు**

నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. తొలుత పట్నాకు చేరుకున్న ఆయన పార్టీ చీఫ్ నితిన్ నబీన్?ను కలిశారు. ఆ తర్వాత నీతీశ్? కుమార్? అధికారిక నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను అమిత్?షా ప్రశంసించారు. బిహార్ అభివృద్ధికి నీతీశ్? చేసిన కృషిని షా గుర్తుచేశారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ చేసిన సేవలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అధ్యాయంగా నిలుస్తాయని కొనియాడారు. అదేవిధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలు బిహార్ పురోగతికి నీతీశ్ గణనీయమైన కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని రకాల పథకాలు రాష్ట్ర ప్రజలకు చేరేలా నీతీశ్ కుమార్ కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి రాజ్యసభ సభ్యుడిగా మళ్లీ దిల్లీకి తిరిగి రావడాన్ని ఎన్డీఏ తరఫున స్వాగతిస్తున్నామని అమిత్ షా పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నీతీశ్ చేసిన సేవలు బిహార్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని, అలాగే గౌరవిస్తారని షా పేర్కొన్నారు.

**కాంగ్రెస్, ఆర్‌జేడీ తీవ్ర విమర్శలు**

మరోవైపు, నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్?జేడీ నేత తేజస్వీ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ రాజకీయంగా నీతీశ్ కుమార్‌ను 'హైజాక్' చేసిందని ఆరోపించారు. నీతీశ్?ను సీఎం పదవి నుంచి తొలగించడానికి బీజేపీ సుముఖంగా ఉందని గతంలో చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అదే జరిగిందన్నారు.

"మేం ముందునుంచే చెప్పాం. నీతీశ్ ఆరు నెలలకంటే ఎక్కువ కాలం ఆ పదవిలో ఉండరని. అంతేకాదు, బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకున్న వారిని నాశనం చేసిన చరిత్ర ఉంది. ఓబీసీలు, దళితులు, గిరిజన వర్గాలకు అనుకూలంగా నిలిచే నాయకత్వాన్ని బీజేపీ కోరుకోవడం లేదు. ఏదేమైనా మేం చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది. నీతీశ్ కుమార్‌ను కేంద్ర రాజకీయాలకు పంపడం బిహార్ ప్రజల ఆశయాలకు విరుద్ధం" అని తేజస్వీ ఆరోపించారు.ల ఇదిలా ఉండగా, నీతీశ్ కుమార్? తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కర్షీడా తీవ్రంగా స్పందించారు. "బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందే ఇప్పుడు నిజమైంది. నీతీశ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు జరిగిన భారీ ద్రోహం" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో రాసుకొచ్చారు.

## భారత్‌కు ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ రష్యా కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు సరఫరా చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉన్నామని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నేడు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన అలిపోవ్.. చమురు సరఫరాదారులు ఎవరనేది నిర్ణయించుకోవాల్సింది భారత నాయకత్వమేనని, అయితే రష్యా మాత్రం భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని భరోసా ఇచ్చారు. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణలపై స్పందిస్తూ, సమస్య ఏదైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని అలిపోవ్ అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరగా ఈ ఘర్షణలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో యుద్ధం ఇంకెంత కాలం కొనసాగుతుందని విలేకరులు ప్రశ్నించగా.. "ఆ విషయం నాకేం తెలుసు? ఈ ప్రశ్నకు సమాధానం నాకంటే అమెరికాకే బాగా తెలుసు" అని ఆయన వ్యంగ్యంగా బదులిచ్చారు. మరోవైపు, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సాయుధ దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. పరిస్థితిని తిరిగి రాజకీయ, దౌత్యపరమైన పరిష్కార మార్గంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో శనివారం ఫోన్లో మాట్లాడారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన శాంతియుత చర్చలకు విఘాతం కలిగించేలా అమెరికా, ఇజ్రాయెల్ వ్యవహరించాయని, వారి దుందుడుకు చర్యలను అడ్డుకునేందుకు ఇరాన్ నాయకత్వం తీసుకుంటున్న చర్యలను అరాఘ్చీ వివరించారు. ఈ అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రష్యా విదేశాంగ మంత్రి లావ్‌రోవ్.. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు అంతర్జాతీయ చట్టాల సూత్రాలకు, నిబంధనలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి ఇవి తీవ్ర ముప్పు అని, పర్యవసానాలను పూర్తిగా విస్మరించి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇరాన్‌పై దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పరస్పర గౌరవం, అంతర్జాతీయ చట్టాల ఆధారంగా శాంతియుత పరిష్కారాల కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా కృషి చేసేందుకు రష్యా సిద్ధంగా ఉందని లావ్‌రోవ్ హామీ ఇచ్చారు. ఇటీవల ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేయడంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో సహా పలువురు అగ్రనాయకులు మరణించడంతో పరిస్థితి మరింత దిగజారింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా డ్రోన్, క్షిపణి దాడులతో అమెరికా స్థావరాలు, మిత్రపక్షాల బలగాలపై విరుచుకుపడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా రాయబారి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ

-మొదటిపేజీ తరువాయి

అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయ-సున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు. వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధ-రణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్?ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్?లు పెట్టే ఏర్పాటు చేస-్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.?

వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుంద న్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? చెప్పారు.

# కల్తీ పాపం వైఎస్సార్సీపీదే

తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగినట్లు నివేదికలన్నీ చెబుతున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళన మధ్యే కల్తీ నెయ్యిపై శాసనమండలిలో మంత్రి ప్రకటన చేశారు. అనంతరం చర్చ ముగిసినట్లు ప్రకటించిన ఛైర్మన్ సభను రేపటికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యిపై శాసనమండలిలో వాడీవేడీ చర్చ తర్వాత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన చేశారు. హిందూ మత విధ్వంసమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలన సాగిందని మంత్రి ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీకి పాల్పడిన నాటి పాలకులు ఆ విషయాలను బయటపెట్టే నివేదికలను తొక్కిపెట్టారని ఆరోపించారు. సీబీఐ నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన సిట్ కల్తీ విషయాన్ని నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారు ఐదేళ్లు చేసిన పాపాలే శాపాలై 11 సీట్లకు పరిమితమైనా ఆ పార్టీ తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తిరుమల పవిత్రతను దెబ్బతీసింది జగనే**

మండలి ఛైర్మన్?ను అవమానిస్తున్నారంటూ సభలో వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనకు దిగారు. ఈ సందర్భంలో మాట్లాడిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తాను క్రిష్టినన్ కాదు హిందువుని అంగీకరించినందుకు మండలి ఛైర్మన్?పై సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఛైర్మన్?ను అవమన పరిచేలా విపరీతంగా ట్రోలింగ్ చేస్తూ కించపరుస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో తనపై ప్రచారంపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ఛైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు వైఎస్ జగన్ నూటికి వెయ్యి శాతం క్రిష్టియన్ అని తాను మాట్లాడి 24 గంటలైనా ఇంకా ఎందుకు క్రిష్టియన్ కాదని చెప్పలేదని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసింది వైఎస్ జగనే అని ధ్వజమెత్తారు. వాస్తవాలు హిందూ సమాజానికి తెలుస్తాయని సంబంధం లేని అంశాలపై సభలో గొడవ చేస్తున్నారని దుయ్యబట్టారు. 2 బిల్లులకు మండలి ఆమోదం: కళంకిత ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీడీ బోర్డు ఛైర్మన్?ను తొలగించాలని శాసన మండలిలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. సభ ప్రారంభం కాగానే ఈ అంశంపై చర్చించాలని వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, భరత్ వాయిదా తీర్మానం ఇచ్చారు. ఆ వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ తిరస్కరించారు. శాసనసభలో ఆమోదం పొందిన 2 బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు 2026కు మండలి ఆమోదించింది. ఏపీ జన విశ్వాస్ సవరణ బిల్లు 2026కు మండలి ఆమోద ముద్ర వేసింది.

# ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు



సాయుధ మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్పగించనున్నట్లు సమాచారం. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.

ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.ఆపరేషన్ కగార్ ఉద్ధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటలపాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది.

**జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఈమధ్య అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చిన మావోయిస్టు నాయకుల విషయం కూడా చర్చకు వచ్చింది. మిగిలిన మావోయిస్టు నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం సంబంధించిన విషయాలను సీఎం ఈ సమావేశంలో వివరించారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయని మొత్తం 591 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, వీరందరికీ ప్రభుత్వం తరపున కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం అందించే మద్దతు గురించి కూడా చర్చించారు.

# తమిళనాడుపై రోజా ఫోకస్



**తిరుపతి :** ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.య-స్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎ-స్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

## జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

-మొదటిపేజీ తరువాయి:


ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) ప్రమాదకర స్థాయిలో 1.5కి పడిపోయిందని సీఎం గణాంకాలతో సహా వివరించారు. ఇదే ధోరణి కొనసాగితే దక్షిణాది రాష్ట్రాల్లో నెగెటివ్ గ్రోత్ నమోదవుతుందని, భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే జనాభా నిర్వహణ విధానాన్ని తెరపైకి తెచ్చామన్నారు. గతంలో మాల్తూషియన్ థియరీ ప్రకారం జనాభా విపరీతంగా పెరిగితే ప్రకృతి వైపరీత్యాలు, కరవు కాటకాలు వస్తాయనే భయం ఉండేదని, అందుకే ఆనాడు కఠినమైన జనాభా నియంత్రణ చర్యలు చేపట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. 96-97 ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం 'బ్రేక్ సైలెన్స్' అంటూ ప్రచారాలు నిర్వహించామని, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక విప్లవం, కుటుంబ నియంత్రణ చర్యలతో సామాజికంగా ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. అయితే, నాడు తీసుకున్న ఆ చర్యల ఫలితంగా ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని, ప్రస్తుతం జనాభా తగ్గుదల అనేది కొత్త సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే.. ముగ్గురు ముద్దు" అనే కొత్త నినాదాన్ని తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. చైనా కేవలం ఒక్క సంతానం విధానంతో ఇప్పుడు వృద్ధాప్య జనాభాతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోందని ఉదహరించారు. ఈ క్రమంలోనే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. కుటుంబంలో ఎక్కువ మంది సభ్యులు ఉండేలా, మైక్రో ఫ్యామిలీస్ స్థానంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. పెద్ద కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులపైనా సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బాల్య వివాహాలు సమస్యగా ఉండేవని, ఇప్పుడు ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం వల్ల సంతానలేమి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. యాంత్రిక జీవనం వల్ల మానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయని అన్నారు. పేదలు, గిరిజనుల్లో జననాల రేటు బాగానే ఉన్నా, ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాల్లో (ఏపీఎల్) పిల్లలను కనడం తగ్గిపోయిందని విశ్లేషించారు. ప్రపంచంలో మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారతదేనని, ఎన్డీయే హయాంలోనే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని గుర్తు చేశారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి ఆర్థికంగా ఆదుకున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దూరదృష్టితో ఈ పాపులేషన్ పాలసీని తీసుకువస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతి శక్తిమంతంగా నిలవాలంటే ఏపీ జనాభా 5 కోట్లకు తగ్గకుండా నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాబోయే 30-40 ఏళ్లలో సమాజంలో సుస్థిరత, సంపద సృష్టి జరగాలంటే ఇప్పుడే సరైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ పాలసీపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి, అవసరమైన మార్పులతో పకడ్బందీగా అమలు చేస్తామని, ఈ చారిత్రక సంకల్పానికి ప్రజలందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత కీలకమైన 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శా-సనసభలో కీలక ప్రకటన చేశారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఫ్యామిలీ ప్లానింగ్' విధానం నుంచి ఇకపై 'పాపులేషన్ కేర్' వైపు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సిద్ధం చేసిన ముసాయిదా పాలసీని సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జననాల రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) ఆందోళనకరంగా పడిపోతోందని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు. 1993లో 3.0గా ఉన్న ఫెర్టిలిటీ రేటు ప్రస్తుతం 1.5కు పడిపోయిందని తెలిపారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులే ఇప్పుడు ఏపీలోనూ కనిపిస్తున్నాయన్నారు. జననాల రేటు ఇలాగే వేగంగా తగ్గిపోతే భవిష్యత్తులో పనిచేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉన్నవారికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కదేమో అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పుడు జోక్యం చేసుకోకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే 2047 నాటికి మన జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పాపులేషన్ మే-నేజ్‌మెంట్ కోసం 'ఐదు అంచెల లైఫ్ సైకిల్' విధానాన్ని తెరపైకి తెచ్చినట్లు వెల్లడించారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని అనే ఐదు పిల్లర్ల ద్వారా మహిళ గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగా ఉందని, దీనిని 59 శాతానికి పెంచగలిగితే రాష్ట్ర జీఎస్డీపీ 15 శాతానికి చేరుతుందని అంచనా వేశారు. సంతానోత్పత్తి సమస్యలతో బాధపడే దంపతులను ఆదుకునేందుకు 'మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) పద్ధతిలో తక్కువ ఖర్చుతో లేదా సబ్సిడీపై ఐవీఎఫ్ సేవలు అందించే ఆలోచనలో ఉన్నామన్నారు. అలాగే అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తీసుకురావడం ఈ పాలసీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ముసాయిదా పాలసీని ప్రజల ముందు ఉంచుతున్నామని, దీనిపై రాబోయే నెల రోజుల పాటు విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే దీనికి తుది రూపం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-మొదటిపేజీ తరువాయి.. సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ వేడుకలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మేలు కలిగేలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దే క్రమంలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. సీఎం సమక్షంలో 36 ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. డ్వాక్రా మహిళలతో ల్యాప్ టాప్ బ్యాగులు, క్యారీ బ్యాగులు, రెడీ మేడ్ దుస్తుల తయారీకి శిక్షణివ్వడదానికి సెర్ప్ తో ఆప్కో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. సీఎం చేతుల మీదుగా నాలుగు ఎన్ఆర్ఎల్ఎం క్లస్టర్లను ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఎమ్మిగనూరు (కర్నూలు), చీరాల(బాపట్ల), రాజాం(విజయనగరం), పొందూరు(శ్రీకాకుళం)లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. మహిళా దినోత్స వేడుకల సందర్భంగా 23 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా డ్వాకా మహిళా సంఘాలకు రుణాలఅందజేయనున్నామన్నారు. మిల్లెట్ కార్ట్ లు 2, ఎగ్ కార్ట్ లు 5, రైతు బజారు వ్యాన్ 1, బొలెరో వాహనాలు రెండు, ఆటోలు 5, ట్రాక్టర్లు 5, ర్యాపిడో ద్విచక్ర వాహనాలు 5 మహిళ లబ్ధిదారులకు సీఎం చంద్రబాబునాయుడు అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు, ఫ్రీ బస్, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రధాన ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా,



సంపాదకీయం

# అభివృద్ధి అంటే విధ్వంసం కాదు!

## మూసీ ప్రక్షాళనలో మానవీయ కోణం ఏది?

## నివాస హక్కులను కాలరాయడం అప్రజాస్వామికం

స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా, నేటికీ సామాన్యుడి సొంతింటి కల ఒక అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాలు ప్రజాక్షేమం కంటే 'అభివృద్ధి' అనే ఆకర్షణీయమైన పదం వెనుక దాగి ఉన్న కార్పొరేట్ ప్రయోజనాలకే పెద్దపీట వేయడం శోచనీయం. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చర్చనీయాంశంగా మారిన మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. నదిని ప్రక్షాళన చేయడం, కాలుష్యాన్ని తరిమికొట్టడం అనేది నగరవాసులందరి ఆకాంక్షే అయినప్పటికీ, ఆ పేరుతో వేలాది మందిని నిరాశ్రయులను చేయడం ఏ రకమైన పాలన అని మేధావులు ప్రశ్నిస్తున్నారు.



అధికారం కోసం అడ్డదారులు తొక్కడం, తాయిలాలతో ఓట్లు దండుకోవడం పరిపాటిగా మారిన నేటి రోజుల్లో, ఒక ప్రభుత్వానికి మరో ప్రభుత్వానికి తేడా లేకుండా పోతోంది. గతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయించి, రైతులను రోడ్డున పడేసిన తీరును తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదు. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో అదే రకమైన అరాచకానికి తెరలేపడం ఆందోళనకరం. అహ్మదాబాద్‌లో పటేల్ విగ్రహం కంటే ఎత్తైన గాంధీ విగ్రహాన్ని మూసీ తీరాన నెలకొల్పాలన్న ప్రభుత్వ ఆశయం గొప్పదే కావచ్చు, కానీ వేలాది మంది పేదల గూడు చెడగొట్టి నిర్మించే విగ్రహం ఆ మహాత్ముడి ఆశయాలకే తూట్లు పొడవడం కాదా?

మూసీ నది వెంట దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రజలకు ఈ మట్టితో, ఆ ఇళ్లతో విడదీయలేని అనుబంధం ఉంది. వారిని బలవంతంగా ఖాళీ చేయించే ముందు ప్రభుత్వం కొన్ని ప్రాథమిక ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న పాలకులు, ఈ పేదలకు ఎక్కడ భూమి ఇస్తారు? ఇల్లు కోల్పోయిన వారికి ఇచ్చే పునరావాసం కేవలం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే చిన్న గదులకే పరిమితమా? పునరావాసం అంటే కేవలం ఒక పైకప్పు ఇవ్వడం కాదు; అక్కడ వారికి ఉపాధి, విద్యా, వైద్య సదుపాయాలు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే.



ఖమ్మం జిల్లాలో ఖజాదాన్ భూముల పేరుతో అర్ధరాత్రి ప్రజలను తరిమికొట్టిన ఘటనలు ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు నిజంగానే ప్రజల కోసమే అయితే, అందులో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. "భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు" అనే స్పష్టమైన హామీతో పాటు, పూర్తిస్థాయి మౌలిక వసతులతో కూడిన కాలనీలను ముందే నిర్మించి చూపాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం, కానీ ఛిన్నాభిన్నమైన ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పాలకులు తమ 'అభివృద్ధి' దాహాన్ని పేదల కన్నీళ్లపై తీర్చుకోకుండా, మానవీయ కోణంలో ఆలోచించి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# తగ్గేదే లేదంటున్న ఇరాన్

## ఇజ్రాయిల్, అమెరికాకు దీటుగా జవాబు

- మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే అంటూ.. అంతర్జాతీయ కథనాలు



**టెహ్రాన్, మార్చి 5:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్–చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979–1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.

# అమెరికా మరో దుస్సాహసం

## అణు వార్‌హెడ్ క్షిపణి పరీక్ష

**వాషింగ్టన్, మార్చి 5:** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా భారీ అణు సామర్థ్యం గల క్షిపణి పరీక్ష నిర్వహించడం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికా సైన్యం కాలిఫోర్నియా తీరంలో ఉన్న వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి శక్తిమంతమైన మినిట్‌మ్యాన్–3 ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ పరీక్షను అమెరికా సాధారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిందని అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి పరీక్ష సాంటా బార్బరా సమీపంలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నిర్వహించారు. ఈ ప్రయోగంలో నిరాయుధ రాకెట్‌ను ఉపయోగించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ప్రయోగించిన క్షిపణి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మార్షల్ ఐస్ ల్యాండ్ సమీపంలోని లక్ష్యాన్ని కచ్చితంగా తాకినట్లు అమెరికా స్పేస్ ఫోర్స్ వెల్లడించింది. మినిట్‌మ్యాన్–3 క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థలో కీలక భాగమని అధికారులు తెలిపారు. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిరోషిమాపై పడేసిన అణుబాంబుల కంటే 20 రెట్లు శక్తివంతమైన వార్‌హెడ్‌లను మోయగల క్షిపణి అని అధికారులు చెబుతున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ ప్రకారం.. ఈ పరీక్ష పూర్తిగా రక్షణాత్మక ప్రయోజనాల కోసం నిర్వహించిందని అధికారులు తెలిపారు. క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం, ప్రభావం, సిద్ధంగా ఉండే చర్యలను పరీక్షించడం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అలాగే వివిధ మిషన్ ప్రొఫైల్స్ ద్వారా మినిట్‌మ్యాన్–3 వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా భూమి ఆధారిత అణు దాడి వ్యవస్థ సిద్ధతను నిర్ధారించుకోవడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.



అంతర్జాతీయ భద్రతా పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రక్షణ వ్యవస్థలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌పై దాడులు చేసిన నేపథ్యంలో ఈ క్షిపణి పరీక్ష జరగడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అయితే ఈ పరీక్షకు ఆ ఘటనలతో ప్రత్యక్ష సంబంధం లేదని అమెరికా స్పష్టం చేసింది.



# అమెరికా కోసం భారత నావికాదళం

## అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్

## వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ, మార్చి 5:** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# ఇరాన్ యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

## గల్ఫ్‌లో 23 వేల మంది చిక్కకున్నట్లు కథనాలు

**న్యూఢిల్లీ, మార్చి 5:** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్‌లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలించే నౌకలు కూడా ఉన్నాయి. ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో భారత్ జెండాలు ఉన్న 12 నౌకలు, తూర్పు వైపున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో మరో 24 నౌకలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియాకు సమీపంలోని ఎర్రసముద్రంలో భారత జెండాలున్న నౌకలు లేవని సమాచారం. రెండు నౌకలు మాత్రం ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఏడెన్ జలాలను దాటుతున్నాయట. ఈ నౌకల్లో సుమారు 1,074 మంది భారతీయులు ఉన్నారట. యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రాంతాల్లో పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నౌకలను జాగ్రత్తగా గమనిస్తోంది. అక్కడ ఇరుక్కుపోయిన భారతీయ సిబ్బందితో చర్చిస్తోంది. భారతీయ జెండాలు, సిబ్బంది ఉన్న నౌకల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా మంగళవారం కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 6 మార్చి 2026


## మిషన్ హార్టి విజన్ ద్వారా
# ఉద్యానసాగు విస్తరణ
### రైతులకు నిరంతర ఆదాయాన్ని అందించాలి - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం (మనసులోమాట ):** జిల్లా ప్రతినిధి మార్చి 05 : జిల్లాలో మిషన్ హార్టి విజన్ అమలు చేయడం ద్వారా ఉద్యాన పంటల సాగును పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. దీనికోసం పటిష్టమైన ప్రణాళిను రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో, సమష్టిగా కృషి చేయడం ద్వారా దీనిని సాధించాలని సూచించారు. డిఆర్‌డిఏ, వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ సేద్యం, ప్రకృతి వ్యవసాయం, విద్యుత్, మార్కెటింగ్ తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి చేయాలన్న ఉద్దేశ్యంతో సంప్రదాయ వరి పంటకు బదులు ఉద్యాన పంటలను సాగు చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ ప్రత్యేక మిషన్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఉద్యాన పంటల ద్వారా రైతులకు నిరంతర ఆదాయం వస్తుందన్నారు. ఈ ఖరీఫ్‌లో 6 వేల ఎకరాల్లో అదనంగా వివిధ ఉద్యాన పంటల సాగు చేపట్టడం ఈ మిషన్ లక్ష్యమని పేర్కొన్నారు. కనీసం 5 ఎకరాలను ఒక క్లష్టర్‌గా రూపొందించాలని సూచించారు. ఈ విధంగా ఒక రైతు సేవా కేంద్రం పరిధిలో మూడు నుంచి నాలుగు క్లష్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ క్లష్టర్ ఉద్యాన పంటలకు అనువుగా ఉండాలని, కనీసం 180 మీటర్ల లోపు విద్యుత్ కనక్షన్ ఉండాలని, అక్కడి రైతుల సమ్మతి ఉండాలని స్పష్టం చేశారు. ఇలా గుర్తించిన క్లష్టర్ తరపున భూగర్భ జల శాఖకు ధరఖాస్తు చేస్తే, వారు వివిధ పరీక్షలను నిర్వహించి, నీరు ఎక్కడ లభ్యమవుతుందో గుర్తిస్తారని తెలిపారు. ఇలా గుర్తించిన చోట, వాల్టా చట్టం క్రింద తాహసీల్దార్ అనుమతితో బోరు తవ్వడం జరుగుతుందన్నారు. బోరు తవ్వడానికి అయ్యే ఖర్చును డిఆర్‌డిఏ ద్వారా రుణంగా ఇప్పిస్తామని, దానిని 24 వాయిదాల్లో తీర్చాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామ ఉద్యాన, వ్యవసాయ శాఖ సహాయకులు, ఇతర సిబ్బంది రైతులతో చర్చించి, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా పండించే పంటలను నిర్ణయిస్తారని తెలిపారు. కేవలం ఒకే పంటకు పరిమితం కాకుండా, వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలను పెంచడం ద్వారా రైతుకు నిరంతర ఆదాయాన్ని సమకూర్చవచ్చునని సూచించారు. అవసరమైన చోట డ్రిప్, స్పింకర్ల సేద్య పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఐదు ఎకరాల పొలం ఉండి, నీటి సదుపాయం ఉన్న రైతులను సైతం ఈ మిషన్‌కు ఎంపిక చేయాలన్నారు. పండిన పంటను రైతు బజార్లద్వారా, మున్సిపల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే విక్రయ కేంద్రాల ద్వారా విక్రయించడానికి ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అలాగే విశాఖ మార్కెట్‌కు కూడా పంపించి విక్రయిస్తామన్నారు. సేంద్రీయ పంటలకు ఎంతో డిమాండ్ ఉందని, ఈ రకమైన సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఏప్రెల్ నాటికి క్లష్టర్ల ఏర్పాటు, రైతుల ఎంపిక పూర్తి కావాలని, మేలో కార్యక్రమాన్ని అమలు చేసి, జూన్ నుంచి పంటల ఉత్పత్తి వచ్చేవిధంగా కార్యాచరణను రూపొందించాలని ఆదేశించారు. వారానికి కనీసం వెయ్యి ఎకరాల చొప్పున గుర్తించి, వీలైనంత త్వరగా నిర్ణయించిన ఖరీఫ్ లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ మిషన్ ద్వారా ఉద్యాన పంటల సాగును విస్తరించడం ద్వారా, మన జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస పాణి, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, ఉద్యానశాఖ డిడి చిట్టిబాబు, ఏపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, జెడ్‌బిఎన్ఎఫ్ డిడి ఆనందరావు, మార్కెటింగ్ ఏడి రవికిరణ్ లు మాట్లాడుతూ, రైతుల ఆలోచనా విధానంలో, వారి దృక్పథంలో మార్పు తీసుకువచ్చి, ఉద్యాన పంటలవైపు మళ్లేలా చేయాలని కోరారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగును విస్తరించడం, ధరల నియంత్రణ, రైతులకు నిరంతర ఆదాయాన్ని పెంచడమే ఈ మిషన్ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తమ సిబ్బందిని కోరారు.



### 66, 73 వార్డులలో జీవీఎంసీ ప్రధాన కమిషనర్
# కేతన్గర్ సుడిగాలి పర్యటన

**గాజువాక (మనసులోమాట ) మార్చి 5..** గాజువాక : జీవీఎంసీ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గ్ నియోజకవర్గంలో 66, 73వార్డులలో జోనల్ కమిషనర్ శేషాద్రి తో పాటు పలు అధికారులతో కలిసి పర్యటించారు. గురువారం జరిగిన ఈ పర్యటనలలో ఇరు వార్డుల టిడిపి అధ్యక్షులు గోమాడవాసు సింగూరు అనంతులు ప్రధాన కమిషనర్ తో పాటు వార్డులో పర్యటించి వార్డులో ఉన్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 66వ వార్డు పరిధిలో మోహిని థియేటర్ వెనుక ఉన్న ప్రధాన గడ్డ తోపాటు కణితి రోడ్డు రత్నా వారి వంటిల్లు కూడలిలో ఏర్పాటు అవుతున్న సెంటర్ ఫౌంటైన్ పనులను పరిశీలించారు. ఫౌంటైన్ పనుల ఆలస్యంపై కొంత అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం మళ్ళీ పర్యటన వస్తానని ఇంజనీర్ విభాగం సభ్యులందరూ ఉండాలని సూచించారు. అలాగే అలాగే ఇంటి పనులు సేకరణ విషయంలో కూడా కమిషనర్ ప్రశ్నించారు. అదే ప్రాంతంలో ఉన్న ఒక గృహ యజమాని సుమారు రెండు లక్షల రూపాయలు ఇంటి బకాయి ఉండడంతో వారికి ఈ నెలాఖరు వరకు గొడవిచ్చి బకాయి ఉన్న పూర్తి సొమ్మును చెల్లించాలని లేనియెడల సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



## జిల్లా అభివృద్ధి సూచికలు మెరుగుపరచాలి..
### - జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి: మార్చి 5: జిల్లా అభివృద్ధి సూచికలు లో వెనుకబడ్డ పలు విభాగాలు పనితీరు మెరుగుపరుచుకొని ఏ ప్లస్ గ్రేడ్ కు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాల సాధన పనితీరుపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లో వ్యవసాయ, ఉద్యాన శాఖ, పాడి, పట్టు, మత్స్య శాఖలు, పరిశ్రమలు, మహిళా, శిశు సంక్షేమ, పోలీసు, వైద్య ఆరోగ్య, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఆర్ బ్ల్యూ ఎస్, అటవీ శాఖ తదితర శాఖలో కేటాయించిన లక్ష్యాలను, సాధించిన ప్రగతిని సమీక్ష చేశారు. కొన్ని శాఖలు చాలా అంశాలలో సీ గ్రేడ్ లో ఉన్నాయని పనితీరు మెరుగుపరుచుకొని ఏ ప్లస్ గ్రేడ్ కు చేరుకోవాలని తెలిపారు. జిల్లా గ్రోత్ రేట్‌ను పెంచి ముందువరుసలో నిలపడం లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఓ బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### పి.జి.ఆర్.ఎస్ అర్జీలను పునరావృతం కాకుండా
# తక్షణమే పరిష్కరించాలి
### - అర్జీ దారునితో సమస్యపై ఫోన్లో చర్చించి, ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



అల్లూరి సీతారామరాజు జిల్లా /పోలవరం జిల్లా ,మనసులో మాట మర్చి05: జిల్లాలో ప్రజా పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలు, రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల నుండి అందిన అర్జీలను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెండు జిల్లలా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన అర్జీలపై వారి వారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అర్జీలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, రెవిన్యూ క్లినిక్ భూ సంబంధిత సమస్యలు, మ్యుటేషన్లు మరియు ఇతర రెవిన్యూ అంశాలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు సమస్య తీరడం కోసం ఎన్నో ఆశలతో ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారని, వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాణ్యమైన పరిష్కారం మన వద్దకు దొరుకుతుందని, అర్జిదారుడు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించకుండా ఇతర కారణాలతో టెక్నికల్ సమస్యలను చూపి వాటిని కేవలం అర్జీని క్లోజ్ చేయడం ముఖ్యం కాదని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు. అర్జీ దారం నుండి ఒకే సమస్యపై అప్లికేషన్ ప్రూనావృతం కాకుండా చూడాలన్నారు. అప్పుడే అర్జిదారుడు సంతృప్తి చెంది ఐవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించినప్పుడు వారు సంతృప్తికరంగా ఒకటి నొక్కి వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు.

ఆర్టీసీ బస్సు డిపోలలో మరుగుదొడ్ల వినియోగము పరిసరాల శుభ్రత పై ప్రజల నుండి సంతృప్తికరం లేదని, ఆర్టిసి బస్సు డిపోల ప్రాంగణంలో చెత్త పేరుకుపోయి ఉంటుందని, ఆర్టీసీ అధికారులు పూరుకుపోయి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకొని సంబంధిత అధికారులు పర్యవేక్షించి బస్సు డిపో ప్రాంతాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు.

డోర్ టు డోర్ కలెక్షన్, తడి పొడి చెత్త కలెక్షన్,వినియోగం పై ప్రజా వ్యతిరేకత శాతం తగ్గించాలని, వారికి చెత్త కలెక్షన్ పై అవగాహన కల్పించాలని పంచాయతీరాజ్, డి ఎల్ పి ఓ అధికారులను ఆదేశించారు.

ఏకోటూరిజం ప్రాంతాలలో ఎన్విరాన్మెంట్ ఉండే విధంగా చూడాలని ఫారెస్ట్,టూరిజం, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో పోలవరం, అల్లూరి జిల్లా కు సంబంధించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు తిరుమణి శ్రీ పూజ, స్మరణ రాజ్, చింతూరు ఇంచార్జ్ పీవో శుభం నోక్వాల్,రెవిన్యూ అధికారులు పాడేరు ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, పాడేరుఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరరావు , వివిధ మండలాల తహశీల్దార్లు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి:** ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక తోటపాలెంలోని శ్రీనివాస జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. పరీక్ష వివరాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పకడ్బంధీగా పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రాధమిక చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న మందులు గురించి కలెక్టర్ ఆరా తీశారు. సరిపడినన్ని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## క్రీడా రంగంలో జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి
### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్



**పాడేరు, మార్చి, 5 (మనసులో మాట) :** ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి యూత్ గేమ్స్ , ఓపెన్ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. బ్యాడ్మింటన్ అండర్ 14 భాగంలో ఏపీటీ డబ్ల్యూ ఆర్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు కే. జర్నీ పాల్ బి. యశ్వంత్ తేజ జి .సుజిత్ అండర్ 16 విభాగంలో ఎస్ రాజు రీత్సు , పాడేరు సెయింట్ అండ్ స్కూల్ చెందిన పీ.జీ. అభిషేక్ బంగారు పతకాలు సాధించి జిల్లాకు కీర్తి తీసుకొచ్చారు. వాలీబాల్ విభాగంలో అండర్ 14 ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలలో ఎస్ లక్ష్మయ్య అథ్లెటిక్స్ విభాగంలో అండర్ 16 ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి జూనియర్ నేషనల్ భువనేశ్వర్ నిర్వహించగా వాటిలో టి . సూర్యనారాయణ పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఏ జగన్మోహన్రావు స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పి ఎస్ మూర్తి అలాగే కోర్సులు డీకే స్వామి కె రాజబాబు వై శ్రీనివాసును అభినందించారు జిల్లాకు క్రీడల మరింత పేరు తెచ్చేలా విద్యార్థులు

## స్వర్ణాంధ్ర కేలండర్ ఆవిష్కరణ



విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన స్వర్ణాంధ్ర - 2047 కేలండర్ ను జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. వాటిని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పి.గోవిందరాజులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### జిల్లాలో నిర్దేశించిన గడువులోగా అనుమతి పొందిన
# మొబైల్ టవర్ల నిర్మాణం పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరు/ పోలవరం జిల్లా, మర్చి , 5 ( మనసులో మాట ):** జిల్లాలో మొబైల్ కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, అనుమతులు లభించిన సిగ్నల్ టవర్స్ ను నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనుల ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంబందించిన అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, బిఎస్ఎన్ఎల్,జియో,ఫారెస్ట్, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన రెండు జిల్లలా అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో మొబైల్ టవర్ల నిర్మాణం, సిగ్నల్ వ్యవస్థ, రోడ్డు కనెక్టివిటీ పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక సలహాలు సూచనలను తెలియజేశారు.

జిల్లాలలో అనుమతులు పొందిన బిఎస్ఎన్ఎల్, జియో నెట్వర్క్ సంస్థలకు సంబంధించిన అధికారులతో సెల్ టవర్లను ఏర్పాట్లపై, వారి సమస్యలు సంబంధించి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని, పనులపై ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ముందుగానే చర్చించుకోని క్లియరెన్స్ తీసుకోవాలని, టవర్స్,రోడ్స్ ఏర్పాట్లు పై వచ్చిన ప్రతిపాదనలు అనుమతులపై వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.టవర్ల ఏర్పాటులో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించేందుకు రెవిన్యూ, ఫారెస్ట్, బి.ఎస్.ఎన్.ఎల్, జియో అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అనుమతులు - నిర్మాణ పనులు ఇప్పటికే అనుమతులు లభించిన ప్రాంతాల్లో ఏమాత్రం ఆలస్యం చేయకుండా టవర్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు మొబైల్ సేవలు అందడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం నిర్ణీత గడువులోగా సిగ్నల్స్ అందుబాటులోకి వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు.


ఫీల్డ్ లెవల్ పర్యవేక్షణ చేసి పనుల పురోగతిని నిర్ధారించాలన్నారు. పర్యవేక్షణ జరిపిన అనంతరం ఎప్పటికప్పుడు పనితీరుపై సమీక్షించుకొని ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యను వెంటనే పరిష్కరించుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రెండు జిల్లాల ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు,అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, బి.ఎస్.ఎన్.ఎల్, జియో ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోదాము పై నుండి జారిపడి వ్యక్తి మృతి



**ఎస్. రాయవరం, మార్చి 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం కోరుప్రోలుగ్రామంలో ని శ్రీ సత్య వినాయక ఫైబర్ ఫ్యాక్టరీ గోదాము పైకప్పునుండి జారిపడి ఒక వ్యక్తి మృతిచెందినట్ల ఎస్ ఐ విభీషణరావుతెలిపారు. గురువారం ఉదయంప్రత్తిపాటి సత్యనారాయణ కుచెందిన ఫైబర్ స్టోరేజ్ షెడ్ పై రేకులు మార్చేందుకు రిపేరు చేస్తూ పైకి ఎక్కిన కొమ్ము నూకరాజుఅనే బాబ్జి(50) అనే వ్యక్తి వెంటిలేషన్ ఫైబర్ షీట్ పై కాలు వేసి అక్కడి నుంచి ప్రమాదవశాత్తు జారి పడటంతోగాయపడగా, చికిత్సకోసం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ మృతిచెందినట్లు ఫిర్యాదు అందినట్లు ఎస్ ఐ తెలిపారు. దీనిపైకేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# 8న 'అస్మిత' క్రీడా పోటీలు

## ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లకు అవకాశం

శ్రీకాకుళం సిటీ, మార్చి 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో 'అస్మిత' అథ్లెటిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ (మేరా యువ భారత్), జిల్లా యంత్రాంగం, జిల్లా క్రీడా సాధికారిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి.

పోటీల వివరాలు:

మార్చి 8న ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ క్రీడల్లో మూడు విభాగాల్లో పోటీలు ఉంటాయి.

- ఈవెంట్స్: 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంతో పాటు టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుట), ఫన్ గేమ్స్ నిర్వహించనున్నారు.
- వయో పరిమితి: 13 ఏళ్ల లోపు వారు, 13-18 ఏళ్ల లోపు వారు, 18 ఏళ్లు పైబడిన యువతులు/మహిళలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.

రిజిస్ట్రేషన్ ఇలా..

ఆసక్తి గల క్రీడాకారిణులు nsrs.kheloindia.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. పాల్గొన్న వారందరికీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఆన్‌లైన్ పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేస్తారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు మెడల్స్ ప్రధానం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన బాలికలు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నర్సీపట్నంకేడిపేట రహదారిపై కారు బోల్తా

## పలువురికి గాయాలు



గొలుగొండ, మార్చి 5,( మనసులో మాట):అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పరిధిలో నర్సీపట్నంకేడిపేట రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. లింగంపేట రామచంద్రపురం సెంటర్ సమీపంలో వెళ్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై స్థానిక పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.

# రాంబిల్లిలో చురుగ్గా జనసేన సభ్యత్వం నమోదు



రాంబిల్లి మార్చి 5 ( మనసులో మాట ) జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాంబిల్లి మండలంలోని ఆ పార్టీ అధ్యక్షుడు పప్పల నూకన్న దొర ఆధ్వర్యంలో చురుగ్గా జరుగుతుంది. ఫిబ్రవరి 26వ తేదీ నుండి మండలంలోని జనసేన పార్టీకి సభ్యత్వ నమోదుకు మంచి ఆదరణ లభించిందని నూకన్న దొర తెలిపారు. మండలంలోని గ్రామ గ్రామానికి వెళ్లి ఇంటింటికి సభ్యత్వాల తో లక్ష్యం పూర్తి చేయడానికి కోరుతున్నామని అలాగే పార్టీ సిద్ధాంతాలను వారికి వివరిస్తున్నామన్నారు. గురువారం కొప్పుగుంది పాలెం, కొత్తపట్నంగ్రామాల్లో సభ్యత్వం తీసుకున్న వారికి బీమా తో భద్రతను కల్పిస్తున్నామన్నారు. ఈనెల 10వ తేదీతో సభ్యత్వ నమోదు ముగిస్తున్నందున ఆసక్తిగల రైతులు మహిళలు యువకులు ముందుకొచ్చి సభ్యత్వాన్ని పొందాలని నూకన్న దొర కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎర్రిపల్లి నాగరాజు, బద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు

# 8 న అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవం

- పసిడి కలశ ప్రతిష్ట, రాజగోపుర ప్రతిష్ట, మహాసంప్రోక్షణ వేడుకలు
- నూకాంబిక అమ్మవారి దేవస్థాన చైర్మెన్ పీలా నాగశ్రీను









**అనకాపల్లి, మార్చి 5 (మనసు లో మాట ):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పసిడి కలశ, రాజగోపుర ప్రతిష్ట, మహాసంప్రోక్షణ మహోత్సవం వేడుకలు ఈనెల 8 న ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు జరుగుతున్నాయి. ఆరాధ్య దైవం శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పున ప్రతిష్ట మహోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ యాళ్ల శ్రీధర్ తెలిపారు. కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో, మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారధ్యంలో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. అన్నిటికి మించి సుమారు 100 అడుగుల ఎత్తులో గల రాజగోపురం నూతన శోభ తో ముస్తాబయిందన్నారు. దేవాలయం చుట్టూ భారీ విద్యుత్ దీపాల అలంకరణతో మిరిమిట్లు గొలుపుతున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని వారు తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకోవడంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్ లు ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణ భక్తులకు సైతం అమ్మవారి దర్శనం భాగ్యం కు ప్రాధాన్యత కల్పించినట్లు దేవస్థాన చైర్మెన్ నాగశ్రీను తెలిపారు. మూడేళ్ల తర్వాత అమ్మవారి మూలవిరాట్ కు పూజలు నిర్వహించి, ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలు మధ్య ఈనెల 5 నుంచి 8 వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయని వారన్నారు. పురోహితులు రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో రేజేటి సీతారామాచార్యులు, గోపి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు పూజా సామాగ్రితో పాల్గొనవచ్చునని విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం పురవీధుల్లో పసిడి కలశాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. 6 న ఉదయం 8 గంటల నుంచి వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు జరుగుతాయన్నారు. 7న ప్రత్యేక పూజలు జరుగుతాయని చెప్పారు.

8 న ఉదయం 10.58 నిమిషాలకు పసిడి కలస ప్రతిష్ట జరుగుతుందని వారు చెప్పారు. అధికసంఖ్యలో భక్తులు హజరై తీర్థప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉన్నతాధికారులు హజరవుతారని వారు తెలియజేశారు.

# అనకాపల్లి లో ఘనంగా నూకాంబిక అమ్మవారి పసిడి కలశల ఊరేగింపు

## అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ చే కార్యక్రమం ప్రారంభం



**అనకాపల్లి, మార్చి 5 (మనసులో మాట ):** ప్రసిద్ది చెందిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి పసిడి కలశ ఊరేగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందు గా అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి పండగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నేపథ్యంలో ఈనెల 17,18 న అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదిలావుంటే 8 న అమ్మవారి పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ వద్ద నుండి శ్రీ అమ్మవారి పసిడి కలశల ఊరేగింపు మహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి అనకాపల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ కలశ లకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్,దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస యోజన

# టిడ్కో గృహాల పురోగతి

### ప్రభుత్వం లబ్దిదారుల సంక్షేమానికి కట్టుబడి వుంది - ఎపి టిడ్కో విజయనగరం ప్రోజెక్టు ఆఫీసరు శ్రీరామ్




**విజయనగరం, (మనసులోమాట జిల్లా ప్రతినిధి ):** మార్చి, 05: జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస యోజన (గ్రామీణ్) – టిడ్కో గృహాల పురోగతిలో వున్నవని, ప్రభుత్వం లబ్ధిదారుల సంక్షేమానికి కట్టుబడి వుందని విజయనగరం ఎపి టిడ్కో ప్రోజెక్టు ఆఫీసరు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. గృహ నిర్మాణ పురోగతి గురించి వివరిస్తు విజయనగరం జిల్లాలో 2018లో ఫేజ్ 1 మరియు 2 కింద మొత్తం 8,304 గృహాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. సారిపల్లిలో ఇక్కడ 2,656 ఇళ్ళు పూర్తి చేసి విడతల వారీగా లబ్ధిదారులకు అందజేశామని, ఇప్పటికే 1,150 ఇళ్లకు గృహప్రవేశాలు జరగగా, 255 కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. సోనియా నగర్లో 1,120 ఇళ్లను విడతల వారీగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. నెల్లిమర్లలో 576 గృహాలకు గాను 528 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయిని, గతంలో 25% కంటే తక్కువ పనులు జరిగిన 144 గృహాలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన గురించి వివరిస్తూ సారిపల్లిలో 56%, సోనియా నగర్‌లో 75% మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయిని తెలిపారు. లబ్ధిదారులకు నీటి ఇబ్బంది కలగకుండా బోరు బావుల ద్వారా మరియు మునిసిపల్ కార్పొరేషన్ టాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. నెల్లిమర్లలో మురుగు నీటి శుద్ధి కేంద్రం (75%), సైట్ లెవెలింగ్ (85%) పనులు పూర్తయ్యాయిని, విద్యుదీకరణ కోసం నిధులు సమకూరాయి మరియు సబ్ స్టేషన్ పనులు కూడా పూర్తయ్యాయిని తెలిపారు. బ్యాంకు రుణాలు మరియు లబ్ధిదారుల వాటా గురించి వివరిస్తూ మొత్తం 2,624 మంది లబ్ధిదారులలో 2,198 మందికి రుణాలు మంజూరయ్యాయి. మరో 112 మందికి కూడా రుణాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నెల్లిమర్లలో 288 మంది లబ్ధిదారులకు గాను 236 మందికి రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నవారు, వయస్సు పైబడిన వారు లేదా మరణించిన వారి స్థానంలో అర్హత కలిగిన వారసులకు లేదా కొత్త లబ్ధిదారులకు గృహాలు కేటాయించబడతాయిని తెలిపారు. అదనపు నిధుల వాపసు (=వటబఅం) గురించి వివరిస్తూ 2019 తర్వాత ప్రభుత్వం లబ్ధిదారుల వాటాను తగ్గించింది (ఉదాహరణకు 300 చ.అ. ఇళ్లకు గతంలో రూ. 500 ఉండగా, ఇప్పుడు రూ. 1 గా నిర్ణయించారు). ఇందువల్ల గతంలో ఎక్కువ మొత్తాన్ని జమ చేసిన లబ్ధిదారులకు ఆ సొమ్మును తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వానికి నివేదించామని, నిధులు మంజూరు కాగానే లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయబడతాయిని తెలిపారు. ప్రభుత్వం లబ్ధిదారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎపిటిడ్కో ప్రోజెక్టు ఆఫీసరు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరామ్ వెల్లడించారు.




# జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో కళాజాతాలు

జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలో వివిధ వార్డుల్లో ప్రజల్లో అవగాహన కలిగించేందుకు కళాజాతాలు నడుస్తున్నాయి అందులో భాగంగా ఈరోజు 9 10 మరియు 11 వార్డులలో ఎస్ జె కల్చరల్ ఈవెంట్స్ వారి ప్రదర్శ నలు నిర్వహించారు

సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ సంచులు వాడరాదని గుడ్డ లేదా నార సంచులు వాడాలని దోమలు వ్యాప్తి చెందకుండా నీటి పై భాగంలో మూతలు పెట్టాలని కొబ్బరి బొండాలు టైర్లలో నీరు నిలవకుండా చూసుకోవాలని వారంలో ఒకరోజు ఫ్రైడే ని డ్రై డేగ నగర ప్రజలందరూ పాటించాలని ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా స్వచ్ఛత ఆప్ తమ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకుని పేరుకుపోయిన చెత్త బ్లాక్ అయిపోయిన డ్రైనేజీ వాటర్ మరియు కూల్చిన ఇళ్ల నిర్మాణాల డిబ్రిష్ను స్వచ్ఛత యాప్ ద్వారా జీవీఎంసీ దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు పెంచాలని పర్యావరణాన్ని కాపాడాలని జీవీఎంసీ ఉద్యోగులకు తడి చెత్త పొడి చెత్త మరియు ప్రమాదకరమైన చెత్తను వేరుచేసి అందించాలని తెలియజేస్తూ చిన్న చిన్న లగ్గు నాటికలు ఆశయాన్ని మేలవించడం ద్వారా ప్రదర్శించడం జరిగింది నాటిక ప్రదర్శిస్తున్నంతసేపు ప్రజానీకం ఇది రోజు తమ వీధుల్లో జరుగుతున్న తంతుగా భావించారని చక్కగా అందర్నీ నవ్విస్తూ చక్కటి సందేశాన్ని ఇచ్చిన కళాకారులను ప్రజలు మరియు జీవీఎంసీ అధికారులు సిబ్బంది ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఎం శివజ్యోతి వై అప్పారావు సంధ్యా ప్రియదర్శిని చిన్ని ధనరాజు మరియు డప్పు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధులు తేలికపాటి వ్యాయామంతో పాటు ఆహార నియమాలు పాటించాలి

- ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు





**అనకాపల్లి, మార్చి 5 (మనసులో మాట ):** వయసు పైబడిన వయోవృద్ధులు తరచూ తేలికపాటి వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ వైద్య నిపుణులు కే కే వి ఏ నారాయణరావు తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం సమావేశం స్థానిక వి.వి.రమణ రైతు భారతిలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ వయోవృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. వయసు పెరుగుతున్న కొద్దీ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచూ రక్త పరీక్షలు చేయించుకొని తగిన మందులు తీసుకోవాలన్నారు. ఎక్కువ ఒత్తిడికి లోను కాకుండా జాగ్రత్త పడాలని కోరారు. ముందు వయోవృద్ధులకు తగిన వైద్య పరీక్షలు చేయించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ముందుగా 87వ సంవత్సరంలో అడుగుపెడుతున్న వయోవృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్రేగుల అప్పారావు (కెప్టన్ )ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్దుల సంక్షేమ సంఘ ప్రతినిధులు బుద్ధ తాతారావు, ఎం.ఎన్. ఎస్ అప్పారావు, కాంద్రేగుల విషు, కర్రీ శ్రీరాములు, త్రినాథ్ పాల్గొన్నారు.

# వృద్ధ గిరిజన మహిళకు హెల్పింగ్ హ్యాండ్స్ అండ



కొయ్యూరు మార్చి 5 (మనసులో మాట):అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నడింపాలెం పంచాయితీ లంకవీధిలో నివసిస్తున్న ఓ వృద్ధ గిరిజన మహిళకు మానవత్వంతో సహాయం అందింది. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు మల్లేష్, సభ్యుడు బాలయ్య మాష్టారు ఆమె ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు, చీరలు కొంత నగదును అందజేశారు.వృద్ధాప్యంలో ఉన్న ఆ మహిళకు సరైన ఇల్లు కూడా లేకపోవడంతో ఆమె పరిస్థితిని గమనించిన మల్లేష్ మానవత్వంతో ముందుకు వచ్చారు. ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఆమెకు నిత్యావసర సరుకులు, చీరలు, ఇతర అవసరమైన వస్తువులు కొంత నగదును అందజేసినట్లు తెలిపారు.ఇప్పుడు మరోసారి ఆమె ఇంటి వద్దకు వెళ్లి సహాయం చేయడం పట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయనటంలో సందేహం లేదనే చెప్పవచ్చు.వీరితో పాటు సభ్యులు రమణ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తిమ్మాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంవద్ద ఘనంగా ధ్వజ స్థంభం ప్రతిష్ఠ



**ఎస్. రాయవరం, మార్చి 5, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీ శరణ్య వేంకటేశ్వర స్వామి ఆలయంవద్ద ధ్వజ స్థంభం ప్రతిష్ఠా మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు రవిరాజు కుటుంబసభ్యుల అధ్వర్యంలో అర్చకస్వాముల మంత్రోచ్చరణ లతో భక్తులు గోవిందనామ స్మరణ మధ్య ప్రతిష్ఠా కార్యక్రమం భక్తి శ్రద్ధలు తో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపురం, పెద్ద గుమ్ములూరు, కోరుప్రోలు, గుర్రాజుపేట గ్రామాలుకుచెందిన వంద లాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## గిరిజనుల ఆరాధ్య దైవం మొదకొండమ్మ

**హుకుంపేట మార్చి 05 మనసులో మాట:** మండలంలోని గిరిజనుల ఆరాధ్య దైవం అయిన శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల నిర్వహణకు సంబంధించి జాతర తేదీలను నిర్ణయించేందుకు మార్చి 6, 2026 శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మొదకొండమ్మ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు హుకుంపేట సర్పంచ్ సమిడ పూర్ణిమ గురువారం తెలిపారు.

ఈ సమావేశానికి మండల పెద్దలు, ప్రజాప్రతినిధులు, వర్తక సంఘాల నాయకులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులు మరియు భక్తులు అందరూ హాజరై జాతర నిర్వహణపై తమ సూచనలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## బస్సు షెల్టర్ ను కూల్చివేసిన గుర్తు తెలియని వ్యక్తులు



కోటవురట్ల (మనసులో మాట) మార్చి: మండల కేంద్రమైన కోటవురట్ల మేజర్ పంచాయతీ శివారు రాట్నాలపాలెంలో రెండు రోజుల కిందట బస్సు షెల్టర్ ను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేశారు. చాలాకాలం కిందట నిర్మించిన దీనిని తొలగించి కొత్త బస్సు షెల్టర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మేరకు అధికారులకు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి విజ్ఞప్తి చేశారు. అయితే దాని కూల్చివేతకు అనుమతి లభించలేదు. ఈ నేపథ్యంలో దానిని గత రాత్రి గుర్తు తెలియని వారు జేసీబీతో కూల్చివేశారు. దీనిని కూల్చివేసి రెండు రోజులు కావస్తున్నా ఇటు పోలీసులు అటు రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం శోచనీయం. అనుమతి లేకుండా అక్రమంగా కూల్చివేయడం సమంజసంగా లేదని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పూర్వం నిర్మించిన ఇది శిథిలావస్థకు చేరుకుంది.

## 220 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం 2027 నాటికి...



నేడు శాసనసభ సమావేశాలలో భాగంగా విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలోని వేణుగోపాలపురం వద్ద 220 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం గురించి ప్రస్తావించగా, సంబంధిత విద్యుత్ శాఖ మంత్రివర్యులు సదరు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం మార్చి, 2027 నాటికి పూర్తవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వారికి ధన్యవాధములు తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా విశాఖపట్నం నగరంలో వలే అండర్‌గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను విజయనగరంలో కూడా ప్రవేశపెట్టాలని కోరారు. మరియు విజయనగరం నియోజకవర్గం పరిధిలో ఎప్పటికప్పుడు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా పట్టణంలో జవీ= షాపింగ్ మాల్ ఎదురుగా, జొన్నవలస మరియు ఖా పురం ప్రాంతాల్లో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించాలని కోరడం జరిగింది.

## ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు 702 మంది హాజరు

శ్రీకాకుళం, మార్చి 5: జిల్లావ్యాప్తంగా గురువారం జరిగిన ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు (తెలుగు, హిందీ) ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖాధికారి పి. రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా 06 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, మాస్ కాపీయింగ్ వంటి అక్రమాలకు తావులేకుండా 02 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 06 సిట్టింగ్ స్క్వాడ్లతో నిరంతర పర్యవేక్షణ కొనసాగిందని ఆయన వివరించారు. ఈ పరీక్షకు జిల్లావ్యాప్తంగా మొత్తం 929 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, వారిలో 702 మంది పరీక్షకు హాజరయ్యారని వెల్లడించారు. మిగిలిన 227 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన తెలియజేశారు.

### జంట చోరీ కేసులలో

# ఇద్దరు నిందితులు అరెస్టు

### - 470 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ - జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత




**విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి: మార్చి 5:** జిల్లా రాజాంలోని జి.ఎం.ఆర్.క్వార్టర్సులో ఫిబ్రవరి 1న జరిగిన జంట చోరీ కేసులలో మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 470 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత వివరాలను వెల్లడించారు. రాజాం పట్టణంలో జి.ఎం.ఆర్.క్వార్టర్సులో నివాసం ఉంటున్న జి.ఎం.ఆర్.కేర్ ఆసుపత్రి డా.నాగేష్ దసర్వార్ మరియు జి.ఎం.ఆర్.ఐ.టి.లో అసోసియేట్ ప్రొఫెసరుగా పని చేస్తున్న గడ్డం మాధవ కృష్ణారెడ్డి ఇండ్లలోకి గుర్తు తెలియని వ్యక్తులు ఫిబ్రవరి 1న రాత్రి ప్రవేశించి, ఇండ్ల తాళాలు విరగ్గొట్టి, డా.నాగేష్ దసర్వార్ ఇంటిలో 1278 గ్రాముల బంగారు ఆభరణాలను, అసోసియేట్ ప్రొఫెసరు గడ్డం మాధవ కృష్ణారెడ్డి ఇంటిలో 245 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించుకొని పోయినట్లుగా గుర్తించి, వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు సంతకవిటి పోలీసులు రెండు కేసులు నమోదు చేసారన్నారు. దొంగతనం జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ గారు ఘటనా స్థలానికి చేరుకొని, డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేయించి మరియు క్లూస్ టీంతో క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు ధైర్యం చెప్పి, వెంటనే కేసులను ఛేధించేందుకు సి.సి.ఎస్.పోలీసుల సహకారంతో నలుగురు ఇన్స్పెక్టర్లు ఆధ్వర్యంలో 12మంది ఎసఐలు మరియు ఇతర పోలీసు సిబ్బందితో అయిదు బృందాలను ఏర్పాటు చేసి, నిందితులను ట్రాక్ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా టెక్నికల్ ఆధారాలయిన సిసిటీవీ ఫుటేజీతో ఈ నేరానికి పాల్పడిన వ్యక్తులను మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లాకు చెందిన గ్యాంగుగా గుర్తించామన్నారు. ఈ గ్యాంగు కదలికలను గుర్తించేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలు మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లాకు వెళ్ళడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్పీ ఆదేశాలతో రాజాం పట్టణంలో దొంగతనాలను నియంత్రించేందుకు రాత్రి పెట్రోలింగును, గస్తీని ముమ్మరం చేసామన్నారు. ఈ క్రమంలో ఈ నేరాలకు పాల్పడిన గ్యాంగులోని ఇద్దరు నిందితులు (1) మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లా సర్దార్పూర్ తహశీల్, ధకన్బారి గ్రామానికి చెందిన రక్ష అలియాస్ రాక్ సింగ్ (36సం.లు) ను (2) మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లా ఖనియాంబా గ్రామానికి చెందిన మోహన్ సింగ్ దౌదావే (28సం.లు) మళ్ళీ నేరానికి పాల్పడేందుకు రాజాం వచ్చినట్లుగా గుర్తించి వారిని బూరాడపేట గ్రామ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుల వద్ద నుండి 470 గ్రాముల బంగారు ఆభరణాలు (ఒక లక్ష్మీదేవీ హారం, ఒక బంగారు హారం, రెండు గొలుసులు, ఐదు గాజులు, ఒక బ్రాస్లెట్, రెండు బంగారు ఉంగరాలు, చెవి బుట్టలు, ఒక వజ్రపుటుంగరం, 12 బంగారు కాయిన్స్, ఒక పాపిడి బిళ్ళ) లను రికవరీ చేసామన్నారు. ఈ కేసులో ఇంకనూ పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల గురించి పోలీసు బృందాలు విస్తృతంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. వారిని కూడా త్వరలో పట్టుకొని, పూర్తి స్థాయిలో బంగారాన్ని రికవరీ చేస్తామన్న అదనపు ఎస్పీ పి.సౌమ్యలత వ్యక్తం చేసారు. నిందితులను గుర్తించి, అరెస్టు చేయుటలోను, చోరీ సొత్తును రికవరీ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం రూరల్ సిఐ హెచ్. ఉపేంద్ర, ఎసఐలు ఆర్.గోపాలరావు, కే.లక్ష్మణరావు, షేక్ శంకర్, హెడ్ కానిస్టేబుళ్ళు ఇమ్రాన్ ఖాన్, డి.శంకరరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని అదనపు ఎస్పీ పి. సౌమ్యలత అభినందించారు. వీరికి త్వరలోనే జిల్లా ఎస్పీ గారి చేతులమీదుగా రివార్డులను, ప్రశంస పత్రాలను అందజేస్తామన్నారు.

ఇంటిలో దొంగతనాలు జరగవన్న అలసత్వం వద్దని, విలువైన బంగార వస్తువులను ఉంచుకో వద్దని, సాధ్యమైనంత వరకు విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని, ఇంటి భద్రతకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఇండ్లను విడిచి వెళ్ళేటప్పుడు ఎల్.హెచ్.ఎం.ఎస్. కెమెరాల కొరకు రిక్వెస్ట్ పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం రూరల్ సిఐ హెచ్. ఉపేంద్రరావు, సిసిఎస్ ఎసఐ కే.లక్ష్మణరావు, సంతకవిటి ఎసఐ ఆర్.గోపాలరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడుమార్గాలు వైపు వెళ్ళోద్దు-సి ఐ ఎల్. రామకృష్ణ



**ఎస్. రాయవరం, మార్చి 5, (మనసులో మాట):** విద్యార్థులు క్రమశిక్షణతో కూడన విద్యను అభ్యసించాలని, చెడుమార్గాలు బారిన పడవద్దని నక్కపల్లి రూరల్ సి ఐ ఎల్. రామకృష్ణ అన్నారు. ఎస్. రాయవరం మండలం నారాయణపట్నం జిల్లాపరిషత్ హైస్కూల్ లో ఎస్ ఎఫ్ ఐ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుమతి ప్రధానోత్సవంకు సి ఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులునుద్దేశించి మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలుకు విద్యార్థులు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. బాగా చదివి పోటీపరీక్షలుకు సిద్ధంకావాలని కోరారు. పదవతరగతినుండే మంచిబాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులుకు పోలుసులుఎల్లప్పుడుఅండగా ఉంటారని, బహిరంగ ప్రదేశాల్లో అకాతాయిలు ఇబ్బందిపెట్టినా, అవాంఛనీయ సంఘటలు జరిగినా సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం,ఆందోళన పోగొట్టాలని పరీక్షలు, ఫలితాలు సర్వసాధారణమని తెలియజేయడం కోసమే ఇటువంటి పోటీ పరీక్షలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందన్నారూ విద్యార్థులు,యువకులు చెడు లక్షణాలకు మార్గాలకు అలవాటు కాకుండా దూరంగా ఉండాలనే లక్ష్యంతోసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ ఎఫ్ ఐ నిర్వహించిన మోడల్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని హాసినికి ప్రథమ బహుమతీ, ద్వితీయ బహుమతి పి. మణి పూజిత (కేజీబీవీ తిమ్మాపురం) కు,తృతీయ స్థానం ఎన్.చంద్రిక(ఏటికొప్పాక జిల్లా పరిషత్ హై స్కూల్), నాలుగవ బహుమతి ఏ యశస్విని (జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల నక్కపల్లి)కి అందచేసారు.డి మంజుల (విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్), పి. మహేష్ (జడ్.పి.హెచ్.ఎస్ పెదపాలెం), వి దుర్గా ప్రియాంక (జడ్పీహెచ్ఎస్ పెద్ద గుమ్ములూరు), జి రేష్మ (జెడ్పిహెచ్ఎస్ నారాయణపట్నం) జి గౌతమ్ ( శ్రీ జెడ్పిహెచ్ఎస్ దార్లపూడి) లకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నూకరాజు స్థానిక ఇంచార్జ్ హెచ్ఎం, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగంగా దాలింపేట స్మశానవాటికకు సీసీ రోడ్డు పనులు

### టిడిపి సీనియర్ నాయకుడు పోతల రాంబాబు ఆధ్వర్యంలో పనుల పరిశీలన



**మాకవరపాలెం, మార్చి 5 (మనసులో మాట):** మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం పంచాయతీ పరిధిలోని దాలింపేట శివారులో స్మశానవాటికకు వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు ఈ పనులను చేపట్టారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆశీస్సులతో నిర్వహిస్తున్న “పల్లె పండగ2” కార్యక్రమంలో భాగంగా ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు స్థానిక నాయకులు తెలిపారు. సుమారు రూ.14 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఈ సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఈ రోడ్డు పూర్తయిన తర్వాత దాలింపేట గ్రామ ప్రజలకు, ముఖ్యంగా స్మశానవాటికకు వెళ్లే వారికి భారీగా సౌకర్యం కలగనుందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో వర్షాకాలంలో ఈ మార్గం బురదగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని వారు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్యలు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకుడు పోతల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. పనుల పురోగతిని ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక నాయకులు తెలిపారు.

## అనకాపల్లి పోలీసులు భద్రతా తనిఖీలు

అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోప్పాక, రాజుపాలెం, మరియు వల్లూరు గ్రామాల్లో ఉన్న ఫైర్‌క్రాకర్ తయారీ మరియు నిల్వ యూనిట్లలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనకాపల్లి డీఎస్పీ వీ. శ్రావణి నేతృత్వంలోని బృందం లైసెన్స్ చెల్లుబాటు, స్టాక్ స్థాయిలు, మరియు స్టాక్ రిజిస్టర్లతో సరిపోల్చారు, అగ్ని ప్రమాద భద్రతా నిబంధనల పాటించడం విషయం పై తనిఖీ చేశారు. తయారీ, స్టోర్ యూనిట్ల మధ్య దూరాలు కొలిచారు, మరియు అగ్ని ప్రమాద భద్రతా పరికరాలను, వాటి పని తీరును పరీక్షించారు.

మరో తనిఖీలో, అనకాపల్లి డిఎస్పీ శ్రావణి మామిడిపాలెంలోని ఎం/ఎస్ ద్వారక ఎంటర్‌ప్రైజెస్ మ్యాగజైన్‌ను సందర్శించారు. మ్యాగజైన్‌లో చెల్లుబాటులో ఉన్న ్రాజుూరా లైసెన్సులు, సరైన భద్రతా చర్యలు, మరియు భద్రమైన ప్రాంగణం ఉన్నట్లు తేలింది. స్టాక్ స్థాయిలు (నైట్రోజన్ మిక్చర్, డిటోనేటర్ ఫ్యూజ్, డిటోనేటర్లు, సేఫ్టీ ఫ్యూజ్ వైర్ ) అనుమతించబడిన పరిమాణంలో ఉన్నాయి. మ్యాగజైన్ ప్రాంగణంలో విద్యుత్ లైన్లు లేవు, 6 లైటనింగ్ కండక్టర్లు పిడుగు ప్రమాదాన్ని తప్పించే సాధనాలు ఏర్పాటు చేసారు. అగ్ని ప్రమాద భద్రతా చర్యలు (వాటర్ పిట్స్, సాండ్ బకెట్స్, ఫైర్ ఎక్స్‌టింగుషర్స్) ఉన్నాయి. మ్యాగజైన్ ప్రదేశం ఫెన్సింగ్, సెక్యూరిటీ పర్సనల్‌తో భద్రంగా ఉంది. భద్రతా నిబంధనలు మరియు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడటమే ఈ తనిఖీల లక్ష్యం.



## డాక్టర్ స్వప్న హైందవికి మహిళా దినోత్సవ పురస్కారం

**విజయనగరం: (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 5:** మహిళా సాధికారితకు సమానత్వమే పునాది అని ప్రముఖ సాహితీవేత్త, శ్రీ వాగ్దేవీ సమారాధనమ్ వ్యవస్థాపకురాలు డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో ది సన్ స్కూల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ ....అవసరానికి ఆసరాగా నిలిచే ధీరత్వం, ఎంతటి క్లిష్ట పరిణామాలనైనా ఎదుర్కొనే నేర్పరితనం, భూమాతకే అబ్బురం అనిపించేంత సహనం మహిళల స్వంతం అని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గురుప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ మూర్తి పురుషుడి వెనుక ఉంటే బలం, ముందు ఉంటే కవచం. పక్కనే ఉంటే జీవితాన్ని వసంతంగా మార్చేసే అద్భుతమని అన్నారు.ఆమె మౌనంతో మాట్లాడగలదు. నిశ్శబ్దానికి టీకా రాయగలదు. అక్షరాలకు అతీతమైన భాషలో మహిళ మహాపండితురాలని పేర్కొన్నారు. జననియే జగతికి ఆధారం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా తుని ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు పెనుగొండ కామరాజు, సన్ స్కూల్ కరస్పాండెంట్ మామిడిపాక అనిల్ కుమార్, పిన్నింటి కళావతిలతో కలసి జ్యోతి ప్రజ్వలనం చేసారు. ఈ సందర్భంగా లయ లాస్య డాన్స్ అకాడమీ విద్యార్థులు, అతిభినయ కళాక్షేత్రం విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. ప్రముఖ గాయనీమణులు శైలజా కుమారి, ఎం హాసిని తమ గాత్రంతో ఆకట్టుకున్నారు. 2026 సంవత్సరానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాన్ని డాక్టర్ స్వప్న హైందవికి ఎపి గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ , పెనుగొండ కామరాజుతో కలిసి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా బాలరామాలయ ప్రారంభకులు కుసుమంచి సుబ్బారావుకు ఘనంగా సత్కరించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ ఉత్తరాంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, సంఘం కార్యదర్శి సుభద్రాదేవి, తాడేపల్లి నాగేశ్వరరావు, డి వి సత్యనారాయణ, డిమ్స్ రాజులు ఉత్తమ విద్యార్థులకు పతకాలను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ సమావేశంలో సన్ స్కూల్ డీన్ రంగా, అకడమిక్ కో ఆర్డినేటర్ వసుధ, శ్వేత, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ గోటేటి హిమబిందు, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలిక క్రీడల్లో ప్రతిభ



**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మసులో మాట మార్చి 5:** పదవ తరగతి ఆల్ ఇండియా నేషనల్ డఫ్ (ఙమ్ఘట)సబ్ జూనియర్స్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ గా 18ఏళ్ల కేటగిరిలో అల్లూరి సీతారామరాజు జిల్లా మన మన్యం బిడ్డ రాజాన గంగోత్రి పాడేరు మండలం,సేరుబయలు గ్రామం, కిండంగి పంచాయితీ ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని టిడిపి రాష్ట్ర యువజన నాయకులు కొట్ట గుల్లి సుబ్బారావు అన్నారు. ఈనెల మార్చ్21 నుండి 23 తేదీల్లో చండీగర్ పంజాబ్ రాష్ట్రంలో పాల్గొంటుందని తెలిపారు. ఈ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ లో బాలిక విజయం సాధించాలని కోరుతూ శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప స్వామి దేవాలయం నందు పూజలు చేసి బాలికకు ప్రయాణం ఖర్చులు భోజనాలు ఖర్చులు 10,000 రూ..తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు, అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు,, వర్ధన పెన్నయదొర, వర్మ సత్తి, ఆది, దాము, వర్ధన శ్రీను మాస్టర్, ఎస్ఆర్ మొబైల్స్ నాని, ఆలయ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## మునగపాక శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

### - బొడ్డేడ ప్రసాద్ కు విరాళం అందజేస్తున్న ఎల్లపు రమణ



**మునగపాక , మార్చి 5, మనసులో మాట..** మునగపాక బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మాణం కాబోతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విశాఖపట్నం కు చెందిన ఎల్లపు రమణ, ఎల్లపు శంకర్రావు, ఎల్లపు రాజు లక్ష 116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, ఉప సర్పంచ్ పెంట కోట సత్యనారాయణ ,పెంటకోట ఉమేష్, ఎం సత్యనారాయణ, పెంటకోట ప్రకాశరావు, ఆడారి కాశిబాబు, కోరనపల్లి రామ్మోహన్రావు, పలువురు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో ఉచిత దంత వైద్యశిబిరానికి విశేష స్పందన



**అనకాపల్లి, మార్చి 5 (మనసు లో మాట ):** అనకాపల్లి జార్చి క్లబ్ లో గురువారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. వి. గౌరీపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం వయోవృద్ధులకు డాక్టర్ దిలీప్ కుమార్ రాజు దంత వైద్యులు చే దంత పరీక్షలు చేయించి, మందులు ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు మార్చి నెలలో జన్మించిన వారందరికీ పుట్టినరోజు వేడుకలు జరిపించారు. రాబోయే రెండు సంవత్సరాలకు 2026-2028 సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. తదనంతరం జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా కే. వి గౌరీపతి మాస్టారు, సెక్రెటరీగా మల్ల చంద్రశేఖర్, కోశాధికారి గా పి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## రెండు రోజుల జాతీయ సదస్సు, టెక్ ఫెస్ట్ 2కే26



కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు మరియు టెక్ ఫెస్ట్ 2ఖ26 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు సాంప్రదాయ ధింసా నృత్యంతో అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల ప్లేస్‌మెంట్ అవకాశాలకు సంబంధించిన బ్రోషర్‌ను ఆహుతుల చేతులమీదుగా ఆవిష్కరించారు.

అనంతరం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బొంతు కోటయ్య తన ఆహ్వాన ప్రసంగంలో విభాగంలో నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, వర్క్‌షాపులు, సెమినార్లు, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు మరియు ఈ జాతీయ సదస్సు నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా తన ప్రారంభ వ్యాఖ్యల్లో ఈ జాతీయ సదస్సు యొక్క అంశానికి అనుగుణంగా విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన మరియు సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాశాఖకు చెందిన అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ)లో అనువాదిని కృత్రిమ మేధస్సు ప్రాజెక్టు ప్రధాన సమన్వయాధికారి డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు అభివృద్ధి ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగాన్ని విప్లవాత్మకంగా మార్చుతోందని అన్నారు. భాషా అనువాదం, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు వంటి అనేక రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం వేగంగా పెరుగుతోందని, విద్యార్థులు ఈ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన బైనోవిజన్ సంస్థ ప్రధాన కార్యనిర్వాహణాధికారి గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సాంకేతిక విద్యతో పాటు ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు పరిశోధనాత్మక దృక్పథం ఉంటేనే విద్యార్థులు భవిష్యత్తులో మంచి అవకాశాలను పొందగలరని ఆయన పేర్కొన్నారు.

ప్రధాన ఉపన్యాసకునిగా విచ్చేసిన ఎంటర్‌ప్రైజ్ మైండ్స్ సంస్థ చైర్‌పర్సన్ మధు వడ్లమాని మాట్లాడుతూ స్టార్టప్స్, ఆవిష్కరణలు మరియు సాంకేతిక ఆధారిత వ్యాపార అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత తమ ఆలోచనలను ఆవిష్కరణలుగా మలుచుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె సూచించారు.

చివరిగా విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక ఉపకులపతి ప్రొఫెసర్ శరత్‌చంద్ర బాబు తన అధ్యక్ష ప్రసంగంలో కృత్రిమ మేధస్సు రంగంలో జరుగుతున్న వేగవంతమైన పరిణామాలు, వాటి ప్రభావం మరియు భవిష్యత్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులు ఈ రంగంలో పరిశోధన మరియు ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.

కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బొంతు కోటయ్య సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విభాగ ఆద్యాపకులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అతిథి అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు అద్భుత అవకాశం 'నానీ'గా మారి... విదేశాల్లో స్థిరపడండి!

**- జిల్లా మేనేజరు బి.రెబెక్కా సామ్యుల్**

విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి: పిల్లల సంరక్షణలో శిక్షణ పొంది, విదేశాల్లోనూ, మెట్రో నగరాల్లోనూ గౌరవప్రదమైన ఉద్యోగాల్లో స్థిరపడాలనుకునే మహిళలకు విజయనగరం మహిళా ప్రాంగణం ఒక చక్కని అవకాశాన్ని కల్పిస్తోందని ఎన్.టి.ఆర్. నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం) జిల్లా మేనేజరు బి.రెబెక్కా సామ్యుల్ తెలిపారు. . 'నానీ కేర్ సర్వీసెస' సర్టిఫికేట్ కోర్సు ద్వారా నిపుణులైన చైల్డ్ కేర్ ప్రొఫెషనల్స్‌గా మారేందుకు మహిళా ప్రాంగణం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఎందుకు ఈ కోర్సు చేయాలి? సాధారణంగా కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో మరియు మన దేశంలోని ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో శిక్షణ పొందిన నానీలకు (పిల్లల సంరక్షకులు) భారీ డిమాండ్ ఉంది. కేవలం పిల్లల సంరక్షణే కాకుండా వారి మానసిక వికాసం, భద్రత మరియు అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స (ఫీఅఫీర్ ాాఅఎ) అందించడంలో ఈ 6 నెలల కోర్సు మీకు పూర్తి అవగాహన కల్పిస్తుంది. కోర్సు ముఖ్యాంశాలు: అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత. వయోపరిమితి: 25 నుండి 50 ఏళ్ల మధ్య గల మహిళలు. శిక్షణ కాలం: 6 నెలలు. ఫీజు: కేవలం రూ. 10,000/- మాత్రమే. ఉపాధి, విదేశాల్లోని సంపన్న కుటుంబాలు, మెట్రో నగరాల్లోని ప్రీ-స్కూల్స్ మరియు డే-కేర్ సెంటర్లలో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగ అవకాశాలు. దరఖాస్తుకు కావాల్సినవి, ఆసక్తి గల మహిళలు తమ ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం మరియు 3 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నేరుగా విజయనగరం బి.సి. కాలనీలోని మహిళా ప్రాంగణం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ముఖ్య గమనిక: దరఖాస్తులు కార్యాలయ పనిదినాల్లో

# 10 ఏళ్ల కల నెరవేర్పు

## రూ.5 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన

**-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు - శంకుస్థాపన చేస్తున్న గ్రామ ప్రజలు టీడీపీ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర**





**హుకుంపేట మార్చి 5 మనసులో మాట..** మండలంలోని పట్టం పంచాయతీ పరిధిలోని శిరసావలస జంక్షన్ నుంచి బూరు వలస వరకు సుమారు 5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 కోట్లతో గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, విజయనగరం జోనల్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వందలాది మంది గ్రామస్తులు, గిరిజనులు పాల్గొని సంప్రదాయ పద్ధతుల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. మెటల్ రోడ్డులో ప్రయాణించడం వల్ల విద్యార్థులు, రోగులు, రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. నిత్యావసర సరుకులు తెచ్చుకోవడం, ఆసుపత్రులకు వెళ్లడం కూడా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు, టీడీపీ నాయకుడు సంతోష్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. 201516 సంవత్సరంలో రోడ్డుకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు మధ్యలోనే ఆగిపోయాయని, అప్పటి నుంచి అనేకసార్లు ధర్నాలు, నిరసనలు నిర్వహించి ఐటీడీఏ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం రాలేదని అన్నారు. చివరకు పదేళ్ల తర్వాత ఈ రోడ్డు మళ్లీ మంజూరు కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన టీడీపీ అరకు నియోజకవర్గ ఇంచార్జి సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ

గ్రామాభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం ముందడుగు వేస్తోందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. శిరసావలస జంక్షన్ నుంచి బూరు వలస వరకు బీటీ రోడ్డు నిర్మాణం ద్వారా ఆరు గ్రామాల ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని పేర్కొన్నారు. రూ. 5 కోట్ల వ్యయంతో 5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు పనులను త్వరగా ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బొంజు బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, సర్పంచులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారత వారోత్సవాలలో ప్రత్యేక వీడియోలు ప్రదర్శన

**- జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**




**విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి మార్చి 5:** మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో పోలీసు స్టేషన్ల పరిధిలో పాఠశాలలు, కళాశాలలులో మహిళా స్ఫూర్తిదాయక మరియు మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోలు ప్రదర్శన చేసి చైతన్య పరుస్తున్న జిల్లా పోలీసులుమహిళా సాధికారత వారోత్సవాలు జిల్లాలో ఘనంగా కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా మార్చి 5న జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పోలీసు స్టేషన్ల పరిధిలో పాఠశాలలు, కళాశాలలులో మహిళా స్ఫూర్తిదాయక మరియు మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోలు ప్రదర్శన చేసి చైతన్య పరుస్తున్నట్టు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఒక ప్రకటనలో - జిల్లాలో మహిళల సాధికారత, మహిళా భద్రతపై మహిళలు, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి జిల్లాలోని అన్ని పాఠశాలలు మరియు కళాశాలల్లో ప్రత్యేకంగా మహిళా సాధికారతకు మరియు మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక వీడియోలు ప్రదర్శించి చైతన్యపరుస్తున్నట్టు తెలిపారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో సమాజంలోని ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే మహిళల పట్ల గౌరవ భావన, సమానత్వ దృక్పథం పెంపొందితే భవిష్యత్తులో మహిళలపై జరిగే నేరాలు తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు మహిళా సాధికారత, మహిళల హక్కులు, భద్రతా చర్యలు మరియు చట్టపరమైన రక్షణల గురించి తెలియజేసేలా ప్రత్యేక వీడియోలను ప్రదర్శించుచున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు, అత్యవసర సహాయ నంబర్లు, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు మరియు మహిళలు ఎదుర్కొనే సమస్యలపై ఎలా స్పందించాలి అనే విషయాలను విద్యార్థులకు వివరిస్తున్నామన్నారు. అలాగే మహిళలపై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మహిళల పట్ల గౌరవం, బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఎస్పీ సూచించారు. మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలనీ, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మహిళల పట్ల సానుకూల దృక్పథం పెంపొందడంతో పాటు సమాజంలో మహిళల భద్రత మరింత బలపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆధ్వర్యంలో, డిఎస్పీలు ఆర్.గోవిందరావు మరియు ఎస్.రాఘవులు సారధ్యంలో జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ను సత్కరిస్తున్న అనకాపల్లి నేతలు



**మునగపాక , మార్చి 5, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సుల తో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ ని ఆయన కార్యాలయంలో 81 వ వార్డ్ ఇంచార్జ్ బొడ్డేడ శివ మరియు 80 వ వార్డ్ ఇంచార్జ్ కే ఎం నాయుడు గజమాల తో ఘనంగా సత్కరించారు. యీ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో జగనన్న యిచ్చిన యీ భాధ్యత ను సమర్థవంతంగా నిర్వహిస్తానని అందరూ సహకరించాలని కోరారు. జీవీఎంసీ యించార్జులు బొడ్డేడ శివ, కె ఎం, నాయుడు, యూత్ లీడర్ బుద్ధ జగన్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ పెట్టిన దగ్గర నుండి పార్టీ కి ఎనలేని సేవలు అందించిన బొడ్డేడ ప్రసాద్ కి యీ బాధ్యతలు అప్పగించడం వల్ల అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ మలశాల భరత్ గెలుపు కు ఎంతో మేలు చేస్తుందని, బొడ్డేడప్రసాద్ కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూన్న మాజీ మంత్రి గుడివాడ అమర్ కి యీ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. యి కార్యక్రమం లో పార్టీ పట్టణ కార్యదర్శి వాసుపల్లి తాతీయలు 80 వ వార్డ్ వైజ్ ప్రెసిడెంట్ విల్లూరి శివసూరి, 81 వ వార్డ్ వైజ్ ప్రెసిడెంట్ సుంకర వెంకటేశ్వర రావు,పట్టణ బీసీ సెల్ ప్రెసిడెంట్ దొడ్డి హరి,సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ సరగడం తులసి,81 వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ బుద్ధ జగన్,రైతు విభాగం జనరల్ సెక్రటరీ కాంద్రేగుల శ్రీనుపాల్గొన్నారు.

## నిరాశ్రయుల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం

**ఘనంగా 8వ పి.ఎం. భారతీయ జన ఔషధి దివాస్ వేడుకలు - ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సెక్రటరి కె.సత్యం**




**విజయనగరం: (మనసులో మాట): మార్చి 5:** ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి దివాస్ 8వ వారోత్సవాలను పురస్కరించుకుని, పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఈరోజు ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామని కె. సత్యం, సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటు (ఞ=ా), విజయనగరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య విశేషాలు వైద్య పరీక్షలు: ప్రముఖ వైద్యులు డాక్టర్ జు. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది వృద్ధులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత మందుల పంపిణీ: పరీక్షల అనంతరం బి.పి, షుగర్ మరియు కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి జన ఔషధి కేంద్రం ద్వారా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, సెక్రటరీ, సిబ్బంది, స్టాఫ్ నర్స్ మరియు జన ఔషధి కేంద్రం ఫార్మసిస్ట్ పాల్గొని వృద్ధులకు అండగా నిలిచారు. సామాన్యులకు, ముఖ్యంగా వృద్ధులకు నాణ్యమైన మందులను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




## మనసులో మాట కథనానికి స్పందన

## అక్రమ నిర్మాణం కూల్చివేయాలి అఖిలపక్షం డిమాండ్

**- అక్రమ కట్టడాలు కూల్చివేయాలని తాసిల్దార్ కు ఫిర్యాదు చేస్తున్న గిరిజన ప్రజాసంఘాలు, అఖిలపక్ష నేతలు**

**హుకుంపేట మార్చి 5 మనసులో మాట..** మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ టవర్ వెనుక చేపడుతున్న అక్రమ నిర్మాణంపై మనుసులో మాట లో వెలువడిన కథనానికి స్పందించిన అఖిలపక్ష నాయకులు గురువారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. బీఎస్ఎన్ఎల్ సంస్థకు కేటాయించిన గ్రామకంఠం స్థలంలో బీఎస్ఎన్ఎల్ మాజీ ఉద్యోగి, గిరిజనేతరుడు ఈశ్వర్ రావు గతంలోనే అక్రమంగా రెండు ఇళు ్లు, ఒక షాపు నిర్మించుకున్నాడని తెలిపారు. అవి సరిపోక తాజాగా మరో ఇల్లు నిర్మాణం చేపడుతున్నాడని గిరిజన ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకుని కూల్చివేయాలని వారు డిమాండ్ చేశారు. అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో హుకుంపేట తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏఓ సన్యాసిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట ఎంపీపీ కూడ రాజుబాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, తడిగిరి వైస్ సర్పంచ్ కిల్లో రామారావు, అఖిలపక్ష నాయకులు అడ్వకేట్ నాగభూషణ్, విశ్వేశ్వరరావు, గడ్డంగి సూరిబాబు, గంజాయి భాగ్యరాజు, కిల్లో సాదు, చుంచు రాజుబాబు, మల్లేష్, మహేష్, వార్డు సభ్యుడు సీదరి చందు, పీసా సెక్రటరీ కిల్లో వాసు, శ్రీహరి, మాసాడి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు

## గ్రామ దేవత మరిడమ్మకు కంఠాభరణం అలంకరణ

**- బహుకరించిన దాతకు ఘన సత్కారం**



**మునగపాక, మార్చి 5, మనసులో మాట..** మండలంలోని తోటాడ,గ వర్ల అనకాపల్లి గ్రామాల ఆరాధ్యదైవం శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన పొలమరశెట్టి భాగేశ్వరరావు కుమారుడు అనిల్,సంధ్యా దంపతులు లక్ష రూపాయలతో చేయించిన వెండి కంఠాభరణాన్ని అమ్మవారికి అలంకరించారు. అంతకు ముందు అర్చకులు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత సర్పంచ్, రెండు గ్రామాల కమిటీల సమన్వయకర్త దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు సమక్షంలో ఆభరణాన్ని బహుకరించారు. అమ్మవారి ఆలయం నూతనంగా నిర్మించిన తర్వాత అనేక మంది దాతలు ముందుకు వస్తూ సహకరిస్తున్నారని రెండు గ్రామాల ఐక్యతకు ఇది ఒక నిదర్శనమని సర్పంచ్ అన్నారు. భాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు. గ్రామ దేవత ఆశీస్సులు అందరిపైనా ఉంటాయని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలమరశెట్టి ఆనందరావు,పొలమరశెట్టి నాగేశ్వరరావు,దాడి శ్రీనివాసరావు,సుధాకర్,రాపేటి పరమేశ్వరరావు,పొలమరశెట్టి ప్రసాద్,రమణ,శిల్పి మోటూరు స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**డుంబ్రిగుడ, మార్చి 5,(మనసులో మాట):** ఆదివాసి గిరిజన సంఘం పీపుల్స్ సొసైటీ సౌజన్యంతో గురువారం మండలంలోని రంగిలి సింగి పంచాయతీ కింజెరు గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 140 మంది యాదిగ్రస్తులు పాల్గొనగా వైద్యాధికారి ఎం విజయ్ భాస్కర్ వారికి వైద్య పరీక్ష నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసి వైద్య సేవలు అందించారు. ఆ పంచాయతీలోని ఏడు గ్రామాలకు చెందిన గిరి వ్యాధిగ్రస్తులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామని అసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ స్వామి, సిహెచ్ఓ ఎం రూప, ఏఎన్ఎం బి ప్రసన్నకుమారి, గిరిజన సంఘం నాయకులు పి మోహన్ దాస్, వి కేశవరావు, కే దాస్ బాబు, చండల్, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఇంటినిర్మాణంకు సహకరించిన దాతకు సత్కారం

**ఎస్. రాయవరం, మార్చి 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోశానిటరీ వర్కరు గాపనిచేస్తున్న లక్ష్మి ఇంటి పైకప్పు నిర్మాణంకు అర్ధిక సహాయం అందచేసిన రామయ్యపట్నం గ్రామానికి పోలిశెట్టి నాయుడును ఎస్. రాయవరం మండల పి అర్టీయు బృందం ఘనంగా సత్కరించింది. దార్ల పూడి పాఠశాలలో గత కొంతకాలంగా సానిటరీ వర్కరుగా పనిచేస్తున్న లక్ష్మి కి ఇల్లు లేక బాధపడుతున్న విషయాన్ని ఎస్.రాయవరం పిఅర్టీయు అభ్యర్థన మేరకు ఇంటి పై కప్పులు రేకులు వేయడానికి రామయ్య పట్నంకు చెందిన నాయుడు సహాయం అందించారని తెలిపారు. పేదవారికి సహాయం చేయడం తనకిష్టమని, పేదవారికి చేసే సహాయం దైవత్వమని భావించి ముందుకు వచ్చిననాయుడును ఉపాధ్యార సంఘం ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమం లో సత్యనారాయణ, శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

## తెలుగింటి అన్న ఎన్ టిఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**యలమంచిలి మార్చి 05 మనసులో మాట..** పట్నంలోని అన్న క్యాంటీన్ పక్కన స్వర్గీయ ఎన్ టి రామారావు విగ్రహం ఏర్పాటుకు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతల సమక్షంలో ఉదయం 11 గంటలకు పండితులు సమక్షంలో విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చలపతిరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలను ఆంధ్ర రాష్ట్రానికి మర్చిపోలేను అని అన్నారు. ఎన్ టిఆర్ పరిపాలన ప్రజా రంజికంగా సాగిందని అన్నారు. అటు నటనతోనే కాకుండా రాజకీయ పార్టీని నెలకొల్పి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. యలమంచిలి నియోజవర్గ కేంద్రం లో ఎన్ టిఆర్ విగ్రహం ఏర్పాటుకు సమిష్టిగా ముందరకు రావడం అభినందనీయమని అన్నారు. ఎన్ టిఆర్ విగ్రహం ఏర్పాటుకు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు విరాళం కింద లక్ష రూపాయలు ప్రకటించి అందజేశారు. అలాగే ఎన్ టిఆర్ విగ్రహం ఏర్పాటుకు పలువురు నాయకులు కూడా విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొటారు సాంబ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు, టిడిపి నాయకులు బొద్ధపు రమణ, అప్పారావు, పందూరి శ్రీను, కరణం రవి, భీశెట్టి చిన్నారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

టిడిపి నేతలను సత్కరిస్తున్న నిర్వాహకులు



**మునగపాక, మార్చి 5, మనసులో మాట..** యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం తోటాడ పంచాయతీలో వెలసియున్న శ్రీ మారిడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా గురువారంతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, గ్రామ ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు అడారి మంజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దొడ్డి రమేష్, సీనియర్ నాయకులు ఎంవీఆర్ నాయుడు, దాడి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి గంగాజీ, నాయకులు దాడి జగన్నాధరావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ పెద్దలను మరియు కమిటీ సభ్యులను కర్రి సాయికృష్ణ అభినందించారు.

శక్తి యాప్,డయల్ 112 అత్యవసర సేవలు సద్వినియోగం చేసుకోవాలి

# మహిళ భద్రతే మొదటి ప్రాధాన్యత

**- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి ఐపిఎస్**





**శ్రీకాకుళం, మార్చి 05.** అత్యవసర సమయంలో జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న శక్తి యాప్,డయల్ 112 సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారి కోరారు. మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా గురువారం శ్రీకాకుళం పట్టణంలో కాకినాడ ఆదిత్య కళాశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన మహిళల భద్రత, సాధికారతపై ఫ్లాష్ మాబ్, సందేశాత్మక లఘు చిత్రాల ప్రదర్శన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ "శక్తి" యాప్‌ను ఎలా వినియోగించాలో వివరంగా తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లోని ఎస్‌ఓఎస్ బటన్‌ను నొక్కడం ద్వారా లేదా 112కు కాల్ చేయడం ద్వారా సమీపంలోని పోలీసు సిబ్బంది తక్షణమే స్పందిస్తారని తెలిపారు. నారి శక్తి అవగాహన కార్యక్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగం మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. శక్తి యాప్ ద్వారా మహిళల భద్రత మరింత బలోపేతం అవుతుందని, అత్యవసర ప్రమాద పరిస్థితుల్లో వేగవంతమైన సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. అలాగే యువతులు తమ భవిష్యత్తును తమ అభిరుచులకు అనుగుణంగా స్వయంగా ఎంచుకొని, లక్ష్యసాధన దిశగా దృఢసంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. చదువు, ఉద్యోగం, వివాహం వంటి అంశాల్లో ఆలోచనాత్మక నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి మగవాడి జీవితంలో ఏదో ఒక దశలో మహిళలు వెన్నుదన్నుగా నిలుస్తారని, కుటుంబం నుండి సమాజం వరకు మగవారి అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత ప్రముఖమని ఎస్పీ గారు పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నంబర్ల ప్రాధాన్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, మహిళల కోసం ప్రత్యేక సహాయ నంబర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ వంటి సేవలను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి నంబర్‌ను ఏ సందర్భంలో ఉపయోగించాలో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.

విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, పోలీసులు ఎల్లప్పుడూ సహాయానికి సిద్ధంగా ఉంటారని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను గౌరవంగా స్వీకరించి జీవితంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో మహిళల సాధికారత, భద్రత లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ఫ్లాష్ మాబ్ మరియు లఘు చిత్రాల ద్వారా మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, ఆత్మవిశ్వాసం పై విద్యార్థులు అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ వివేకానంద, ఇన్స్పెక్టర్లు పైడిపు నాయుడు, నారీ మణి,కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, మహిళా పోలీసు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరి సహకారంతో వైఎస్సార్సీపీని బలోపేతం చేస్తా

**- అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక , మార్చి 5, మనసులో మాట..** వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. నూతనంగా అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గా నియమింపబడ్డ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అనకాపల్లి జిల్లాలో వైఎస్సార్సీపీ బలోపేతానికి కృషి చేస్తాను.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నాయకత్వం ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తాను. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడతానని దానికి పార్టీ శ్రేణులు సహకారం పూర్తిగా నాకు అవసరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

అలాగే ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తల తో సమన్వయంగా ఉంటూ పార్టీలు మరింత బలోపేతం చేస్తానన్నారు.

ఈ అవకాశాన్ని ఇచ్చిన జగనన్నకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ విజయానికి నిత్యం శ్రమిస్తానని హామీ ఇస్తున్నాను. ఈ సమావేశంలో స్థానిక జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, మండల అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, వైసీపీ నేతలు దాసరి అప్పారావు, ఎంపీటీసీలు మద్దాల వీర్ నాయుడు, బొడ్డేడ బుజ్జి, మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, మూలపేట సర్పంచ్ బి గంగపుల నాయుడు, వెంకటాపురం సర్పంచ్ సుందరపు తాతాజీ, తిమ్మరాజుపేట ఉపసర్పంచ్ జగన్, యువత నేత మొల్లేటి వినోద్, మాజీ సర్పంచ్ శరవడం జగన్నాథరావు, మల్ల కాశి సురేష్, పెంట కోట అప్పలనాయుడు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకే పోలీసుల ప్రాధాన్యం - సీఐ రేవతమ్మ

**పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ**



నర్సీపట్నం రూరల్, మార్చి 5, ( మనసులో మాట) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ పోలీసులు విద్యార్థినులకు మహిళా చట్టాల పై అవగాహన కల్పించడమే కాక, ఆత్మరక్షణ యుద్ధ విద్యలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం నాతవరం మండలం డి ఎర్రవరం హైస్కూల్ లోను, గురువారం మాకవరపాలెం మండలం భీమబోయిన పాలెం కస్తూరిబా గాంధీ విద్యాలయం లోనూ ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, మహిళల స్వీయ రక్షణ మెలకువలపై విద్యార్థినులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని మరికొన్ని రోజులు కొనసాగిస్తామన్నారు. ఆత్మ రక్షణ పై శిక్షణ ఇవ్వడమే కాకుండా వారి భద్రతపై చైతన్యం తీసుకురావడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాసరావు విద్యార్థినిలకు ఆత్మ రక్షణ పద్ధతులపై శిక్షనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అతిసార కట్టడికి ఆగని 'ప్రక్షాళన'

**- క్షేత్రస్థాయిలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పర్యవేక్షణ**

**- మండల వీధి, గుజరాతీపేటలో పారిశుధ్య పనుల తనిఖీ**



**శ్రీకాకుళం, మార్చి 5:** నగరంలో డయేరియా ప్రభావం పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు పారిశుధ్య పనుల్లో ఎక్కడా అలసత్వం వహించకూడదని జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ ఇన్ఛార్జి కమిషనర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని మండల వీధి, గుజరాతీపేట సహా పలు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో మురుగు కాలువల పూడికతీత పనులను స్వయంగా పరిశీలించి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా నిరంతరం క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.నగరపాలక సంస్థ విడుదల చేసిన గురువారం నాటి పారిశుధ్య నివేదిక ప్రకారం, పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ ప్రక్షాళనలో భాగంగా గురువారం 5 ట్రాక్టర్లు, 3 జేసీబీలను రంగంలోకి దించి, 21 ట్రిప్పుల ద్వారా మొత్తం 34 టన్నుల పూడిక, 6 టన్నుల చెత్తను కలిపి మొత్తం 40 టన్నుల వ్యర్థాలను నగర వెలుపలికి తరలించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా సుమారు 1.3 కిలోమీటర్ల మేర కాలువల్లో పూడికను పూర్తిస్థాయిలో తొలగించారు.

పర్యటనలో భాగంగా ఇన్ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి విధులకు హాజరై వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా డయేరియా ప్రభావిత వీధుల్లో బ్లీచింగ్ చల్లడం, క్లోరినేషన్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కోరారు. ప్రజారోగ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.



## ప్రతిష్ఠాత్మకంగా జనగణన శిక్షణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

**విజయనగరం: (మనసులో మాట): జిల్లా ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి కోరారు. చింతలవలసలోని ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న మొదటి దశ 'గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన' మూడవరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శిక్షణ తీరును పరిశీలించారు. వివిధ అంశాలపై వారి అవగాహనా స్థాయిని పరీక్షించారు. సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ జనగణన సమర్ధవంతంగా పూర్తి చేసేందుకు సిద్ధం కావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ మూడు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకొని, జనగణన డేటా సేకరణపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవడమే కాకుండా, సందేహాలను పూర్తిగా నివృత్తి చేసుకోవాలని సూచించారు. బ్లాక్ లను ఏర్పాటు చేయడం, మ్యాపుల్లో గ్రామ సరిహద్దులను నిర్ణయించడం, జనాభా అంచనా వేయడం తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జనగణన జాయింట్ డైరెక్టర్, సి.పి.ఓ బాలాజి, వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, శిక్షకులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో ఆరు లక్షల తో

# సీసీ రోడ్ ఏర్పాటుకు భూమి పూజ

**భూమి పూజ నిర్వహిస్తున్న జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం**



**మునగపాక, మార్చి 5, మనసులో మాట..** మండలంలోని వెంకటాపురం గ్రామంలో సిసి రోడ్డు ఏర్పాటుకు గురువారం కూటమి నేతలు భూమి పూజ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో నుండి సి సి రోడ్డు ఆరు లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుందరపు వెంకట కనకప్పారావు, వెంకటాపురం గ్రామ అధ్యక్షులు సుందరపు ధనలక్ష్మి, రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడియం అనురాధ, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచి సినిమాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో

# తారక్ ఫిల్మ్ హౌస్






ప్రముఖ సినీనటి విజయనగరం వాసి కరాటే కళ్యాణిగా పేరుపొందిన కళ్యాణి సోదరుడు పడాల తారక రామారావు నిర్మాతగా రవం సినిమా నిర్మించారు. ఈనెల ఆరవ తేదీన ఓ టి టి లో ఆహా ద్వారా విడుదల అవుతోంది ఆమె తెలిపారు. నేడు ఆమె విజయనగరం ప్రెస్ క్లబ్ లో సినిమా బృందంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి సినిమాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో తారక్ ఫిల్మ్ హౌస్ ఏర్పాటుచేసి సినిమా నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు

క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాగా రవం సినిమా ప్రేక్షకులను అలరిస్తుందన్నారు తన సోదరుడు తారక రామారావు నిర్మాతగా, సంగీత దర్శకుడుగా ఈ చిత్రం ద్వారా సినీ రంగంలోకి ప్రవేశిస్తున్నారన్నారు. తమ సినిమాను జిల్లా వాసులంతా ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. నిర్మాత పడాల తారక రామారావు మాట్లాడుతూ విజయనగరం వాసులమైన తమను ఆదరించి చిత్రాన్ని అందరూ చూసి విజయవంతం చేసి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంగీత సాహిత్య అభిమానులు బి ఏ నారాయణ, గెద్ద వరప్రసాద్, ఈపు విజయ్ కుమార్, సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## ఆదర్శంగా నిలిచిన తండ్రి,కూతురు

### కళ్ళను దానం చేసి శరీరాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు

### భార్య పోయిందని బాధలో భర్త



**విజయనగరం (మనసులో మాట)..** కనీ,పెంచిన తల్లి దూరమైందన్న బాధలో కన్న కూతురు.అంతటి బాధలో కూడా గుండెను నిబ్బరం చేసుకొని చనిపోయిన ఆ తల్లి మృతదేహాన్ని మరికొంతమంది భావితరాల వైద్యులకు ఉపయోగపడాలని ఉద్దేశంతో ఆ కుటుంబం చనిపోయిన ఆ తల్లి శరీరాన్ని విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించి సమాజం పట్ల తమకున్న బాధ్యతను చాటి చెప్పారు. అంతేకాకుండా చనిపోయిన ఆ తల్లి కార్నియాలను మరో ఇద్దరికి కంటి చూపు నిచ్చేందుకు ఆమె కళ్ళను సైతం దానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఆ తండ్రి.. కూతురు.. ఆదర్శనీయులు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం రాజుపేట గ్రామానికి చెందిన ఇల్ల జ్యోతి (43) అనారోగ్య సమస్యతో పది రోజుల క్రితం జిల్లా సర్వజన ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జ్యోతి గురువారం తెల్లవారుజామున మృతి చెందింది.మృతురాలు జ్యోతి శరీరాన్ని వృథాగా మట్టిలో కలపకూడదన్న లక్ష్యంతో మృతురాలి భర్త ఇల్ల రవీంద్రనాథ్, బావగారు మురళీధరరావు, కూతురు దీప కాంతి ముగ్గురు చర్చించుకుని జ్యోతి శరీరాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించేందుకు, మరో ఇద్దరికి కంటిచూపునివ్వాలని లక్ష్యంతో రెండు కండ్లను దానం చేసేందుకు నిర్ణయించుకొని, అఖిల భారత శరీర,అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షిణగం శివాజీ సహకారంతో ఆ మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.దేవి మాధవికి,ఆమె కార్నియాలను రెడ్ క్రాస్ ఐ బ్యాంకు వారికి అప్పగించారు.ఈ సందర్భంగా అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ మృతురాలు జ్యోతి కుటుంబ సభ్యుల అంగీకార పత్రంతో మృతురాలు జ్యోతి శరీరాన్ని విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించినట్లు చెప్పారు. ఊహించుకోలేని సంఘటనలు జరిగేటప్పుడు గుండెను నిబ్బరం చేసుకొని మృతుల శరీరాన్ని, అవయవాలను దానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అనాటమీ హెచ్ ఓ డి డాక్టర్ కె.వి.ఎన్ గీతాదేవి, అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ మంచు సోమేశ్వరరావు, ఫోరెన్సిక్ హెచ్ ఓ డి డాక్టర్ ఎల్.ఆనందరావు, రెడ్ క్రాస్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఆబోతుల రమణ పాల్గొన్నారు.

## రమణమ్మకు సీఎం సహాయనిధి చెక్కు అందజేత



దేవరాపల్లి, మార్చి 5, (మనసులో మాట) : మండలంలోని నాగయ్యపేట పంచాయితీ శివారు సీతంపేట గ్రామ నివాసి లెక్కల రమణమ్మ కు సీఎం సహాయక నిధి నుంచి రూ.31843 నగదు చెక్కును ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ కర్రి పుష్ప సహాయ సహకారాలతో పంచాయితీ కూటమి నాయకులు గురువారం ఆమె నివాసం వద్ద చెక్కు అందజేశారు. చెక్కు అందజేసిన వారిలో ఉప సర్పంచి జెక్కన సింహాచలమ్మ, కర్రి దేముడు బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కర్రి నాయుడు బాబు, కర్రి శ్రీను, జామి నాయుడు, వేచలపు శ్రీరామ్, చిటిమిరెడ్డి నర్సింగరావు, గొర్లి వెంకటరావు, వేచలపు త్రినాథ్, బత్తి బుచ్చిబాబు, కర్రి దేముళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరిపోసుకుంటున్న కళాఖండాలు

- రచన: ఎం.విజయభాస్కర్ (మనసులో మాట..విజయనగరం)





ఏమట్టితో మనిషిని మలిచాడో బ్రహ్మ. కానీ, మనిషిని పోలిన మనుషులు ఈ ప్రపంచంలో ఏడుగురు ఉంటారని అంటారు. కానీ, అదే మట్టితో, చేతితో చేసిన బొమ్మ లేదా ఏ కళాకృతి అయినా, మరొకటి భూమ్మీద ఉండదు. అదే టెర్రాకోట్ కళ ప్రత్యేకత. కొన్ని వేల చేతులు ఎన్నో కళాఖండాలని తమ

సృజనతో మలచగలదు. ఒకదానికి వేరొకటి పోటీలా ఉంటుంది. కానీ, ఏ ఒక్కటి.. వేరొకటి కాదు. దేనికదే ప్రత్యేకం. అదే మట్టితత్త్వం. కళాకారుడి సృజనాత్మకం. అలాంటి రూపశిల్పిని తయారు చేయగల శక్తి ఒక్క టెర్రాకోట్ కళకే సొంతం. అనాదిగా ఉన్న మన జీవన శైలిని, మనం నాగరికత పేరుతో మార్చుకుంటున్నాం. వాటి మూలాలు ఇంకా

మృగ్యం కాలేదు. అవే ప్రాణశక్తిని ఇస్తున్నాయి. ఏది నాగరికత అని భ్రమిస్తామో, దానిని మనం కొత్తగా తయారు చేసుకున్నాం అనుకుంటాం. కానీ, వాటి మూలాలు చరిత్ర నుంచి, వర్తమానానికి కొత్త అడుగుని నేర్పుతాయి. మట్టితో చేసిన పాత్రలను మనం వాడి ఇప్పుడు సిల్వర్, రాగి, పింగాణి, అల్యూమినియం, ఇలా అనేక రూపాల్లోకి తెచ్చాం. కానీ, సిలికాన్ లేనిదే ఏదీ అతుక్కోదు. అది మట్టి నుంచి ఘనీభవించి, మరలా ద్రవీ కరించబడి అతుక్కుంటుంది. అదే మట్టి అయితే..మట్టిని మరలా అతికించ గలదు. తనని కాల్చుకొని రాయిలా..మారగలదు. ఇలా ఎన్నోరూపాలకు అక్కరకు వస్తుంది. అది పనితనాన్ని బట్టి రూపాన్ని మార్చుకుంటుంది. అది మట్టేకదా అనుకుంటే కుదరదు. కోట్ల విలువచేసే కళాఖండమై, నువు వెల కట్టలేని విలువని స్వంతం చేసుకుంటుంది. దానిని సాధ్యంగా చూసిస్తున్నదే టెర్రాకోట్ కళ.

కేవలం మట్టితో ప్రారంభించి... కమ్మరికొలిమి.. కుమ్మరి చక్రం, లేకుండానే చాలా ప్రతిమలను చేతితో తయారుచేసి వాటిని పెద్ద కొలిమిలో కాల్చి, వాటికి చేతి పనితో రంగులు అద్ది, గాజుగ్లాసుల్లో అమరిస్తే చాలు. ఎక్కడలేని ఊపిరి వాటికి అవే పోసుకొని, ప్రతిసృష్టిగా అందాలని ఆరబోస్తుంటాయి. పూసల్లా కూర్చితే.. ప్రార్ధనలకు పరికరమౌతాయి. అలంకరణ వస్తువులా చేస్తే మహిళలకు మణిపూసల్లా మెరుస్తాయి. పార్కుల్లో మొక్కల మధ్య కూర్చొని, నీటిని నిల్వచేసి మొక్కకు జవసత్వాలని ఇస్తాయి. అందాలని ఆరబోసుకుంటూ.... కావలసిన నీటిని అవే నిలువచేసుకొని తనని నమ్మిన మొక్కకు 'ఆక్సిజన్ ని అందిస్తాయి. పెద్ద పెద్ద భవంతుల్లో చేరి, వాటికి సొగసులు విరబూస్తాయి. పికాసో... బొమ్మల్లా... లూషన్ ఉడ్‌కట్‌లా..రవివర్మ రంగుల్లా కుంచెలు లేకున్నా, ఎంత వయ్యారాలు ఒలక బోస్తాయో చెప్పక్కర్లేదు. అయితే చిన్న పనితనం, కొంచెం కష్టం. మనకు తోడుగా ఉంటే కూర్చొన్న చోటులోనే మరో సుందరవనాన్ని ఆహ్వానించుకోవచ్చు. ఒక కళ ఎన్నో కళల సమాహారం. అన్నీ మన అరచేతిలో ఇమిడిపోయాయి..... మన మెదడుకు పదును పెడితే మనతో ఒదిగిపోతాయి. మహంజూదారో, హరప్పా...లేపాక్షి..మహాబలిపురం...మన దగ్గరే ఉంటుంది.

ఒక్కసారి మట్టి వెనక్కి వెళ్ళి, దానితో మమైకమమైపోతే చాలు చరిత్ర మన వెంటనడుస్తుంది. ఒక కుటీర పరిశ్రమలా ప్రారంభించినా.. అదే పల్లె నుంచి ప్రపంచానికి వ్యాప్తిస్తుంది. క్లే... బంకమన్ను ఏదైతేనేం? కాదేది కళకు అనర్హం? అంటూ చాలా చౌకగా లభించే ముడిసరుకు ఏకృ త్రిమ రసాయనాలు లేకుండా.. స్వచ్ఛమైన.. పరి శుభ్రమైన వస్తువు తయారీకి! ఇంతకన్నా నిదర్శనంగా ఏం మిగలదు. కాలానికి, వాటి పరీక్షలకు తట్టుకుని నిలబడగల సత్తా ఉన్న కళే కాదు.. ఆ కళాఖండాలు ముందుతరాలకు, మన పనితనానికి సాక్ష్యం చెబుతాయి.మట్టి సృ ష్టికి అనాదిగా ఆలంబనం... మట్టి సమస్త జీవకోటికి సమారాధనగా నిలుస్తుంది. మట్టి నుంచి బంగారం చేల నుంచి కాదు..చేతి పనితనం నుంచి కూడా తేవచ్చు. ఒక మట్టి ముద్ద కొన్ని వేల ప్రతి రూపాలుగా మార్చవచ్చు. ఒకే కళాఖండం మరొకటి సృ ష్టిలో ఉండదు.

## ఇస్కలి గ్రామంలో ఘనంగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

### భూమికి సంబంధించిన రికార్డులను భద్రపరుచుకోవాలి - రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు



**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులో మాట మార్చి 05:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియలో భాగంగా, కుజ్జలి పంచాయతీ పరిధిలోని ఇస్కలి గ్రామంలో శుక్రవారం నాడు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రీ-సర్వే పూర్తి చేసుకున్న ఈ గ్రామంలోని 66 మంది రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు అందజేశారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అత్యాధునిక సాంకేతికతతో రీ-సర్వే నిర్వహించి, ఎలాంటి తప్పులు లేకుండా సరిహద్దులను ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. గతంలో ఉన్న పుస్తకాలతో పోలిస్తే, ఇప్పుడు అందజేస్తున్న రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలు రైతులకు భూమిపై పూర్తి స్థాయి చట్టబద్ధమైన హక్కును మరియు భద్రతను కల్పిస్తాయి. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలు ఈ రీ-సర్వే ద్వారా పరిష్కారం కావడంపై ఇస్కలి గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు.భూ యజమానులు తమ భూమికి సంబంధించిన రికార్డులను భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ పాడేరు నియోజక వర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, ఇస్కలి గ్రామ సర్పంచ్ స్థానిక రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డొక్కులూరు లెటిరైట్ ఖనిజం తవ్వటకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి...మా కనీస జీవనాధారాన్ని కాపాడగలరని..



**గూడెం/సీలేరు మార్చి 05:(మనసు లో మాట)..** అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి & పర్యావరణ శాఖ వారికి మెమోరాండం సమర్పించిన...వివిధ గ్రామ ప్రజల తరపున ఆదివాసీ స్వయం పాలన సాధన డొక్కులురు గ్రామ కమిటీ గబులంగి భాస్కర్ రావు, చంద్రవతి,కృష్ణవేణి వారితో పాటు ఆల్ ఇండియా ఆదివాసి స్వయం పాలన సాధన కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమేష్ కుమార్ భారత ప్రభుత్వం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ పర్యావరణ చట్టం 1986 క్రింద విడుదల చేసిన ఇ.ఐ.ఎ నోటిఫికేషన్ ఎస్.ఓ నెంబర్ 1533 తేది:14- 09 -2006 ది సర్కులర్స్ ప్రకారం బి రాజేంద్రప్రసాద్ ం/శీ సత్యం,సుంద్రుపుట్టు గ్రామం,పాడేరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా అను అసామికి రూ.100 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో సర్వే నెంబర్ 01(పి)డొక్కులూరు గ్రామం,పెదవలస గ్రామపంచాయతీ,జికే వీధి మండలం,అల్లూరి సీతారామరాజు జిల్లా ఇతనికి కేటాయించిన 11.370 హెక్టార్ల భూమిలో లాటిరైట్ ఖనిజం వెలికి తీసేందుకు బుధవారం డొక్కులూరు గ్రామంలో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ సభను జరిగింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతం గల ఏజెన్సీ గిరిజన జాతికి చెందిన ఆదివాసి ప్రజలము.జికే వీధి మండలం,పెదవలస గ్రామపంచాయతీ చెందిన రంపుల, చాపరాతిపాలెం గ్రామసభ పరిధిలో కొన్ని తరాల నుండి డోక్కులూరు,రంపుల,చపరాతిపాలెం,బంధవీధి,కోకితపాడు,పెద్దలంక,సాగుల,బొంతువలస గ్రామాలలో నివాసముంటూ మా గ్రామాల పరిసరాలలో అనుకొనియున్న అటవీ భూములు,నీటి వసతులను ఆధారం చేసుకుని,అడవీ ఉత్పత్తులు,ఫలసాయం మీద ప్రధానంగా ఆధారపడి జీవిస్తున్నాము.అడవి,నీరు,వ్యవసాయం మా ఊర్లు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంది.లెటిరైట్ ఖనిజాలు తవ్వకొనుటకు బి. రాజేంద్రప్రసాద్ కు కేటాయించిన 01(పి)సర్వేనెంబర్ భూమిలో ఖనిజాలు వెలికి తీస్తే, అడవీ తల్లి నుండి మమ్మల్ని విడదీసినట్లుగా మేము భావిస్తున్నాము. అటవీ ఫలసాయం మీద ఆధారపడి ఆర్థిక అవసరాలు తీర్చుకొంటూ, ఆదివాసీలమైన మేము ఆత్మగౌరవంతో జీవనం సాగిస్తున్నాము.మా ముఖ్య జీవనాధారమైన ఈ భూమి మా నుంచి దూరం చేస్తే, తాగునీరు,సాగునీరు కూడా అంతరించి మా జీవితాలు దుర్భారమగును. పేదరికంలో ఉన్న మేము ఇంకా నిరుపేదలుగా మారుటకు అవకాశం కలదు.అందుకు పర్యావరణ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం బి రాజేంద్రప్రసాద్ కు కేటాయిస్తూ,నోటిఫికేషన్ జారీ చేసిన భూమిలో ఎటువంటి ఖనిజాలు తవ్వకుండా నిలుపుదల చేసి,మా కనీస జీవనాధారాన్ని కాపాడగలరని ప్రజాభిప్రాయ సేకరణలో హాజరు జాయింట్ కలెక్టర్ మరియు పర్యావరణ శాఖ వారికి మెమోరాండం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా నాయకులు, ప్రజా సంఘాలు, డోకులూరు, రంపుల, చాపరాతిపాలెం,కోకితపాడు, పెద్దలంక, సాగుల, బంధ వీధి గ్రామ పెద్దలు, మహిళలు యువతి యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## రోలుగుంట ఎం.ఆర్.సి. సిబ్బంది 'చలో విజయవాడ' కార్యక్రమానికి మాస్ లీవ్

**రోలుగుంట మనసులో మాట మార్చి 5..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండల రెవెన్యూ విభాగం సిబ్బంది, సమగ్ర శిక్ష పథకం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 6న విజయవాడలో జరిగే 'చలో విజయవాడ' కార్యక్రమానికి పాల్గొనేందుకు ఎంఈఓ జాన్ ప్రసాద్, జగ్గారావులకు మాస్ లీవ్ మంజూరు చేయాలని కోరుతూ లేఖ రాశారు. వేతనాల పెంపు, సేవా నిబంధనలు, క్రమబద్ధీకరణ, కనీస టైమ్ స్కేల్, హెచ్. ఆర్. పాలసీ రూపకల్పన, ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు వంటి కీలక డిమాండ్ల కోసం జేఏసి రాష్ట్ర కమిటీ ప్రభుత్వంతో జరిపిన చర్చలు (నవంబర్ 4, డిసెంబర్ 19, 2025) ఫలితం ఇవ్వకపోవడంతో, అసెంబ్లీ చర్చల నేపథ్యంలో కూడా స్పష్టత రాకపోయినా ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఈ సమస్యల పరిష్కారం, ఉద్యోగుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. మండలంలోని అందరు ఉద్యోగులు పాల్గొనేందుకు మార్చి 6, 2026న మాస్ లీవ్ మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం ఉద్యోగుల సమస్యలకు స్థిరమైన పరిష్కారం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీదేవి తులసి శాశ్వత షెల్టర్ 5 లక్షలతో ప్రారంభం



**వి మాడుగుల మార్చి 5 (మనసులో మాట)..** మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల దేవి ఆడిటోరియం ఎదుట ఐదు లక్షలతో శ్రీదేవి తులసి శాశ్వత సెంటర్ ను విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద కుమార్ గురువారం ప్రారంభించడం మైనది, ఈ శాశ్వత షెల్టర్ ద్వారా ఎంతో మందికి నీడ నుఇస్తుంది ఆడారిఆనంద్ కుమార్ ప్రారంభోత్సవం దేవి తల్లి శిఖర కలశ పూజ నిమిత్తం ఏర్పాటు చేయడమైనది, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు , తెలుగుదేశం సీనియర్ నాయకులు పైల ప్రసాద్ రావు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు, బిజెపి
మహిళా మోర్జా జోనల్ఇన్చార్జి మండల సంతోష్ సుబ్బలక్ష్మి వాసు, దంపతులుకోడూరు కొండలరావు మాస్టరు,దేవి తల్లి ఆలయ కార్యదర్శిఅన్నంనీడు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జవాద్ వరహాలు, శ్రీనాథ్ వెంకటరాజు, టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్, మరియు ఆర్టీసీ సివిల్ ఆటో ఓనర్స్ వర్కర్స్ యూనియన్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయం చేశారు,

## రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన

- ఎంపీపీ కూడా రాజు బాబు.



**హుకుంపేట మర్చి 05 మనుసులో మాట...** మండలంలోని కోట్నాపల్లి పంచాయతీ మాసాడ గ్రామంలో మండల పరిషత్ నిధులతో రూ.3 లక్షల వ్యయంతో నిర్మించనున్న రచ్చబండకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ బొంజు బాబు, మండల పరిషత్ ఎంపీపీ కూడ రాజబాబు హాజరై గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూడ రాజబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సమావేశాలు నిర్వహించేందుకు, గ్రామ సమస్యలను చర్చించేందుకు రచ్చబండలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో మండల పరిషత్ కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను మరింతగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు ఎం. విశ్వేశ్వరరావు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుకు సన్మానం



**చీడికాడ, మార్చి 5, (మనసులో మాట)..** మాజీ మంత్రి అంబటి రాంబాబును సిడిసి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు గురువారం ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గృహం నందు ఈ సన్మాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కష్టకాలం నాకు సహాయం చేసి నా కుటుంబననకు, కూడా బరోసా ఇచ్చిన ఉమ్మడి విశాఖ జిల్లా కాపు నేతలకు ధన్యవాదాలు తెలిపారు అలాగే మా పుత్ర సామానులు గుడివాడ అమర నాథ్, మా తమ్ముడు ధర్మశ్రీ, మరో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య విజయనగరం జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను లాంటి వారు నా వెంట ఉండడం కృతజ్ఞతలు అన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యం లో సన్మానం జరిగింది ఈ కార్యక్రమంలో వైసీపీ నేత శరగడం సిమ్మి నాయుడు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మాడుగుల లో ఘనంగా చండీయాగం

### - 16 జంటలతో చండీయాగం



**వి మాడుగుల మార్చ్ 5 (మనసులో మాట)..** మండల కేంద్రమైన మాడుగుల లో బస్టాండ్ ఆవరణలో కొలువైన శ్రీ దేవి అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్టాపన ఈనెల 6న శుక్రవారం చేయనున్న సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో గురువారం శ్రీదేవి ఆలయంలో ముందుగా గోపూజ అనంతరం భారీ చండీయాగాన్ని శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 16 మంది జంటలు పాల్గొన్నాయి. గ్రామానికి చెందిన శ్రీనాథ్ శ్రీనివాసరావు పరమేశ్వరి,పుట్ట శ్రీను మాధవి,పచ్చిగోళ్ళ సూరిబాబు ఈశ్వరమ్మ,
కోళ్ల వెంకట చిన్న వరలక్ష్మి, సాలూరి కృపానిది భారతి,శ్రీనాథ్ పని భూషణ్ భాను లక్ష్మి, చేబ్రోలు జగన్ లక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.శుక్రవారం జరిగే ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కూడా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## చీడ పారుడు వ్యాధి టీకాలు

### - తనిఖీ చేసిన ఏడి చిట్టి నాయుడు



**చీడికాడ, మార్చి 5, (మనసులో మాట)..** మండలంలో జైతవరం గ్రామంలో గొర్రెలు మేకలకు జరుగుతున్న చీడ పారుడు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని వి. మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు ఆకస్మికంగా హాజరై టీకాలు వేస్తున్న తీరుని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్టినాయుడు మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీ వరకు గొర్రెలు మరియు మేకలకు జరుగుతున్న చీడ పారుడు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురించి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న గొర్రెలు, మేకల పెంపకం దారులకు అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోనేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జానకిరామపురం గ్రామంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు.. ఎన్డీఏ ప్రభుత్వం అద్భుత అభివృద్ధి



**రోలుగుంట మనసులో మాట, మార్చి - 05.** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం జానకిరామ్పురం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభమైంది. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ పనులకు శ్రీకారం చుట్టారు. మాజీ సర్పంచ్ లగుడు సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ లాలం సత్తిబాబు ఆధ్వర్యంలో బీసీ రోడ్ల నిర్మాణం కూడా ప్రారంభమైంది. గ్రామవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నారు. సందర్భంగా మాజీ సర్పంచ్ సత్తిబాబు మాట్లాడుతూ, "ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉంది. మా గ్రామంలో రోడ్లు నిర్మాణం పూర్తయితే ప్రజలు సులభంగా ప్రయాణిస్తారు" అని తెలిపారు. గ్రామ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పనులు త్వరలో పూర్తయి గ్రామీణ జీవనం మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు.

### పి.జి.ఆర్.ఎస్ అర్జీలను పునరావృతం కాకుండా

# తక్షణమే పరిష్కరించాలి

### - అర్జీ దారునితో సమస్యపై ఫోన్లో చర్చించి, ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**ఏ ఎస్ ఆర్ జిల్లా /పోలవరం జిల్లా , మార్చి 05 ( మనసులో మాట ) :** జిల్లాలో ప్రజా పరిష్కార వేదిక ద్వారా వచ్చిన (గ్రా+వా) అర్జీలు, రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల నుండి అందిన అర్జీలను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.
గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెండు జిల్లలా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన అర్జీలపై వారి వారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అర్జీలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, రెవిన్యూ క్లినిక్ భూ సంబంధిత సమస్యలు, మ్యుటేషన్లు మరియు ఇతర రెవిన్యూ అంశాలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.
బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు సమస్య తీరడం కోసం ఎన్నో ఆశలతో ప్రభుత్వానికి విన్నవించుకుంటు న్నారని, వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
నాణ్యమైన పరిష్కారం మన వద్దకు దొరుకుతుందని, అర్జిదారుడు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించకుండా ఇతర కారణాలతో టెక్నికల్ సమస్యలను చూపి వాటిని కేవలం అర్జీని క్లోజ్ చేయడం ముఖ్యం కాదని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు. అర్జీ దారం నుండి ఒకే సమస్యపై అప్లికేషన్ పునావృతం కాకుండా చూడాలన్నారు.అప్పుడే అర్జిదారుడు సంతృప్తి చెంది ఐవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించినప్పుడు వారు సంతృప్తికరంగా ఒకటి నొక్కి వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు.
ఆర్టీసీ బస్సు డిపోలలో మరుగుదొడ్ల వినియోగము పరిసరాల శుభ్రత పై ప్రజల నుండి సంతృప్తికరం లేదని, ఆర్టిసి బస్సు డిపోల ప్రాంగణంలో చెత్త పేరుకుపోయి ఉంటుందని, ఆర్టీసీ అధికారులు పూరుకుపోయి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకొని సంబంధిత అధికారులు పర్యవేక్షించి బస్సు డిపో ప్రాంతాలు శుభ్రంగా ఉండే వి ద ౦ ౧ ా చూడాలన్నారు. డోర్ టు డోర్ కలెక్షన్, తడి పొడి చ ె త ్ కలెక్షన్,వినియోగం పై ప్రజా వ్యతిరేకత శాతం తగ్గించాలని, వారికి చెత్త కలెక్షన్ పై అవగాహన కల్పించాలని పంచాయతీరాజ్, డి ఎల్ పి ఓ అధికారులను ఆదేశించారు.
ఏకోటూరిజం ప్రాంతాలలో ఎన్విరాన్మెంట్ ఉండే విధంగా చూడాలని ఫారెస్ట్,టూరిజం, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు.
ఈ సమావేశంలో పోలవరం, అల్లూరి జిల్లా కు సంబంధించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు తిరుమణి శ్రీ పూజ, స్మరణ రాజ్, చింతూరు ఇంచార్జ్ పీవో శుభం నోక్వాల్,రెవిన్యూ అధికారులు పాడేరు ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, పాడేరుఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరరావు , వివిధ మండలాల తహశీల్దార్లు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మ్యూజియం పనులు త్వరితగత పూర్తి చేయండి

### - ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మరియు పాడేరుఐటీడీఏ పీవో తిరుమాని శ్రీ పూజ



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మసులో మాట మార్చ్ 5: ట్రైబల్ ఫ్రీడమ్ ఫైటర్ మ్యూజియం ని త్వరితగత పూర్తి చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం చింతపల్లి మండలం లంబసింగి లో నిర్మాణంలో ఉన్న ట్రైబల్ ఫ్రీడమ్ ఫైటర్ మ్యూజియం ని ఐటీడీఏ పీవో సందర్శించారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ మ్యూజియం నిర్మాణం పనులు త్వరితగత పూర్తి చేసి ప్రారంభోత్సవానికి తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి కార్మికుల పెంచాలని మరియు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ , ఏఈ డేవిడ్ రాజు మరియు కిషోర్, ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాదారాణి, క్యూ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డి.ఎస్.పి ఆధ్వర్యంలో పట్టణ పోలీసుల వాహన తనిఖీలు

### డ్రైవింగ్ లైసెన్స్ లేని 9 మందిపై కేసు నమోదు - హెల్మెట్ లేని 100 మంది చోదకులకు కౌన్సిలింగ్



**నర్సీపట్నం రూరల్, ( మనసులో మాట) :** నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై జె రమేష్, సిబ్బంది చింతపల్లి రోడ్డు లోని డి.ఎస్.పి కార్యాలయం ఎదుట వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో హెల్మెట్ ధరించని సుమారు వందమంది వాహన చోదకులకు హెల్మెట్ ధారణ ప్రాముఖ్యంపై కౌన్సిలింగ్ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 9 మందిపై కేసులు నమోదు చేసామన్నారు. హెల్మెట్ ధరించి సురక్షితంగా వాహనాలు నడపాలని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించామన్నారు. ప్రజలకు రహదారి భద్రత ఎంతో ముఖ్యమని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మరియు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని. రేష్ డ్రైవింగ్. త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరమని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ప్రమాదాల జరిగితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### అండీ బోయిన అడ్వకేట్స్ అండ్ అసోసియేట్స్

# ఆన్లైన్ సర్వీసెస్ గేమింగ్ జోన్

### - మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (మనసులోమాట )మార్చి 5
సిద్దేశ్వరం గ్రామంలో అండీ బోయిన అడ్వకేట్స్ అండ్ అసోసియేట్స్ మరియు ఆన్లైన్ సర్వీసెస్ గేమింగ్ జోన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు ముఖ్య అతిథులు మాట్లాడుతూ వుడా కాలనీ వినాయక నగర్ లో లీగల్ ఆఫీస్ పెట్టి లీగల్ గా మరియు బడుగు బలహీన వర్గాలకు పేదలకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్న అండిబోయిన అప్పారావు అండీ బోయిన లక్ష్మి ఈరోజు పెదగంట్యాడలో మరొక బ్రాంచ్ ఓపెన్ చేసి వాళ్ల కుమారుడు అండి బోయిన అరుణ్ కుమార్ ను న్యాయవాది గా తయారుచేసి (పిడబ్ల్యుడి) వికలాంగులకు సర్వీస్ అందించాలనే ఉద్దేశంతో ఆన్లైన్ సర్వీసెస్ ప్రారంభించి వికలాంగులకు ఉచితంగా సర్వీస్ను అందించుటకు ప్రారంభించిన ఈ ఆఫీసు మరియు ఈ కుటుంబానికి ఆ దేవుడు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని దిన దిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు వికలాంగులు వీరి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు న్యాయవాది అండి బోయిన అరుణ్ కుమార్ మాట్లాడుతూ నేను సాఫ్ట్వేర్ ఉద్యోగిగా ఉన్న నన్ను పేదలకు సర్వీస్ అందించాలనే ఉద్దేశంతో నా తల్లిదండ్రులు నన్ను న్యాయవాదుగా తీర్చిదిద్దారు నా తల్లిదండ్రులు ఇప్పటివరకు ఎంతోమందికి ఎన్నో సహాయ సహకారాలు అందించారు వాళ్లని ఆదర్శంగా తీసుకొని ఇకమీదట నేను కూడా అదే బాటలో పయనించాలనే ఉద్దేశంతో ఈరోజు పెదగంట్యాడ గ్రామంలో లీగల్ ఆఫీస్ ఆన్లైన్ సర్వీసెస్ గేమింగ్ జోన్ ప్రారంభించి పిడబ్ల్యుడి వాళ్లకు ఉచిత సర్వీసును అందించాలని మంచి లక్ష్యంతో ఈ ఆఫీసును ప్రారంభిస్తున్నాను ఇది కొంతమందికైనా ఉపయోగపడా లనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి ఐ టి యు ఎన్ రామారావు,మార్తిపూడి పరదేశి, నక్క వెంకటరమణ, సంపంగి ఈశ్వరరావు, తోకాడ అప్పారావు,నెల్లి సాదు రావు, వనము నాగేశ్వరరావు, గొందేసి వెంకటరమణ,నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, సీమసిలి శ్రీనివాసరావు,జీవి రమణారెడ్డి,మల్లుల సూర్యనారాయణ,ఏవి రమణ,బొంతు కనకారావు, జాగారపు శ్రీను, అండి బోయిన సన్నీ, వెంకట్ గౌడ్ గోవింద గౌడ్, నందిక తాతారావు,గెద్దాడ అప్పలరాజు, బత్తిన రాము, వనము రమణ, కడవల నాయుడు, తేజవిరోధి, లక్ష్మి, ధన, పైడికొండ, కృష్ణవేణి,కాలనీ వాసులు మహిళలు యువకులు పాల్గొన్నారు

# ముందుగానే పెరుగుతున్న ఎండలు



**దేవరాపల్లి, మార్చి 5, (మనసులో మాట) :** వేసవి ప్రారంభంలోనే ఎండలు మండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలో నిత్యం ప్రజల సంచారంతో బిజీగా ఉండే నాలుగు రోడ్ల కూడలి గురువారం కాస్తున్న ఎండకు జనసంచారం లేక రోడ్డులు ఖాళీగా దర్శనమిచ్చాయి. గత 2రోజులుగా 37 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఎండల తీవ్రత ఉండడంతో ఎండల కొలిమి తట్టుకోలేక 11 గంటలకే ప్రజలు ఇళ్లకు పరిమితమవుతున్నారు. ఇప్పటికే వాతావరణ నిపుణులు మరింత ఎండలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వ్యవసాయ పనులు చేసుకునేవారు అమ్మో ఎండలంటూ నీడ బాట పడుతున్నారు. ముందు ముందు ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు.



## దొరబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**నర్సీపట్నం, మార్చి 5, ( మనసులో మాట) :** నర్సీపట్నం జనసేన సీనియర్ నాయకుడు అప్పన ఎన్ ఎస్ జీ దొరబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ మేరకు జనసేన నాయకులు దొరబాబు, అద్దేపల్లి గణేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులతో సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అప్పన దొరబాబు మాట్లాడుతూ, పెద్ద ఎత్తున జనసైనికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నుండి ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతి జనసైనికుడు ఉద్యమంలో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి జన సైనికుడికి, వీర మహిళలకు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి గణేష్ మరియు నాలుగు మండలాల జన సైనికులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న బొడ్డేడ ప్రసాద్

### - బొడ్డేడ ప్రసాద్ ను సత్కరిస్తున్న నిర్వాహకులు పి ఆనందరావు



**మునగపాక, మార్చి 5, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం తోటాడ గవర్ల అనకాపల్లిలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ పోలమరసెట్టి భాగేశ్వరరావు గ్రామ పెద్దలు ఆనందరావు, షేక్ ఇస్మాయిల్ తదితరులుమరియు గ్రామ పెద్దలు ఆలయం కమిటీ సభ్యులు ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

## పెద్దగుమ్మాలూరులో వైభవంగా నూకాంబికా విగ్రహా ప్రతిష్ఠ



**ఎస్. రాయవరం, మార్చి 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్మాలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీనూకాంబికా, మరిడిమాంబ ఆలయాల్లో విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలుతో నిర్వహించారు. గురువారం ఉదయంనుండి మండప పునఃపూజలు మూలమంత్ర సహిత కళాన్యాసహోమములు, విగ్రహాప్రతిష్ఠాపన,ప్రాణప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, బలిహారణ నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ యేజర్ల వినోద్ రాజు, నవీన్ రాజు, ఏడుకొండలు, సీతారామరాజు, మణిరాజు, ఎర్రాఅబ్బాయి, శ్రీనివాసరావు, వర్మ, అనిల్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొనిఅమ్మవారికి పూజలునిర్వహించారు. మాజీ శాసనసభ్యుడు కంబాల జోగులుతోపాటు పలువురురాజకీయ ప్రముఖులు విగ్రహాప్రతిష్ఠామహోత్సవంలో పాల్గొన్నారు.ద

## మహిళల భద్రత, స్వీయ రక్షణ పై అవగాహన

### - అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు



**మునగపాక, మార్చి 5, మనసులో మాట..** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళల భద్రత మరియు స్వీయ రక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ రోజు మునగపాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటిపల్లి కేజీబీవీ (కేజీబీవీ) పాఠశాలలో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థినులకు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలో, అపరిచితుల నుండి జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు మరియు అత్యవసర సహాయ నంబర్లు (112) గురించి వివరించారు. అలాగే, ప్రమాదకర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించడం, సమయోచితంగా పోలీసులకు సమాచారం అందించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. మహిళల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.



## ఆధునిక సాంకేతికతతో పాటు,సాంప్రదాయ, హస్తకల పై గిరిజన మహిళలకు

# ఉచిత శిక్షణ

### - ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ

**పాడేరు రూరల్ మర్చి 05 మనసులో మాట..** గిరిజన మహిళా కు ఆధునిక సాంకేతికతతో సాంప్రదాయ హస్తకళల పై ఉచిత శిక్షణ పై సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పాడేరు ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీపూజ వెల్లడించారు .పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ వారు, గాయిత్రి విద్యపరిషత్ కాలేజి ఆఫ్ ఇంజనేరింగ్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారతదేశ ప్రభుత్వ సహకారంతో, షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టి) స్వయం సహాయక సంఘాల (యస్.హెచ్.జి) మహిళా సభ్యులు మరియు హస్తకళలు విక్రయించే మహిళల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతిపాదించబడింది. సాంప్రదాయ హస్తకళలను ఆధునిక 3డి ప్రింటింగ్ సాంకేతికతతో సమన్వయం చేసి, "బాంబూ ఫ్యూషన్"(వెదురుతో అల్లకలు )ద్వారా గిరిజన మహిళలను సాధికారత కల్పిస్తూ, స్థిరమైన ఉపాధిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ ప్రాజెక్టులో భాగంగా, 10వ తరగతి కనీస అర్హత కలిగిన 30 మంది ఎస్టీ మహిళలు మరియు హస్తకళలు విక్రయించే ఎస్టీ ఎస్ హెచ్ జి

సభ్యుల కోసం 9-3-2026 మరియు 10-3-2026 తేదీలలో పాడేరు లోని కాఫీ హౌస్ వద్ద రెండు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును. అర్హత కలిగిన ఎస్టీ ఎస్ హెచ్ జి మహిళా సభ్యులు మరియు హస్తకళలు విక్రయించే ఎస్టీ ఎస్ హెచ్ జి

సభ్యులు తమ విద్యార్హత సర్టిఫికెట్ మరియు కుల ధృవపత్రాలను జతచేసి 7-3-2026 లోపు ఐటీడీఏ పాడేరు కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించవలసినదిగా ప్రాజెక్ట్ అధికారి,తిరుమాని శ్రీపూజ ఐ.టి.డి.ఎ. పాడేరు వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## రాజుల వీధిలో సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట నేడు



దేవరాపల్లి, మార్చి 5, (మనసులో మాట) : మండల కేంద్రంలోని రాజుల వీధిలో నూతనంగా నిర్మించిన సత్తెమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం ఆలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ శిఖర పూర్ణ త్రిశూల కలశం ఊరేగింపు గ్రామ పురవీధుల్లో అమ్మవారి నామ సంకీర్తన భజనలతో అత్యంత వైభవంగా కలశం ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం ఆలయ ప్రతిష్ట వేడుకలు వేద పండితులు ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు జరగనున్నాయని అలాగే మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు యావన్మంది అమ్మవారిని దర్శించి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించాలని వారు ఆకాంక్షించారు.

## తెనుగుపూడిలో విద్యార్థులు శాంతి ర్యాలీ



**దేవరాపల్లి, మార్చి 5, (మనసులో మాట) :** మండలంలోని తెనుగుపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యార్థులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులు జరుపుతున్న నేపద్యంలో గత ఐదు రోజులుగా వేలాది మంది మరణిస్తున్నారు. ఇది మరింత తీవ్ర రూపం దాల్చితే మూడో ప్రపంచ యుద్ధానికి కారణమై మానవాళి వినాశనానికి దారి తీయొచ్చని " యుద్ధం వద్దు - శాంతి ముద్దు" "యుద్ధం మానాలి - శాంతి కావాలి" అనే నినాదాలతో ప్రపంచ శాంతిని కోరుకొన్నారు.

## కార్గిల్ విక్టరీ పార్క్ పనులు చిన్న చిన్న మార్పులు చేసి

# సత్వరమే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




శ్రీకాకుళం,మార్చి,5: కార్గిల్ విక్టరీ పార్క్ పనులు చిన్న చిన్న మార్పులు చేసి సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. కార్గిల్ విక్టరీ పార్క్ లో చేపడుతున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. పార్క్ లో నిర్మితమవుతున్న రెండు బ్యాట్మింటన్ కోర్టులు, పికెల్ బాల్ కోర్ట్, బాక్స్ క్రికెట్ కోర్టులు ఇప్పటికే దాదాపుగా పూర్తి అయినప్పటికీ చిన్న చిన్న మార్పులలను సూచించారు. యోగా ప్లాట్ ఫారం (ఓపెన్ ఎయిర్ థియేటర్)ముందు భాగంలో స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్క్ లో ఏర్పాటు చేసిన టాయిలెట్ కంటైనర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ అసోషియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ వాకింగ్ ట్రాక్ ప్రక్కలో ఏర్పాటు చేయాల్సిన మొక్కలు, తదితర మార్పులు పై కలెక్టర్ కు వివరించారు. ఓపెన్ ఎయిర్ థియేటర్ కు వెనుక భాగంలో కార్గిల్ యుద్ధం ప్రారంభం నుండి విజయం సాధించిన వరకు వివరించే చిత్రాలు ఆకట్టుకున్నట్లు చెప్పారు. పార్క్ లో చేసిన ప్రతీ ఒక్క పనిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పార్క్ పనులు సత్వరమే పూర్తి చేసి అందించాలని ఆదేశించారు. సుడా ఈఈ సుగుణాకరరావు, సెవెన్ హిల్స్ అసోషియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ, హౌసింగ్ బోర్డు కాలనీ అసోషియేషన్ సభ్యులు రామకృష్ణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో బిజేపి కార్యశాల ఉంటుంది

### - కేఎన్ఆర్ విజయానందరెడ్డి



**గాజువాక (మనసులోమాట )మార్చి 5** గాజువాక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వర్షిణి కళ్యాణ మండపంలో బిజేపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా శ్రీకాకుళం జిల్లా ఇంచార్జ్ మరియు ఎమ్ఎస్ఎమ్ఈ మెంబరు విజయానందరెడ్డి , రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు మార్చి ఏడవ తేదీ నుండి ఏప్రిల్ పద్నాల్గవ తేదీ వరకు ప్రతి మండలంలో దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026 పేరుతో సభను నిర్వహించాలని అన్నారు. ఆయొక్క కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా స్థాయి నాయకులు వచ్చి పార్టీ సిద్ధాంతాలను కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వివరిస్తారని అన్నారు. ప్రతి కార్యకర్త బిజేపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, జిల్లా కార్యదర్శి సోంబాబు,కట్టా పద్మ, రోహిణి, వర్రి లలిత, అశోక్,పావని, రూపాదేవి, నాగేశ్వరరావు, సంతోష్,సోమశేఖర్,సిరసపల్లి సత్యనారాయణ గణపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలుకు తరలిపోతున్న చెరువుమట్టి... స్థానిక నేతల అక్రమ వ్యాపారం



**ఎస్. రాయవరం, మార్చి5, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం వొమ్మవరం గ్రామంలో నిబంధనలుకు విరుద్ధంగా అక్రమంగా చెరువుమట్టిని తవ్వి ఇటుక బట్టీలకు విక్రయి స్తున్నప్పటికి అధికారులు పట్టించుకోవటం లేదంటూ ఆగ్రామస్తులు తెలిపారు. స్థానిక నేతలు నిబంధనలు పాటించకుండా చెరువులోమట్టిని తవ్వి సమీపంలోని ఇటుకబట్టీలుకు విక్రయిస్తున్నారని, గత కొన్నేళ్ళుగా స్థానిక ప్రజాప్రతినిధులు అక్రమత వ్యకాలు జరుపుతున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోలేదని వారు తెలిపారు. పోలం సదునుకోసంఅంటూ అనుమతులు సంపాదించి ఇటుక బట్టీలకు మట్టినివిక్రయిస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులుచర్యలు తీసుకోవాలని ఆగ్రామస్తులు విజ్ఞప్తి చేసారు.

## వైసిపి నాయకుడు దనిశెట్టి బాబురావును పరామర్శించిన ఎంపీ గొల్ల బాబురావు




**పాయకరావుపేట మార్చ్ 5 మనసులో మాట.** వైసిపి నాయకులు ధనిశెట్టి బాబురావు ఇటీవల అనారోగ్యంతో విశాఖపట్నం ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు.ఈ సందర్భంగా ధనిశెట్టి బాబురావును గురువారం ఎంపీ గొల్ల బాబూరావు పరామర్శించారు.ఈ మేరకు బాబురావు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎంపీ గొల్ల బాబురావు తో పాటు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,నక్కపల్లి మండలం పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి శీరం నరసింహ మూర్తి ,మాజీ మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపల్లి శ్రీను ,కొంకిపూడి రామకృష్ణ,పెనుముచ్చు నాగేశ్వరావు తదితరులు దనిశెట్టి బాబురావును పరామర్శించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**గాజువాక( మనసులోమాట ) మార్చి 5..** నియోజకవర్గం 85 వార్డు తలారి వాని పాలెం గ్రామానికి చెందిన లేటు తలారి సోమ నాయుడు గారి భార్య శ్రీమతి కుంచమ్మ కి 5 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ ను గాజువాక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో పంపిణీ చేసిన గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ప్రసాదుల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో 85వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఖరీదసేంద్ర. ప్రధాన కార్యదర్శి విందుల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల్లో సుమారు 2కోట్ల 50 లక్షల రూపాయల విలువచేసే ముఖ్యమంత్రి సహాయం బాధితులకు అందజేశామని అన్నారు. పేద ప్రజల విశాల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వా లక్ష్యము అన్నారు.

## అరకులోయలో ఘనంగా

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**అరకులోయ, మార్చి ఐదు (మనసులో మాట):** అరకు లోయలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అల్లూరి జిల్లా పాడేరు డిఎస్పి అభిషేక్ ఆధ్వర్యంలో స్లాస్ మాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మహిళలందరూపాల్గొన్నారు.మహిళా చట్టాల కోసం మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరిస్తూఅవగాహన కల్పించటం కోసమే స్లాస్ మాప్ ను నిర్వహించారు.కార్యక్రమంలో పాడేరు డిఎస్పి అభిషేక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూమంచిస్థానంలో ఎదగాలని మహిళలు ముఖ్యంగా చట్టాల కోసం అవగాహనచేసుకొంటూ మంచి చెడును తెలుసుకోవాలనిఅలాగే ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దగ్గర వెళ్లే ధైర్యం ఉండాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో అరకు ఎస్సై జి గోపాలరావు కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావుమరియు మహిళ విద్యార్థులు పాల్గొన్నారు.



## అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ను సత్కరించిన మునగపాక నేతలు

**మునగపాక, మార్చి 5, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా నూతనంగా నియమింపబడ్డ బొడ్డేడ ప్రసాద్ ను మునగపాక మండల టిడిపి నేతలు సత్కరించారు. ప్రసాద్ నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ శరవేగంగా బలోపేతం అవుతుందని వైసీపీ నేతలు ఆకాంక్షించారు. మునగపాక నుండే కాకుండా అనకాపల్లి, అచ్యుతాపురం, రాంబిల్లి, మన్యం ప్రాంతం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి బొడ్డేడ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. బొడ్డేడను సత్కరించిన వారిలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, జిల్లా కార్యదర్శి దాసర అప్పారావు యువ నేత మోల్లేటి వినోద్, అర భూపాల్ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, వెంకటాపురం సర్పంచ్ సుందరపు తాతాజీ, ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, మహిళా నేత చీర రమణమ్మ, చీర జోగినాయుడు, నరాల శెట్టిసూర్యనారాయణ పలువురు పాల్గొన్నారు

# గిరిజన బాలిక క్రీడల్లో ప్రతిభ



**పాడేరు, మార్చి 5 ( మనసులో మాట) :** పదవ తరగతి ఆల్ ఇండియా నేషనల్ డఫ్ (ఙమ్ఘట)సబ్ జూనియర్స్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ గా 18ఏళ్ల కేటగిరిలో అల్లూరి సీతారామరాజు జిల్లా మన మన్యం బిడ్డ రాజాన గంగోత్రి పాడేరు మండలం,సేరుబయలు గ్రామం, కిండంగి పంచాయితీ ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని టిడిపి రాష్ట్ర యువజన నాయకులు కొట్ట గుల్లి సుబ్బారావు అన్నారు.ఈనెల మార్చ్21 నుండి 23 తేదీల్లో చండీగర్ పంజాబ్ రాష్ట్రంలో పాల్గొంటుందని తెలిపారు. ఈ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ లో బాలిక విజయం సాధించాలని కోరుతూ శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప స్వామి దేవాలయం నందు పూజలు చేసి బాలికకు ప్రయాణం ఖర్చులు భోజనాలు ఖర్చులు 10,000 రూ..తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు, అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు,, వర్ధన పెన్నయదొర, వర్మ సత్తి, ఆది, దాము, వర్ధన శ్రీను మాస్టర్, ఎస్ఆర్ మొబైల్స్ నాని, ఆలయ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై సమగ్ర శిక్ష ఉద్యోగులు

# చలో విజయవాడ



దేవరాపల్లి, మార్చి 5, (మనసులో మాట) : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 6న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన ఉద్యోగుల సమస్యల సాధనకే చేపట్టిన ఈ కార్యక్రమం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది ఎం. శ్రీను, సి హెచ్.రమేష్, పి స్వాతిప్రియ, ఉపేంద్ర రాజు, సి ఆర్ ఎం టి లు గంగాధర్ రావు, రమణ, మాధవి, సముద్రం (సాగర్) మహేశ్వర రావు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదన్నోతి పై బదిలీ అయిన అధికారికి సత్కారం



**ఎస్. రాయవరం, మార్చి 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తూ, ఎస్. రాయవరం మండల పరిషత్ ఎ ఓగా పదోన్నతి పై బదిలీఅయిన రమేష్ బాబును గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయితీ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఎస్. రాయవరం మండలంలోని ఎస్. రాయవరం తిమ్మాపురం, దార్లపూడి మేజరు పంచాయితీలకు కార్యదర్శిగా పనిచేసిన రమేష్ బాబుకు మండల పరిషత్ ఎఓ గా ప్రమోషన్ రావటంతో స్థానిక ఎంపిడిఓ కార్యాలయానికి బదిలిఆయ్యారు. ఈసందర్భంగా ఎస్. రాయవరం పంచాయితీ కార్యలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోలిశెట్టిగోవిందరావు, సర్పంచ్ భూపతిఅప్పారావు. ఉపసర్పంచ్ కుర్రాకాశీ, టిడిపినాయుకులు సోమిరెడ్డిరాజు, కొణతాలశ్రీనివాసరావు తదితరులు రమేష్ బాబునుఘనంగా సత్కరించారు.



# హెల్త్ బులిటినా..
# డెత్ బులిటినా?!

- వైద్య నిపుణుల సాక్షిగా.. ● రోజుకు ఒకరు మృతి!
- 'కల్తీ పాల' ఘటనలో తొమ్మిదికి చేరిన మృతుల సంఖ్య
- వివిధ ఆసుపత్రులలో 11 మందికి చికిత్స

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించిన 'కల్తీ పాల' ఘటనలో అనురియా బాధితులు (కిడ్నీ సమస్య) రోజుకు ఒకరు చొప్పున మృతిచెందుతున్నారు. గత నెల (ఫిబ్రవరి) 15వ తేదీ మహా శివరాత్రి రోజున పాలను సేవించిన నగరంలోని చౌడేశ్వర్ నగర్, లాలా చెరువు ప్రాంతాలకు చెందిన 20 మంది తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. మర్నాడు అంటే ఫిబ్రవరి 16న నగరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులలో చేరారు. వీరందరికీ కిడ్నీలు పనిచేయకపోవటంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ముగ్గురు నలుగురు డయాలసిస్, మిగిలిన వారంతా వెంట్రిలేటర్, డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. మొదట్లో ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు మొదట్లో ఆయా ఆసుపత్రులకు వచ్చి రోగుల పరిస్థితిని గూర్చి వైద్యులను అడిగి తెలుసుకోవటం, చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పడం చేశారు. మృతిచెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షలు పరిహారం అందజేశారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేయటం తప్పిస్తే..స్వయంగా వచ్చి పరామర్శించలేదు. ఇది బాధితుల్లోను, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర మనస్తాపాన్ని కల్గించింది. కల్తీ పాల ఘటనకు బాధ్యుడైన గణేష్ ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపర్చారు. అతనికి 14 రోజులు రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతను స్థానిక కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నాడు.

**వైద్య నిపుణుల సాక్షిగా.. పెరుగుతున్న మృతుల సంఖ్య..**

రాష్ట్ర ప్రభుత్వం అనురియా బాధితులకు సరైన వైద్యం అందించేందుకు హైదరాబాదు నుంచి నలుగురు వైద్య నిపుణులతో కూడిన బృందాన్ని రాజమహేంద్రవరం పంపింది. అలాగే ముంబాయి నుంచి యాంటీ డోస్ రప్పించారు. కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల ఒక్క బాధితుడు కూడా ఎక్కడా కోలుకుంటున్న పరిస్థితులు కనిపించడం లేదు. గత నెల ఫిబ్రవరి 22న ఒకరు, 23వ తేదీన ముగ్గురు, 24న ఒకరు వెరసి అయిదుగురు మృతిచెందారు. వైద్య నిపుణుల బృందం వచ్చిన తరువాత మార్చి 2, 3, 4, 5 తేదీలలో వరుసగా నలుగురు మృతిచెందారు. మొత్తం 9 మంది మృతిచెందారు. అంటే చికిత్స పొందుతున్న 20 మందిలో తొమ్మిది మంది మరణించగా ఇక 11 మంది నగరంలోని నాలుగు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. వీరిలో వెంటిలేటర్ పై ఉంటూ డయాలసిస్ చేయించుకుంటున్న వారు 8మంది, మరో ముగ్గురు డయాలసిస్ పై ఉన్నారు. స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో 4గురు, రెయిన్‌బో ముగ్గురు, డెల్టా ఆసుపత్రిలో ముగ్గురు, రవి చైతన్య ఆసుపత్రిలో ఒకరు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

**తొమ్మిదికి చేరిన మృతుల సంఖ్య..**

గురువారం స్థానిక చౌడేశ్వర్ నగర్ కు చెందిన జీ వెంకటలక్ష్మి (69) కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గురువారం విడుదల చేసిన హెల్త్ బులిటిన్ లో వెల్లడించారు. గత నాలుగు రోజుల్లో రోజుకు ఒకరు చొప్పున మృతిచెందారు. ఇప్పటి వరకూ కృష్ణవేణి (76), టీ రమణి (58), రాధాకృష్ణమూర్తి (74), శేషగిరిరావు (72), బీ మనోహర్ (6), కే సత్యనారాయణ (76), జీ సూర్యారావు (81), ఆర్ సూర్యకుమారి (62), జీ వెంకటలక్ష్మి (69) మృతిచెందారు.

**చికిత్స పొందుతున్న వారిలో..**

స్థానిక కిమ్స్, రెయిన్‌బో, డెల్టా, రవి చైతన్య ఆసుపత్రులలో ప్రస్తుతం 11 మంది చికిత్స పొందుతున్నారు. రెడ్డి అనంతలక్ష్మి (55), ఎన్ కొండబాబు (64), బీ అనంతలక్ష్మి (72), మల్లారెడ్డి రుహన్యా రుద్ర తార్వి (5 నెలలు), కడలి కృష్ణారావు (73), జైకృత్ రాజ్ (2.9), డీ రిత్విక్ (1.9), పిచ్చుక నాగేశ్వరరావు (72), జీ వెంకటేశ్వరరావు (76), బండారు వీరలక్ష్మి (60), సేనాపతి రామలక్ష్మి (73) చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురు తప్ప మిగిలిన అందరూ వెంటిలేటర్, డయాలసిస్ పొందుతున్నారు.

**హెల్త్ బులిటినా?..డెత్ బులిటినా?!..**

అనురియా బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా వైద్య శాఖ ప్రతి రోజు రెండు మూడు హెల్త్ బులిటిన్స్ విడుదల చేస్తోంది. గత నాలుగు రోజులుగా విడుదక చేస్తున్న హెల్త్ బులిటిన్స్ చూస్తే రోజుకు ఒకరు మృతిచెందిన వివరాలు కనిపిస్తాయి. దీంతో బాధిత కుటుంబ సభ్యులు హెల్త్ బులిటిన్ అంటే భయపడుతున్నారు. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ సమయంలో ఏ విషాద వార్త వినాల్సి వస్తుందో అనే కలవరపాటు బాధిత కుటుంబ సభ్యుల్లో కనిపిస్తోంది. అది హెల్త్ బులిటిన్ లా లేదని, డెత్ బులిటిన్ లా (చావు కబురు తెలిపేదిగా) అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాదు నుంచి నాలుగురు వైద్య నిపుణులతో కూడిన వైద్య బృందం వచ్చినా, ముంబాయి నుంచి యాంటీ డోస్ తెప్పించినా..చికిత్స పొందుతున్న అనురియా బాధితుల ఆరోగ్య విషయంలో ఎటువంటి సత్ఫలితాలు కనిపించడం లేదు. రోగులు మాత్రం రోజుకు ఒకరు చొప్పున మరణిస్తున్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి అయినా మెరుగుపర్చడానికి ప్రత్యేక వైద్య బృందం, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు ఎటువంటి శ్రద్ధ తీసుకుంటారో అనేది అనుమానమే. రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు, సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. నిజంగా రోగులకు నాణ్యమైన వైద్యం అందుతోందా..లేక శంకర్ దాదా ఎంబీబీఎస్ చిత్రంలో మాదిరిగా వైద్యం అందిస్తున్నారా అనే అనుమానాన్ని నగరంలో పలువురు వ్యక్తం చేస్తున్నారు. వరుసగా గత నాలుగు రోజుల నుంచి రోజుకు ఒకరు మృతిచెందినట్టు హెల్త్ బులిటిన్ విడుదల చేస్తున్న నేపథ్యంలో ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చినట్టుగా ఉంది.



## ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్రలో నరసరావుపేట ఈశ్వర్ కాలేజ్ విద్యార్థులు

### విద్యార్థులతో కలిసి ఫోటో దిగిన హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు

**పల్నాడు, మార్చి 5,(మనసులో మాట):** చట్టసభల పనితీరు,ప్రజాస్వామ్య విలువల పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం పలువురు విద్యార్థులు శాసనసభను సందర్శించారు. చిన్న వయసులోనే అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం లభించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు నరసరావుపేటకు చెందిన ఈశ్వర్ కాలేజ్ విద్యార్థులను అసెంబ్లీకి తీసుకువచ్చి వారికి శాసనసభ కార్యకలాపాలను పరిచయం చేశారు. సభా నిర్వహణ, ప్రజాస్వామ్యంలో శాసనసభ ప్రాధాన్యత పై ఎమ్మెల్యే డా..చదలవాడ విద్యార్థులకు వివరించారు. అలాగే ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విద్యార్థులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడి,వారితో కలిసి ఫోటోలు దిగారు. విద్యార్థులు ఈ అనుభవాన్ని ఎంతో ఆనందంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఈశ్వర్ కాలేజ్ చైర్మన్ మస్తాన్ షరీఫ్, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు వికాస జాబ్ మేళా

### - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** 'వికాస' ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని వికాస కార్యాలయం (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఆమె కోరారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ ఉత్తీర్ణులై 35 ఏళ్ల లోపు వయస్సు గల అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేలు నుండి రూ.20 వేలు వరకు వేతనం అందించ బడుతుందని, అదనంగా ఇన్సెంటివ్ కూడా లభిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులతో శనివారం ఉదయం 9 గంటలకు బొమ్మూరు కలెక్టర్ కార్యాలయం పరిసరాల్లో ఉన్న వికాస కార్యాలయంలో హాజరు కావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే లచ్చారావు తెలియజేశారు.

## మంత్రి కందుల దుర్గేష్ చొరవతో..
## సమిశ్రగూడెం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి
# రూ. 1.25 కోట్ల నిధులు మంజూరు

- గోదావరి పుష్కరాలు - 2027 నేపథ్యంలో పరిపాలన అనుమతులు జారీ చేసిన దేవదాయ శాఖ

-పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి దుర్గేష్ ఆదేశం



నిడదవోలు (తూర్పు గోదావరి ప్రతినిధి) **మనసులో మాట, మార్చి 5:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో నిడదవోలు నియోజకవర్ నిడదవోలు రూరల్ మండలంలోని సమిశ్రగూడెం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి మార్గం సుగమమైంది. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఉమ్మడి ప్రయోజన నిధి (కామన్ గుడ్స్ ఫండ్) క్రింద ఈ దేవాలయ పునర్నిర్మాణం కోసం రూ. 1.25 కోట్ల నిధులను మంజూరు చేస్తూ దేవదాయ శాఖ పరిపాలన అనుమతులు జారీ చేసింది.

**పుష్కర యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు..**

రాబోయే గోదావరి పుష్కరాల సమయంలో దేశ వ్యాప్తంగా భక్తులు రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల్లోని పవిత్ర గోదావరి తీరానికి తరలివచ్చే అవకాశం ఉంది. భక్తులు స్నానం ఆచరించిన అనంతరం నదీ తీరంలోని పురాతన దేవాలయాలను దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దేవాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవదాయ శాఖ ప్రత్యేక సర్వే నిర్వహించింది. ఈ సర్వే నివేదికల ఆధారంగా, అత్యంత ప్రాధాన్యత కలిగిన సమిశ్రగూడెం ఆలయ పునరుద్ధరణ, ఫేస్‌లిఫ్ట్ పనుల కోసం మంత్రి కందుల దుర్గేష్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి త్వరితగతిన నిధులు మంజూరు చేయించారు.

**సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశం..**

నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు మంత్రి దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. "పుష్కరాల నాటికి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచేలా ఆలయ రూపురేఖలు మార్చడమే మా లక్ష్యం. నిర్మాణ పనులను పుష్కరాల కంటే 4-5 నెలల ముందే పూర్తి చేసేలా అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలి" అని ఆదేశించారు.

## వాకథన్ ర్యాలీ..

- పాల్గొన్న మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు
- మహిళా సాధికారత వారోత్సవాల సందర్భంగా..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం మహిళా పోలీసు స్టేషను ఇన్స్పెక్టర్ కే మంగాదేవి ఆధ్వర్యంలో వాకథన్ ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక పుష్కర్ ఘాట్ నుంచి బయలుదేరి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, గోకవరం బస్టాండు మీదుగా దేవి చౌక్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కే మంగాదేవి మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. అదే విధంగా కష్టపడి చదివి ప్రయోజకులు ఆయనప్పుడే సమాజంలో మహిళలకు ఆర్థిక స్వలంభనంతో గౌరవ మర్యాదలు దక్కుతాయన్నారు. మహిళల రక్షణకవచం "శక్తి" యాప్ అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి యాప్ ప్రతి మహిళ తప్పక డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శక్తి బృందాలచే జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, రైల్వే స్టేషన్స్, పార్కులు, కళాశాలలు, దుకాణాలు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇది ప్రభుత్వ హత్యలే!

- ప్రభుత్వం వైఫల్యం వల్లే కల్తీ పాలు త్రాగి 9 మంది మృతి
- కల్తీ పాలు త్రాగి మృతి చెందిన బాధితులకు రూ.20 లక్షలు చెల్లించాలి
- సంఘటన జరిగి 15 రోజులైనా పాలలో కల్తీ ఎలా జరిగిందనేది బయట పెట్టని ప్రభుత్వం
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్






**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** ప్రభుత్వం వైఫల్యం వల్లే 'కల్తీ పాలు' సంఘటన చోటుచేసుకుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. కల్తీ పాలు తాగి 9 మంది మృతి చెందిన సంఘటనపై గురువారం స్థానిక రామాలయం సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి మానవహారం గా ఏర్పడి పాల కల్తీ ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వైఫల్యం వల్ల 15 రోజులు గడిచినప్పటికీ..ఒక్కరి ఆరోగ్యం మెరుగుపడలేదని.. రోజుకు ఒక మృతదేహాన్ని హాస్పిటల్ నుంచి బయటకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. రాష్ట్రంలో సంచలనమైన 'కల్తీ పాలు' ఘటనలో 9 మంది మృతి చెందినప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల కేంద్రాలను ఎందుకు తనిఖీలు చేయటం లేదని ప్రశ్నించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం చీకటి వ్యవహారం నడుపుతోందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సంఘటన ఎలా జరిగింది?, ఎవరి ప్రమేయం ఉందో ?.. వాస్తవాలు బయట పెట్టాలని భరత్ డిమాండు చేశారు. వేట్లపాలెంలో మృతిచెందిన బాధితులకు రూ. 20 లక్షల ప్రకటించిన ప్రభుత్వం, రాజమండ్రిలో 'కల్తీ పాలు' సేవించి మృతిచెందిన బాధితులకు రూ.10 లక్షల ప్రకటించడమేమిటని ప్రశ్నించారు. అక్కడా ప్రాణమే, ఇక్కడా ప్రాణమే కదా అని నిలదీశారు. ప్రస్తుతం ఆసుపత్రులలో 11 మంది చికిత్స పొందుతున్నారని, వారికి ఏ విధమైన వైద్య సౌకర్యం కల్పిస్తున్నారో ప్రకటించాలని డిమాండు చేశారు. ఎథిలిన్ గ్లైకాల్ కలిస్తే యాంటీ డోస్ తెప్పించామని అన్నారని, ఎంత మందికి ఇచ్చారో వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కల్తీ పాలు సంఘటనకు సంబంధించి వివరాలు గోప్యంగా ఉంచుతున్నారంటే అర్థం ఏమిటని ప్రశ్నించారు. అలాగే చిన్న పాల వ్యాపారులను ప్రోత్సహించి భద్రతా నియమాలను పాటించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇంచార్జ్ లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 6 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు
## జనాభా గణన ప్రక్రియపై శిక్షణ

### - కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 5..** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన ప్రక్రియ కు సంబంధించి జిల్లాస్థాయిలో ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్ లో ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు నిర్వహించే జనాభా గణన శిక్షణ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తమ ల్యాబ్ టాప్ లతో సహా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మొదటిదశ గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## గ్రామీణ అభివృద్ధి కి నూతన సంకల్పంతో
# ఉపాధి హామీ పథకం

- నీటి యాజమాన్య సంస్థ గోడపత్రికను విడుదల చేసిన
- జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పంతో, ఉపాధికి కొత్త హామీ ఇస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వికసిత్ భారత్ జి రామ్ జి పథకం పై సమాచారంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రచురించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం కలెక్టరేట్ కోర్టుక హాలులో ఆవిష్కరించారు. విబి జి రామ్ జి పథకం ద్వారా కల్పిస్తున్న 125 రోజుల ఉపాధి హామీ, నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు, సమయానికి కూలీ చెల్లింపు, ఆలస్య చెల్లింపులకు పరిహారం, గ్రామ సభల ద్వారా వికసిత గ్రామ పంచాయితీ ప్రణాళికల అంశాలతో ఈ గోడపత్రికను ప్రచురించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి పి.వెంకటలక్ష్మి, సిపిఓ పి.త్రినాద్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ ఎన్.శ్రీధర్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ముఖ్యమంత్రి సమీక్షల దిశా నిర్దేశం

**- జిల్లా పరిపాలన విషయంలో జిల్లా యంత్రాంగంపై మరింత బాధ్యత**

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జిల్లాల పని తీరుపై ప్రత్యక్ష పర్యవేక్షణ, సమగ్ర సమీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పరిపాలన యంత్రాంగం ఒక టీం గా మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం పెంచే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలకు అందించే పౌర సేవలు, సేవల నాణ్యత, సంక్షేమ పథకాల అమలు, ఫిర్యాదుల పరిష్కారం, చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఫలితాల ఆధారిత ప్రమాణాలపై క్రమం తప్పకుండా విశ్లేషణ జరుగుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. పౌర సేవలు విషయంలో పాలన పనితీరు అంచనాను ప్రజా పనితీరు ప్రమాణాలు (పీపీపీ), ముఖ్య పనితీరు సూచికలు (కేపీఐలు), ఇతర మూల్యాంకన ఆధారాల ప్రకారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రతి శాఖ తన పరిధిలో విధుల నిర్వహణను ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) ప్రకారం అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సేవల సామర్థ్యం, ముఖ్య పథకాల అమలు పురోగతి, ప్రజా అభిప్రాయం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ఫలితాల ప్రమాణాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. జిల్లా అవసరాలు, ప్రజల ఆకాంక్షల ఆధారంగా అదనపు ప్రాధాన్యత అంశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రణాళిక మండలి మంత్రి అధ్యక్షతన, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, పార్లమెంట్ సభ్యునితో సంప్రదింపుల సమావేశం నిర్వహించి జిల్లా ప్రాధాన్యతలను ఖరారు చేయాలని ఆమె వివరించారు. ప్రణాళిక శాఖ అందించిన అంశాలను సమీక్షించి, సంబంధిత శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో చర్చించి విధాన పరమైన అంశాలు, అమలు సవాళ్లు, పెండింగ్ అనుమతులు, అంతరశాఖ సమన్వయం వంటి విషయాలను పరిశీలించాలని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో ప్రాధాన్యత అంశాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని, అందులో మూడు ఆర్థిక ప్రాధాన్యతలు మూడు ఆర్థికేతర ప్రాధాన్యతలు ఉండాలనన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగించే తక్షణ ఫలితాల కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలని, అంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనం (20:80 నిష్పత్తి ) అందే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. అలాగే జిల్లా స్థాయిలో స్వీయ అంచనా నిర్వహించి, అందులో భాగంగా తొలుత 75 శాతం పైగా ప్రజా అభిప్రాయం ఉన్న పది కార్యక్రమాలను గుర్తించి, వాటిని 80 శాతం పైగా సానుకూల అభిప్రాయానికి తీసుకెళ్లే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. 75 శాతం కంటే తక్కువ అభిప్రాయం ఉన్న కార్యక్రమాలపై సరిదిద్దు చర్యలు తీసుకొని పనితీరును మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. అన్ని శాఖలు నిర్దేశించిన ప్రామాణిక నమూనా ప్రకారం ఖచ్చితమైన, నవీకరించబడిన, ధృవీకరించబడిన సమాచారాన్ని సమర్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లాల మధ్య సరితూగే విధంగా ఏకరీతి ప్రమాణాలు పాటించడం ద్వారా పారదర్శకత, సమర్థత, ఫలితాల ఆధారిత పరిపాలన సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

# 10న నన్నయలో ప్లేస్మెంట్ డ్రైవ్

**రాజమహే.ద్రవరం (మనసులో మాట), మార్చి 5:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎన్ జీఎస్, శ్యాం సొల్యూషన్స్ ఎస్డీవీవీఎల్, ఫ్లైస్ కంపెనీల ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు యూనివర్సిటీ సెమినార్ హాల్లో క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్నట్టు విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. బీటెక్, బీఈ, ఏదైనా డిగ్రీ చదివిన అభ్యర్థులకు వివిధ పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 2.8 లక్షల నుంచి 8 లక్షల వరకు వేతనం, కేటగిరీలు వారీగా ఇంక్రిమెంట్లు, అలెన్సులు ఉంటాయన్నారు. ఎంపికైన వారికి వసతి సదుపాయం కల్పిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9347 153 270 నెంబర్ లో సంప్రదించాలని వీసీ తెలిపారు.

# 'మానవత్వమే మతము మానవత్వమే ఈశ్వరత్వము'

**- తుని సర్వమత సమ్మేళనంలో పిఠాపురం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా**



**తుని (మనసులో మాట), మార్చి 5:** ప్రేమ, శాంతి, తృప్తి ద్వారా మానవత్వమే ఈశ్వరత్వమని గ్రహించవచ్చు అని, దానిని త్రయీ సాధన ద్వారా అనుభవంలో గ్రహించాలని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అనుగ్రహ భాషణ చేశారు. తుని పట్టణంలో శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం చతుర్థ పీఠాధిపతి కహెనేషా వలీ దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్వమత సమ్మేళన సదస్సుకు పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అధ్యక్షత వహించగా, హిందూ మత ప్రతినిధి డాక్టర్ శ్రీపాద సీతామహాలక్ష్మి సత్యవతి పేరమాంబ, ఇస్లాం మత ప్రతినిధిగా షేక్ అహ్మద్ జానీ, క్రైస్తవ మత ప్రతినిధిగా ఎస్ బాల శౌరి, బౌద్ధ మత ప్రతినిధిగా మహోదయ ఎన్ పెద్దిరాజు, పీస్ ఫౌండేషన్ విజయవాడ అహ్మద్ పాషా.. మత సమరస్య సదస్సులో పాల్గొని ప్రసంగించారు. అనంతరం సంఘీభావంతో చేతులు కలిపి దేశ సమగ్రత, విశ్వ మానవ శాంతి కోసం పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అనుగ్రహ భాషణం చేస్తూ 250 సంవత్సరాల క్రితం చతుర్థ పీఠాధిపతి కహెనేషా వలీ ఈ దర్గా ప్రాంగణంలో ఉండి, భిన్నత్వంలో ఏకత్వం తెలియజేసేఅర్ష సూఫీ తత్త్వం ప్రబోధించుటయే కాక, కల్కి భాగవతం అనే గ్రంథం దరువు కీర్తనల రూపంలో రచించారని తెలిపారు. ఆ కీర్తనల రూపంలో ఉన్న తత్వాన్ని అవగాహన చేసుకుంటే ఈశ్వరత్వం మానవత్వ రూపంగా తెలియబడి అదే విశ్వమానవ మతం అనే ఆధ్యాత్మిక భావం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా వివిధ మత ప్రతినిధులను సత్కరించగా, పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అకీషాను తుని కమిటీ సభ్యులు సత్కరించారు. పీఠాధిపతి జ్యోతి ప్రజ్వలన చేసి, మత సామరస్య సదస్సును ఆవిష్కరించారు. ముందుగా పీఠం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాహిత్య, సేవా కార్యక్రమాలు తెలియజేసే ఫొటో ఎగ్జిబిషన్ ఆవిష్కరించి, ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. నోబెల్ ఐటీఐ కరెస్పాండెంట్ గోసుల వీర వెంకట సత్యనారాయణ 2026 నివేదికను తెలియజేశారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పీఠం చరిత్రను వివరించారు. హిందూ, ఇస్లాం, క్రైస్తవ, బౌద్ధ మత ప్రతినిధులు తమ మతాల విశిష్టత, శాంతి, నీతి, సన్మార్గం గురించి సందేశాలు అందించారు. పీస్ ఫౌండేషన్ అధినేత అహ్మద్ పాషా మత సమరస్య సదస్సును అభినందించారు. మిర్జా మజ్హర్ అహ్మద్ రచించిన "వరల్డ్ క్రైసిస్ – పీస్" గ్రంథాన్ని డాక్టర్ ఉమర్ ఆలీషా ఆవిష్కరించి మత ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో భారీగా ప్రజలు పాల్గొని సర్వమత సామరస్య సందేశాన్ని గ్రహించారు.

# వైద్య రంగంలో రాజమండ్రి వైద్యుల ప్రతిభ

**-రాష్ట్రంలోనే తొలి సారిగా అరుదైన శస్త్ర చికిత్స**

**-విజయ భారతి చెస్ట్ ఇన్ స్టిట్యూట్ పల్స్ హాస్పటల్ వైద్య నిపుణుల ఘనత**

**-ఆంధ్రప్రదేశ్‌లో తొలి సారి మెడ్ట్రానిక్ ఎఫ్‌కే వాల్వ్‌తో క్లిష్టమైన టీఏవీఆర్ శస్త్ర చికిత్స విజయవంతం**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** వైద్య రంగంలో రాజమహేంద్రవరం వైద్యుల ప్రతిభ రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగుతోంది. ఏదో ఒక ఘనతతో తమ ప్రత్యేకతను చాటుకుంటూ పలువురు వైద్యులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానిక విజయ భారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్
పల్స్ హాస్పిటల్స్‌లోని కార్డియాలజీ విభాగం వైద్యులు 75 ఏళ్ల వృద్ధ మహిళకు క్లిష్టమైన ట్రాన్స్‌కాథెటర్ ఎఓర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టీఏవీఆర్) శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి అరుదైన శస్త్ర చికిత్సతో మరో ఘనతతో తమ గుర్తింపును పదిలపరుచుకున్నారు. ఈ శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య నిపుణుల బృందాన్ని విజయ భారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్ అధినేత, ప్రముఖ పలమనాలజిస్ట్ డాక్టర్ గూదూరి శ్రీనివాస్, యజమాన్య సీఈవో రాధిక గూదూరి అభినందించారు. ఈ చికిత్సకి సంబంధించిన వివరాలు పలు అంశాలను వైద్య నిపుణులు డాక్టర్ గూదూరి శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరి, డాక్టర్ వంశీకృష్ణంరాజు, డాక్టర్ సాజిత్ కిషన్ గురువారం మీడియాకు వివరించారు.
ఈ శస్త్ర చికిత్సలో మెడ్ట్రానిక్ ట్రాన్స్‌కాథెటర్ వాల్వ్ సిస్టమ్‌కు చెందిన ఎఫ్‌కే వాల్వ్‌ను ఉపయోగించడం ప్రత్యేకత. ఈ ఆధునిక వాల్వ్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన తొలి శస్త్ర చికిత్సగా ఇది గుర్తింపు పొందింది. టీఏవీఆర్ అనేది సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా చేసే ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ విధానం. సాధారణంగా కాలి ఫెమొరల్ ఆర్టరీ ద్వారా కాథెటర్ ప్రవేశపెట్టి, దాని ద్వారా కొత్త వాల్వ్‌ను హృదయంలోని దెబ్బ తిన్న ఎఓర్టిక్ వాల్వ్ స్థానంలో అమర్చుతారు. ఈ విధానం వల్ల నొప్పి తక్కువగా ఉండటం, రక్తస్రావం తగ్గడం, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గడం, అలాగే త్వరగా కోలుకునే అవకాశం ఉండటం.. ముఖ్యంగా వృద్ధులకు ఎంతో ప్రయోజనకరం. ఈ కేసులో రోగికి తీవ్రమైన ఎఓర్టిక్ స్టెనోసిస్‌తో పాటు సంబంధిత భాగంలో గణనీయమైన సంక్లిష్టతలు ఉండటంతో శస్త్ర చికిత్స చాలా క్లిష్టంగా మారింది. అయితే ముందస్తు పరీక్షలు, ఖచ్చితమైన ఇమేజింగ్, వైద్యుల సమన్వయం వల్ల ఈ ప్రక్రియ విజయవంతమైంది. ఈ శస్త్రచికిత్సను ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు డాక్టర్ కొల్లూరి లక్ష్మణ్, డాక్టర్ వంశీ కృష్ణంరాజు కోసూరి, డాక్టర్ సాజిత్ కిషన్ కలిసి నిర్వహించారు. వీరికి కార్డియాక్ అనస్థీషియా నిపుణులు, కాథ్ ల్యాబ్ సిబ్బంది పూర్తి సహకారం అందించారు. శస్త్రచికిత్స అనంతరం అమర్చిన వాల్వ్ సక్రమంగా పనిచేస్తుండగా, రోగిని కొద్ది రోజుల్లోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ విజయవంతమైన శస్త్ర చికిత్స ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ వైద్య విధానాల ప్రభావాన్ని మరోసారి నిరూపించింది.

ఈ విజయంతో పల్స్ హాస్పిటల్స్ మరోసారి అత్యాధునిక హృదయ చికిత్సలు, ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ కార్డియాక్ సేవలను టియర్–2 నగరంలో కూడా సమర్థంగా అందించగల సామర్థ్యాన్ని నిరూపించింది.
రాజమహేంద్రవరం నగరంలో ఉన్న పల్స్ హాస్పిటల్స్ ఒక ప్రముఖ తృతీయ స్థాయి వైద్య కేంద్రంగా పేరుగాంచింది. అత్యాధునిక కాథ్ ల్యాబ్‌తో పాటు సమగ్ర హృదయ చికిత్సా సౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఆసుపత్రిలోని నిపుణులైన కార్డియాలజీ బృందం మెట్రో నగరాల్లో అందించే స్థాయి ఆధునిక హృదయ చికిత్సలను ఇక్కడే అందిస్తోంది. ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని విజయభారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్ అధినేత డాక్టర్ గుదూరి శ్రీనివాస్ అభినందించారు. మెట్రో నగరం కాకపోయినా ఇంత క్లిష్టమైన వైద్య ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు. పల్స్ హాస్పిటల్స్‌లో హృదయ, ఊపిరితిత్తుల చికిత్సలను సమగ్రంగా అందిస్తున్నారు. ఐదుగురు పల్మనాలజిస్టులు, ముగ్గురు కార్డియాలజిస్టులు కలిసి ఒకే చోట రోగులకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పై
# ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలి

**అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**



**ఏలూరు, మార్చి , 5(మనసులో మాట)..** వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజలందరూ వినియోగించుకునేలా విస్తృత అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వాట్సాప్ గవర్నెన్స్, ప్రభుత్వ శాఖలలో అన్ క్లయిమ్డ్ డిపాజిట్లు, అక్షర ఆంధ్ర, కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్, డాకుమెంట్స్ ఆన్లైన్ అప్లోడ్, నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటివద్దకు తీసుకువెళ్లేందుకు ఉద్దేశించిన వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, వాట్సాప్ గవర్నెన్స్ ను గ్రామ స్థాయిలోని ప్రతీ ఇంటివద్దకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో 10 సంవత్సరాలుగా వినియోగంలో లేని బ్యాంకు అకౌంట్లు రద్దు చేసి, సదరు అకౌంట్లలో సొమ్మును కలెక్టరేట్ లోని ప్రభుత్వ ఖాతాకు జమచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా వినియోగంలో లేని బ్యాంకు అకౌంట్ల వివరాలను తెలియజేసి, వాటిలో వినియోగించకుండా నిల్వ ఉన్న నిధులను కలెక్టరేట్ లోని ప్రభుత్వ ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోకో సిటీ ఏర్పాటుకు సంబంధించి పనులు వెంటనే చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలోని డాకుమెంట్స్ ను ఏజెంట్ స్పేస్ నందు అప్లోడ్ చేయాలన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిర్దేశించిన లక్ష్యాల మేర అభ్యాసకులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు.



# వృద్ధులకు పెన్షన్ల పంపిణీ

**వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా..**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** వాకర్స్ యోగ అండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్కేవీటీ డిగ్రీ కళాశాలలోని ఆనంద గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో భాగంగా వృద్ధులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎస్ఎల్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కేఎం లావణ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వీ వెంకటలక్ష్మి, ఆధ్యాత్మికవేత్త కే స్వర్ణశ్రీ, విజయలక్ష్మి, గీతక్క హాజరయ్యారు. క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగాభవాని అతిథులను సభకు పరిచయం చేశారు. తమ తమ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న అతిథులను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్రమం తప్పకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాకర్స్ యోగ లాఫింగ్ క్లబ్ కు తమ వంతు సహకారం అందిస్తామని అతిథులు అన్నారు. ఈ సందర్భంగా 80 మంది వృద్ధులకు రూ. 500ల చొప్పున రూ.40 వేలు అతిథుల చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగాభవాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వృద్ధులకు కేఎల్ సుశీల అల్పాహారం ఏర్పాటు చేయగా డీఎన్ కళావతి, సుశీల పాత దుస్తులను పంపిణీ చేశారు. పీ నాగవేణి అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయగా క్లబ్ సెక్రటరీ బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేరి రత్నం, లంక శ్రీదేవి, ఉప్పులూరి కాశీ విశ్వనాథం, గేసాల బాపూజీ, మావూరి రామకృష్ణ, శీలం రామకృష్ణ, పామర్తి గోపాలరావు పాల్గొన్నారు.

# చెత్తకుప్పల అడ్డాగా రాజీవ్ గృహకల్ప



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 5..** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సంకల్పానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుండగా సామర్లకోట రాజీవ్ గృహకల్ప ప్రాంతం చెత్తకుప్పల అడ్డగా మిగిలిందని ప్రజలు వాపోతున్నారు. స్వచ్ఛ సంకల్పం సంగతి ఎలా ఉన్నా కనీస పారిశుధ్యనికి కూడా దిక్కులేని పరిస్థితి ఏర్పడిందని, ఈ ప్రాంతం దోమలకు కూడా అడ్డాగా మారుతుందని స్థానికులు తెలిపారు. దోమల కారణంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం నెలకొని ఉంది. రాజీవ్ గృహకల్ప ప్రాంగణంలో చిన్నారుల భవిత విద్యా కేంద్రం కూడా నెలకొని ఉంది. అయినప్పటికీ అధికారులు పాలకులు పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టీ పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ ప్రాంతం మురికి కూపంగా మారుతుంది. మున్సిపల్ పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# నిజం నమ్మండి సార్... ఇది హౌసింగ్ కార్యాలయమే



**సామర్లకోట (మనసులో మాట) మార్చ్ 5;** సామర్లకోట మండల పరిషత్ కార్యాలయ రహదారిలో గృహ నిర్మాణ శాఖ ఏ ఈ కార్యాలయం ఉన్నట్లు బోర్డు కనిపిస్తుంది. బోర్డు ప్రకారంగా ఇది హౌసింగ్ కార్యాలయమే. కానీ వాస్తవంగా ఈ కార్యాలయాన్ని ఎప్పుడు తెరుస్తారో, అధికారులు ఎవరో కూడా తెలియని దుస్థితి హౌసింగ్ లబ్ధిదారులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు కూడా తెలియని పరిస్థితి నెలకొంది. హౌసింగ్ ఏఈ దర్శనం కోసం ఈ కార్యాలయానికి వచ్చే లబ్ధిదారులకు ప్రతినిత్యం పడిగాపులు తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నది బహిరంగ రహస్యమే. ప్రతినిత్యం కార్యాలయాన్ని తెరిచి, ఇక్కడ పనిచేసే హౌసింగ్ ఏఈ బయటకు వెళితే మూమెంట్ రిజిస్టర్లో వివరిస్తూ, సమాచారాన్ని నోటీసు బోర్డుపై పెట్టవలసి ఉంది. కనీసం బోర్డుపై ఫోను ద్వారా సంప్రదించేందుకు కూడా అవకాశం లేకపోవడం సదరు అధికారుల చిత్తశుద్ధికి, పనితనానికి నిదర్శనంగా పేర్కొనవచ్చునని ప్రజలు బాహటంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా హౌసింగ్ కార్యాలయం పై జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు, లబ్ధిదారులు కోరుతున్నారు.

# విద్యార్థి దశనుండే అభివృద్ధికి కృషి చేయాలి

**- వినోద్ కుమార్**



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 5;** విద్యార్థి దశ నుండే పొదుపు పట్ల అవగాహన కల్పించుకుంటూ, పారిశ్రామిక అభివృద్ధి వైపు దృష్టి సారించాలని సామర్లకోట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిలేషన్ మేనేజర్ వినోద్ కుమార్ కోరారు. స్థానిక వై ఆర్ ఎల్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. బ్యాంకర్లు అందిస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంకితభావం, క్రమశిక్షణ, మంచి ప్రవర్తన కూడా అలవర్చుకోవాలని వినోద్ కుమార్ వివరించారు. కళాశాల స్థాయి నుండి విద్యార్థులు భవిష్యత్తు పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వై లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ మణి ఈశ్వర్ బ్యాంకు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వ్యవసాయ రంగ డ్రైనేజీల ఆధునికరణ చేయాలి

- ఎమ్మెల్యే



**పెదపూడి (మనసులో మాట) మార్చే 5;** వ్యవసాయ రంగంలో అత్యంత ప్రధానమైన డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో కోరారు. గురువారం స్పీకర్ రఘురామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రధానంగా పెదపూడి మండలంలో బిక్కవోలు డ్రైనేజీ, పశ్చిమ ఏలేరు డ్రైనేజీ కారణంగా ప్రతి ఏటా ఏర్పడుతున్న పంట నష్టాలు, అతివృష్టి అనావృష్టి పరిస్థితులపై రామకృష్ణారెడ్డి అసెంబ్లీ సాక్షిగా వివరించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రధానమైన డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ ప్రాజెక్టు చేపట్టడం ద్వారా మరింత ఉత్పత్తి, అభివృద్ధి సాధ్యపడుతుందని రామకృష్ణారెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి డ్రైనేజీ వ్యవస్థ పై స్పందిస్తూ సత్వర చర్యలు చేపట్టాలని రామకృష్ణారెడ్డి కోరారు. అసెంబ్లీ సమావేశాలను పురస్కరించుకుని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రతినిత్యం ప్రజా సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకురావడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది

# సస్య రక్షణ చర్యలతో జీడిమామిడిలో మంచి ఫలితాలు



పెద్దాపురం (మనసులో మాట) మార్చి 5; సమగ్ర సస్యరక్షణ విధానాలు, మంచి యాజమాన్య పద్ధతులను అవలంబించుట ద్వారా జీడి మామిడి తోటల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని పెద్దాపురం ఉద్యానవన శాఖ అధికారిని శైలజ వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా జీడి మామిడి తోటలో ప్రధానంగా టీ దోమ, కాండం తొలిచూపురుగు, బూడిద తెగులు, పేను బంక లేదా తేనె బంక అనే వ్యాధులు సంభవించడంతో దిగుబడులు తగ్గిపోతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులంతా ఉద్యానవన శాఖ సేవలను, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించడం ద్వారా జీడి మామిడి తోటల్లో వచ్చే తెగుళ్ల నుండి రక్షణ పొందుతూ మంచి ఫలితాలు పొందే అవకాశం ఉందని శైలజ వివరించారు. జీడి మామిడిలో టీ దోమ నివారణకు క్లోరిఫైరీఫాస్ లేదా డైమిథోయేట్ మందును లీటర్ నీటికి రెండు మిల్లీమీటర్లు చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. బూడిద తెగులు నివారణకు మూడు గ్రాముల సల్ఫర్ లేదా 1.5 గ్రాముల ట్రై డే మోర్ఫ్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయుట ద్వారా తెగుళ్లను నివారించవచ్చును అన్నారు. రైతులు ముందుగా జీడి మామిడి తోటలు సమగ్రంగా పరిశీలించి, ఆయా పరిస్థితుల నుండి తోటలను రక్షించుకుంటూ, మంచి దిగుబడులు కోసం ఉద్యానవన శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శైలజ కోరారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

# స్నేహ స్వభావి.. కల్మషం లేని వ్యక్తి రాంబాబు

- ఆప్యాయంగా పలకరించే మనసున్న మనస్తత్వం ఆయన సొంతం
- మిత్ర బృందం ఆధ్వర్యంలో మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్ & కన్వీనర్ రాంబాబు పుట్టినరోజు వేడుకలు



**భీమవరం :** స్నేహ స్వభావి.. అందరివాడు .. కల్మషం లేని వ్యక్తి రాంబాబు అని ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ తొత్తర శ్రీనివాస్ అన్నారు. శ్రీ చాగంటి వారి శిష్యులు,దర్శకులు కే రాఘవేంద్రరావు ప్రియ శిష్యులు, నటులు శోభన్ బాబు వీరాభిమాని, ఫ్రెండ్స్ ఫరెవర్ సలహాదారులు, మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్ & కన్వీనర్ బొండా రాంబాబు అని కో. కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ పి. ర్. ఓ. భట్టిప్రోలు శ్రీనివాసరావు, బంగారు రాము, పులవర్తి రామకృష్ణ అన్నారు. పుట్టినరోజు వేడుకలను తాడిమళ్ళ వారి కాంప్లెక్స్ లో మిత్రుల మధ్య నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అందరితో సొంత మనిషిలా కలిసి ఆప్యాయంగా పలకరించే మనసున్న మనస్తత్వం ఉన్న వ్యక్తి రాంబాబు, ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. భీమవరం డిఎన్నార్ విద్యాసంస్థల మాజీ కోశాధికారి, భీమవరం డి ఎన్ ఆర్ అలుమ్ని కార్యదర్శి, లియో క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ జిల్లా ప్రెసిడెంట్, చైతన్య భారతి కోశాధికారి, డిఎన్నార్ లా కళాశాల సభ్యులు, శోభన్ బాబు సేవాసమితి సభ్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్, కన్వీనర్ గా రాంబాబు అనేక పదవులను చేపట్టారని అన్నారు. ముందుగా వారికి అమంచి కృష్ణ మోహన్ ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియ జేసి సత్కరించారు. వెస్ట్ బెర్రీ డైరెక్టర్ నడింపల్లి మహేష్, కారుమూరి సత్యనారాయణ, బొండా హనుమంతరావు, కనగర్ల రామకృష్ణ,కారుమూరి బదరి కురిశెట్టి సతీష్, మానేపల్లి రవి చిన్నారావు,లయన్స్ క్లబ్ సభ్యులు,మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు వాకర్స్ సభ్యులు, రాంబాబు బాల్య స్నేహితులు కార్యక్రమం లో పాలుగొన్నారు

# రంజాన్ సందర్భంగా పేదలకు రేషన్ కిట్స్

## రేషన్ కిట్స్ అందజేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇస్లామిక్ ట్రస్ట్, భీమవరం



భీమవరం, మార్చ్ 5 : పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని భీమవరం లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇస్లామిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలు, వితంతు మహిళలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ రోజు క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ హాల్ లో రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 25 మంది పేదలు మరియు వితంతు మహిళలకు సుమారు రూ.30,000 విలువైన రేషన్ కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ జనరల్ సెక్రటరీ ముహమ్మద్ సిద్దీఖ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇస్లాం ధర్మం సమాజంలో పేదలను ఆదుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, సేవాభావంతో ముందుకు రావడం వంటి మహత్తర విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రమజాన్ మాసం అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా దానం, దయ, సహకారం మరియు పరస్పర సహాయ సహకారాల నెల అని ఆయన వివరించారు. పేదలు, అనాథలు, విధవలు, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి మనిషి యొక్క సామాజిక బాధ్యత అని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను ఆదుకోవడం ద్వారా నిజమైన మానవత్వాన్ని ప్రదర్శించవచ్చని ఆయన అన్నారు. అదేవిధంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇస్లామిక్ ట్రస్ట్ గత కొన్నేళ్లుగా భీమవరం మరియు పరిసర ప్రాంతాల్లో పేదలకు రేషన్ కిట్లు పంపిణీ చేయడం, విద్యార్థులకు సహాయం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో సహాయక కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి తోడ్పడుతోందని వివరించారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

తదుపరి కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ వాహెద్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ బాజీ మరియు ట్రస్ట్ సభ్యులు కలిసి ప్రతి కిట్ విలువ రూ.1100/- ఉన్న రేషన్ కిట్లను ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు ఎం.ఎం. పాషా, అలాగే ట్రస్ట్ సహాయకులు షేక్ ముజాహిద్, ఎం.డి. సాదిక్, షేక్ ఫరీద్, ఎం.డి. రఫీ, ఎం.డి. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సహాయసహకారాలు, సోదరభావం మరియు మానవత్వాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.

# నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- జిల్లా విద్యాశాఖాధికారి



**రాజోలు మార్చి 05 మనసులోమాట:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలన్నీ నూరు శాతం లక్ష్యంగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత, బాలుర మరియు శివకోటి ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి పి. నాగేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి చదువుతున్న విద్యార్థులలో ఎవరైనా రైసింగ్ స్టార్ కంటే తక్కువ స్థాయిలో ఉన్నట్లు గమనిస్తే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని కూడా రైసింగ్ స్టార్ లో ఉంచాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం గా కాకుండా అత్యున్నత మార్కులు విద్యార్థులు సాధించేలా కృషి చేయాలని సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యత మెరుగ్గా ఉండాలని ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. పదవ తరగతి హాల్ టికెట్స్ ఈరోజు విడుదలయ్యాయని ప్రతి విద్యార్థికి వాటిని డౌన్లోడ్ చేసి అందజేయాలని, ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలకు ఎ శ జ ం ు యి ్య ల ా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతి పాఠశాల ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ తనిఖీలో మండల విద్యాశాఖాధికారి నల్లి మనోహరం, ప్రధానోపాధ్యాయులు నయినాల శ్రీనివాస్, ఎం. సుహాసిని, కె. సరస్వతి తదితరులు పాల్గున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలలో సిపిఎం



**తణుకు రూరల్ మార్చి 5 :** ప్రజల కోసం ప్రజల్లో సిపిఎం నడుస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి జేఎన్వి గోపాలం అన్నారు. ఎనిమిదవ రోజు ప్రజా చైతన్య యాత్ర దువ్వ గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వీధి వీధినా తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇల్లు ఇళ్ల స్థలాలు సమస్యలపై మహిళలు వినతి పత్రాలు అంద చేశారు. ఈ సందర్భంగా గోపాలం మాట్లాడుతూ ఓట్లు వేయించుకున్న పాలకులు జనం సమస్యలు పక్కన పెట్టారని లడ్డూల చుట్టూ వారు తిరుగుతున్నారని సిపిఎం జనం బాట పట్టిందని అన్నారు. ఇల్లు ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడానికి పాలకులకు ఎన్ని సంవత్సరాలు కావాలో చెప్పడం లేదని అన్నారు. గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇస్తామని వాగ్దానం చేశారని అన్నారు. వాగ్దానాలు సంవత్సరాలు గడుస్తున్న నెరవేర్చకపోవడం దారుణమని అన్నారు. సిపిఎం ప్రభుత్వాన్ని పాలకులను కదిలించేందుకే పాదయాత్ర చేపట్టిందని అన్నారు. అంగన్వాడి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అంగనవాడిలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఎవరూ అంగీకరించరని గోపాలం ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం సమస్యలపై ఉద్యమాలు చేసే వారికి అండగా ఉంటుందని అన్నారు. ప్రజలు కలిసి వస్తే,కదిలి వస్తే సమస్యలు పరిష్కరించే వరకు ప్రజల పక్షాన సిపిఎం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బల్ల చిన్న వీరభద్రం, దువ్వ గ్రామ నాయకులు,బండారు వెంకటేశ్వర్లు, దొంగల నాగేశ్వరరావు, పిండి సుబ్బారావు, తూము శ్రీను,ఎస్ వెంకటేశ్వరరావు అజయ్ కుమారి, పూర్ణ, ఇంజేటి శ్రీనివాస్, కే క్రాంతి బాబు, మామిడి రామాంజనేయులు కానేటి బాలరాజు , ఎం ఆంజనేయులు బాతిరెడ్డి జార్జి, ఎం వైకుంఠరావు, కరెడ్ల రామకృష్ణ, పిల్లి ప్రసాదు, భూపతి సత్యనారాయణ, వెంకటరత్నం, రాము తదితరులు పాల్గొన్నారు.

# ధాతల ఆశయాలు కొనసాగించేందుకు కృషి..

**కాకినాడ (మనసులో మాట )మార్చి 5..** దాతల ఆశయాలు కొనసాగించేందుకు కృషి చేస్తామని బంగారు చిన శోభనాద్రి సత్రంబోర్డు కమిటీ చైర్మన్ ఆట్ల సత్యనారాయణ, కార్య నిర్వహణాధికారి సీ హెచ్ వి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పెద్ద మార్కెట్ సమీపంలోని బోర్డు కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన సత్రం 102వ వార్షికోత్సవం పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 1000 మంది కి భారీ అన్నదానం, 300 మంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు వాసంశెట్టి వరలక్ష్మి, విశాలాక్షి, బి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# పరిశుభ్రం చేసిన ప్రాంతాల్లో తిరిగి చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

- కాకినాడ నగర కమీషనర్ ఎన్. వి. వి. సత్యనారాయణ

**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** పరిశుభ్రం చేసిన ప్రాంతాలలో తిరిగి చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం ఉదయం కాకినాడ సామర్లకోట రోడ్ లోని పరిశుభ్రం చేసిన ప్రాంతాలను కమిషనర్ సత్యనారాయణ పరిశీలించారు. అక్కడ కొబ్బరి బొండాలు వేసి ఉండడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ శ్యాన్మోహన్ సగిలి ఆదేశాలు మేరకు ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజు కార్మికులు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అలా పరిశుభ్రం చేసిన ప్రాంతాల్లో తిరిగి ఎవరైనా చెత్త వేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఇక్కడ ఒక వాచ్మెన్ ను నియమించడంతోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్ కేటీ సుధాకర్, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ దళె పృథ్వీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 తేది లోగా ఇంటి పన్నులు ప్రతీ ఒక్కరు చెల్లించాలి..




**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** పన్నులు వసూళ్లు వేగవంతం చేయాలి. కరప మండం వచ్చే ఆర్థిక సంవత్సరం ముగింపు లోపుగా ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేసి ఆన్లైన్ పన్నుల విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కరప మండల అభివృద్ధి అధికారి(ఎంపిడిఓ) జటావల్లభుల శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.కరప మండలం గొడ్డటిపాలెంలో గురువారం పర్యటించి పన్నులు వసూళ్లు పనితీరు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి త్రిపుర శంకర పన్నులు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వసూళ్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఆన్లైన్ లోనే పన్నులు కట్టించుకోవాలని ప్రజలకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుర శంకర పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు పెద్దలు..ఈ నానుడి అనుసరించిన నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరచిన అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ ద్వారా నిరంతరాయంగా 1400 రోజులు పేదలకు భోజనం ఏర్పాటు చేస్తున్నామని ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు సంతోషం వ్యక్తం చేశారు. 1400 రోజులు పూర్తయిన సందర్భంగా పేదలకు అన్ని రకాల వంటకాలతో భారీ అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ చేసే కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరి పెళ్లిరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.నిరంతరం ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టంచేశారు.కార్యక్రమంలో మహిళా ఫౌండేషన్ అధ్యక్షులు పొట్లూరి సత్యవతి మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి మినీ గూడ్స్ ఆటో యూనియన్ వైవి రమణ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు కర్రీ వీరబాబు కాలాడి వెంకటేశు పౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# వేట్లపాలెం ఘటనలో ముద్దాయిలు అరెస్టు - జిల్లా ఎస్పీ



సామర్లకోట (మనసులో మాట) మార్చి 5; సామర్లకోట మండలం వేట్లపాలెం బాణాసంచా పరిశ్రమ ప్రమాద ఘటనలో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గురువారం తెలిపారు. వేట్లపాలెం కి చెందిన అడబాల అర్జునుడు, అడబాల వీరబాబు (నాని )అనే ఇద్దరు ముద్దాయిలను సామర్లకోట రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేసినట్లు ప్రకటించారు. అడబాల అర్జునుడు బాణాసంచా తయారీకి కేవలం 15 కేజీల ముడి సరుకు వినియోగించవలసి ఉండగా, భారీగా సరకుల సిద్ధం చేయడంతో ప్రమాదం ఏర్పడిందన్నారు. అడబాల నాని, అడబాల అర్జున్ కుటుంబ సభ్యులకు చెందిన బ్యాంక్ అకౌంట్లను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 28 మంది మృతి చెందగా, మరో ఇద్దరు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతుందన్నారు

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## సెలూన్ షాపుల కేటాయింపు

# జీఓ అమలు చేయాలి

## మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ కు యానాపు విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** సెలూన్ షాపులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెంబర్ 13ను మున్సిపల్ కార్పొరేషన్ అమలు చేయాలని స్టేట్ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ యానాపు ఏసు కోరారు. ఈ మేరకు ఇంచార్జి కమిషనర్, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వరరావుకి గురువారం ఒక వినతి పత్రం అందజేశారు. చేతి వృత్తిదారులైన నాయీబ్రాహ్మణులకు జీవనోపాధి కల్పించుటకు షాపుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని ఆ జీఓలో స్పష్టంగా పేర్కొన్నారని ఆయన తెలిపారు. సంప్రదాయ వృత్తిని ఆధారంగా చేసుకుని చాలామంది నాయీబ్రాహ్మణులు జీవనం సాగిస్తున్నారని, ముఖ్యంగా నగరంలో అనేక నిరుపేద కుటుంబాలు స్థిరమైన ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యానాపు ఏసు తెలిపారు. అందుచేత నగర పరిధిలో నూతనంగా నిర్మించిన షాపులు గాని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న షాపులు గాని ఉంటే, జీఓ ఎంఎస్ నెం.13 నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేద నాయీ బ్రాహ్మణులకు సెలూన్ షాపుల ఏర్పాటు కోసం కేటాయించాలని యానాపు ఏసు కోరారు.

## కుల, మత విద్వేషంతో మండలి చైర్మన్ పై టిడిపి మంత్రులు, ఎమ్మెల్సీల ప్రవర్తన

- తెన్నేటికిషోర్ అధికారప్రతినిధి



**రాజోలు మార్చి 05 మనసులోమాట:** కుల మత ద్వేషంతో కూటమి మంత్రులు శాసనమండలి సభ్యులు, రాజ్యాంగ బద్ధమైన పదవికి మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజోలులో జరిగిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన మండలి చైర్మన్ కు వరుసుగా అవమానం కలిగే విధంగా కూటమి నాయకులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా మండలి చైర్మన్ అయిన దళిత నేత మోషేన్ రాజును ఆహ్వానించకుండా పలుమార్లు అవమానం చేస్తూ అగౌరపరుస్తున్నారని ఆరోపించారు. కేవలం దళితనేత అనే చులకన భావంతోనే కూటమి నాయకులు ముఖ్యమంత్రి ఆదేశాలతో తరచూ మండలి చైర్మన్ ను అవమాన పరుస్తున్నారని అన్నారు. దళిత నేత చైర్మన్ గా ఉండటం కూటమి నాయకులకు ఇష్టం లేదని, మండలి చైర్మన్ గా ఉన్న వ్యక్తి నేను హిందువుని అని చెప్పుకోవడం బాధ కలిగిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి నాయకులు దళిత వర్గాల నేతలను తక్కువ చేసి చూస్తున్నారని, దీనికి తగిన సమయంలో దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు గుణపాఠం చెప్తారని తెన్నేటి కిషోర్ అన్నారు.

## జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా దివ్యభారతి



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 5..** ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు గండేపల్లి మండలం జాయింట్ యాక్షన్ కమిటీ ని ఎన్నుకున్నారు.స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ నుండి వీఆర్వో స్టేట్ సెక్రటరీ రామకృష్ణ కిషోర్ హాజరయ్యి,నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ చైర్మన్ గా డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్.దివ్యభారతి, కన్వీనర్ గా గణపతి, ట్రెజరర్ గా పి.సుబ్బారావు,సెక్రటరీ గా సిహెచ్.బాపూజీ ని ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా భీమవరం మీడియా క్లబ్ సర్వసభ్య సమావేశం



**భీమవరం, మార్చి 5 :** భీమవరం మీడియా క్లబ్ స్థాపించి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ 32 డెంటల్ మినీ ఫంక్షన్ హాల్ నందు గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఎడిటర్ లు ,ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా 30 మంది వరకు సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగింది.ఇందులో ముఖ్యంగా శాశ్వత సభ్యత్వం, వార్షిక సభ్యత్వం , వార్షిక గౌరవ సభ్యత్వం అనే మూడు రకాల సభ్యత్వాల్ని మీడియా క్లబ్ ప్రవేశపెట్టింది. ఇ సందర్భంగా మీడియా క్లబ్ అధ్యక్షులు నూకెళ్ళ తాతారావు మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో ఈ సంవత్సర కాలం పాటు సభ్యులు తక్కువ అయినా గాని అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ మీడియా క్లబ్ కార్యవర్గ సభ్యుల సహకారంతో భీమవరం మీడియా క్లబ్ కు మంచి పేరు తేవడం జరిగింది. రాబోయే రోజుల్లో అందరు సహకారంతో మరిన్ని ప్రభుత్వ ఫలాలు జర్నలిజంలో కష్టపడి పనిచేసే అందరికీ అందించే దిశగా మా కృషి ఉంటుందని తెలిపారు . సేవ చేసేవారు ఎవరైనా ముందుకొస్తే ఇ ఎలక్షన్ నుండి నేను కూడా తప్పుకుంటానని జర్నలిస్టుల శ్రేయసే ముఖ్యమని అన్నారు అదేవిధంగా ప్రధాన కార్యదర్శి అయినటువంటి కేతా సత్యనారాయణ మాట్లాడుతూ మీడియా క్లబ్ స్థాపించి సంవత్సర కాలం అయిన సందర్భంగా మీడియా మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాబోయే రోజుల్లో మిత్రుల సహకారంతో ముఖ్యంగా మనకి కావలసిన విద్యా, వైద్యం, తర్వాత సొంత ఇంటి కల ( వసతి) దాంతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అందించే విధంగా మీడియా క్లబ్ కృషి చేస్తుందని ప్రతి రెండు సంవత్సరాలకి ఎన్నికల ప్రత్యేక అధికారి సమక్షంలో నిష్పక్షపాతంగా ఎలక్షన్ జరుగుతుందని సేవ చేయాలని ఉద్దేశం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ఎలక్షన్లలో పాల్గొని జర్నలిస్టులకు సేవ చేయాలని కోరారు. మీడియా క్లబ్బులో చేరిన సభ్యులందరికీ వారు పాటించే నియమ నిబంధనలను మహా టీవీ బోడపాటి రంగబాబు వివరించారు. అదేవిధంగా ఎలక్షన్ జరపడానికి ప్రత్యేక అధికారిగా నియమించిన మట్ట చంద్రశేఖర్ బాబు (వంశీ) ఎలక్షన్ నియమావళి గురించి చెబుతూ ఎటువంటి వారు ఇ ఎన్నికల్లో నిలబడాలి ఎంతకాలం ఈ పదవి ఉంటుంది ఈ విధంగా నోటిఫికేషన్ వెలువడుతుందని సీక్రెట్ ఓటింగ్ పద్ధతిలోనే ఈ ఎన్నిక జరుగుతుందని ఎవరు భయపడాల్సిన పనిలేదని ఏదైనా ఎలక్షన్ సంబంధించి వివరాలు కావాలంటే నన్ను సంప్రదించవచ్చని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వచ్చిన సభ్యులు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ముఖ్యంగా ఐ న్యూస్ ఆరేటి శ్రీనివాస్, టీవీ9 శ్రీనివాస్, ఏబీఎన్ వర్మ ,టీవీ 5 బ్రహ్మాజీ, ఈనాడు కండిబోయిన శ్రీనివాస్ , వి సి వి మణికంఠ కుమార్, సాయి గోదావరి కడలి సాయిబాబు, 6టీవీ ఆది, ప్రజాశక్తి నరేష్ , ఆంధ్రప్రభ సూర్య, బి ఆర్ కె న్యూస్ హనుమంతరావు, ఆర్ టి వి కృష్ణ, విశాలాంధ్ర చిన్ని, సివిఆర్ రాజేంద్ర , అరుణ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో మూడెడ్ల శ్రీను, కలియుగం శ్రీనివాసరాజు, గోదావరి తరంగిణి ప్రసన్నకుమార్, విసివి శ్రీనివాసరాజు ,వి సి వి అయ్యప్ప, విసివి మణికంఠ, ఈవేళ బిట్ర శివ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో రూ1.5 లక్షల కోట్లతో నిర్మించనున్న

# దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్

**30వేల మంది యువతకు ఉపాధి.**

**తొలి దశలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మించిన ఉత్పత్తి సామర్థ్యం.**

**ప్రధాని మోదీ సహకారం సీఎం చంద్రబాబు కృషితో ఏపీలో అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు**

**- కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ.**



**భీమవరం, మార్చి 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రూపురేఖలను మార్చే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్' (ఖ్రా) ఏర్పాటుకు సర్వం సిద్ధమైందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. భీమవరంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆర్సెలార్ మిత్తల్ & నిప్పన్ స్టీల్ సంస్థల ఆధ్వర్యంలో ఈ భారీ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. మొత్తం రూ.1.5 లక్షల కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం కానున్న ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుంది అని పేర్కొన్నారు. తొలి దశలో ₹80,000 కోట్ల భారీ పెట్టుబడితో పనులు ప్రారంభమవుతాయని, 2029 నాటికి మొదటి దశ పూర్తి చేసి, ఏటా 8.2 మిలియన్ టన్నుల (మీ.టా) ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. ఈ ఉత్పత్తి సామర్థ్యం విశాఖ ఉక్కు ప్లాంట్ (7.3 మీ.టా) కంటే కూడా అధికమని, తదుపరి దశలో దీనిని 18.7 మీ.టా వరకు విస్తరించి దేశంలోనే అతిపెద్ద ప్లాంట్‌గా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. మొదటి దశలోనే సుమారు 30 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. కేవలం ఏడాది కాలంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అన్ని రకాల అనుమతులను మంజూరు చేయడం ఒక రికార్డు అని, ఇది ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కుమారస్వామి సంపూర్ణ సహకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కృషితో సాధ్యమైందని ఆయన కొనియాడారు. పర్యావరణ హితానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మొత్తం 2200 ఎకరాల విస్తీర్ణంలో 33 శాతం అంటే సుమారు 700 ఎకరాలకు పైగా గ్రీన్ బెల్ట్ (పచ్చదనం) కోసం కేటాయించామని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఛత్తీస్‌గఢ్‌లోని కిరండల్ నుండి రాజయ్యపేట వరకు 245 కి.మీ.ల పొడవైన స్లర్రీ పైప్‌లైన్ ద్వారా ముడి సరుకు రవాణాకు చీవీణజ అనుమతులు మంజూరు చేసిందని వివరించారు. ప్లాంట్‌కు అవసరమైన 860 మెగావాట్ల విద్యుత్‌లో 220 మెగావాట్లను అంతర్గతంగానే ఉత్పత్తి చేసుకుంటూ మిగిలినది గ్రిడ్ నుండి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రోజుకి 135 మీణ నీటి అవసరం ఉండగా పోలవరం కాలువ నీటిని, రీసైకిల్డ్ నీటిని సమర్థవంతంగా వినియోగిస్తామని చెప్పారు. ప్రధాని మోదీ సంకల్పం మేరకు 2030 నాటికి దేశీయంగా 300 మిలియన్ టన్నుల ఉక్కు సామర్థ్యాన్ని సాధించడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. తాను కేంద్ర ఉక్కు శాఖ మంత్రి గా ఉన్న సమయంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు ₹11,500 కోట్ల ప్యాకేజీ సాధించడంతో పాటు, నక్కపల్లిలో ఇంతటి మెగా ప్లాంట్‌ను తీసుకురావడం తనకెంతో సంతోషాన్ని ఇస్తోందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత బస్సులో 12 కాసులు బంగారం పోగొట్టుకున్న మహిళ




ముమ్మిడివరం. ( మనసులో మాట) మార్చ్ 5.పల్లె వెలుగు ఉచిత బస్సులో పెళ్లికి వెళ్తుండగా బ్యాగ్ నుండి పదికాసులు బంగారం చోరీకి గురై లబోదిబోమంటున్న బాధిత మహిళ. రామచంద్రపురం నుండి ఉప్పలగుప్తం మండలం గొల్లవెల్లి లో ఒక వివాహానికి పల్లె వెలుగు బస్సులో ప్రయాణిస్తున్న పట్నాల వెంకట మహాలక్ష్మి కి చెందిన పదికాసులు బంగారం చోరీకి గురైంది. గురువారం రామచంద్రపురం బస్సుదిగి యానం బస్టాండ్ నుండి అమలాపురం వెళ్లే బస్సు ఎక్కుతుండగా తోపులాట జరిగిందని బాధిత మహిళ ముమ్మిడివరం పోలీసులకు పిరియడ్ చేశారు. అయితే బస్సులో ప్రయాణిస్తూ ఐ. పోలవరం మండలం కొమరగిరి వచ్చేసరికి బ్యాగ్ చూసుకోగా జిప్ తెలిసి ఉండడంతో ఏపీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇచ్చారు. ఆర్టీసీ వారి ఆదేశాలతో బస్సును డ్రైవర్ ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురావడం జరిగింది. బాధిత మహిళకు చెందిన ఒక హారం, నక్లేస్, గాజులు సుమారు 12 లక్షలు విలువైన పదికాసుల బంగారం చోరీ జరిగిందని తెలిపారు. అయితే ముమ్మిడివరం ఎస్ఐ డి. జ్వాలా సాగర్ తన సిబ్బందితో బస్సులోని ప్రయాణికులు, వారి సామాగ్రిని, లగేజీ బ్యాగులు తనిఖీ చేశారు. తర్వాత బస్సు పూర్తిగా సిబ్బంది తనిఖీ చేసినప్పటికీ బంగారం ఆచూకీ దొరకలేదు. అయితే యానం బస్టాండ్ వద్ద సిసి ఫుటేజ్ లు చూసిన తర్వాత ఘటన జరిగిన పరిధిలో కేసు నమోదు చేయడం జరుగుతుందని ముమ్మిడివరం ఎస్సై జ్వాలా సాగర్ తెలిపారు. ఉచిత బస్సు ఏ కదా అని మహిళలు ఖరీదైన బంగారు ఆభరణాలు ధరించి గాని, కూడా తీసుకురావడం గాని ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు హెచ్చరించారు. ఈమధ్య దొంగతనాలు షాపుల్లోనూ, గృహాల్లోను కాకుండా, ఉచిత బస్సులపై దృష్టి సారించారని, సైన్స్ స్పాన్సర్స్ కూడా వెంబడిస్తున్నారని పోలీసు వారు హెచ్చరించారు.

# ఆదిత్య మెకానికల్ విద్యార్థులు పరిశ్రమల సందర్శన



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 5..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రెండవ సంవత్సరం విద్యార్థులకు పరిశ్రమల సందర్శనలో భాగంగా విశాఖపట్నంలో వున్న స్టీల్ ప్లాంట్ ను సందర్శించడం జరిగింది అని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మొత్తం 65 మంది విద్యార్థులు తో పాటు యూనివర్సిటీ పాలనాధికారులు డాక్టర్ సందీప్ కుమార్, డి గోపాల కృష్ణ,కుమారి వై.పుష్ప లత పాల్గొన్నారు.ఈ పరిశ్రమ సందర్శన ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక విజ్ఞానం మరియు పరిశ్రమల కార్యకలాపాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు.అలాగే విద్యార్థులు పరిశ్రమల తయారీ ప్రక్రియలు, యంత్రం పని విధానం, నాణ్యత నియంత్రణ విధానాలపై ప్రాక్టికల్ జ్ఞానం సంపాదించారు.ఈ పర్యటన విజయవంతమగుటకు సహకరించిన అందరికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ డి వి వి ఎస్ భీమేశ్వర రెడ్డి అభినందనలు తెలియజేశారు.



# మహాకవి..మధునాపంతుల

## -'ఆంధ్రకేసరి' డిగ్రీ కళాశాలలో ఘనంగా మధునాపంతుల జయంతి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** ఆంధ్రుల చరిత్ర, ఆంధ్ర కవులు వంటి మహా కావ్యాలను తెలుగు ప్రజలకు అందించిన మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేరెన్నికగన్న కవులలో ప్రముఖులని ఆంధ్ర కేసరి యువజన సమితి పూర్వాధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర కేసరి యువజన సమితి సంస్థను తన చేతుల మీదుగా ప్రారంభించిన మధునాపంతుల 106వ జయంతి స్థానిక ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధునాపంతుల విగ్రహానికి మాదిరాజు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల కరస్పాండెంట్ జీ రమణయ్య మాట్లాడుతూ మధునాపంతులు వారు రాజమండ్రిలో ఉపాధ్యాయ వృత్తి చేయడం ఇక్కడ ప్రజల అదృష్టం అన్నారు. కళా ప్రపూర్ణ బిరుదును కూడా ఆయన పొంది సాహిత్య అకాడెమీ పురస్కారాన్ని పొందరని గుర్తు చేశారు. సమితి పూర్వాధ్యక్షుడు దేశిరెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యువజన సమితి నగరంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందని దీనికి ఆద్యులు మధునాపంతులని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు రఘుపాత్రుని సాయిబాబా, కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ అప్పారావు, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ విద్య

## - జడ్పీటీసీ సభ్యురాలు శైలజ



**రాజోలు మార్చి 05 మనసులోమాట:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే తక్కువ ఫీజులతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని జడ్పిటిసి సభ్యురాలు మట్ట శైలజ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కడలి గ్రామంలో ఉన్న శ్రీమతి కాదంబరి సుందరమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్లస్ మహిళ కళాశాల నందు 2026 -27 ఇంటర్ విద్యార్థినీల అడ్మిషన్ల కోసం ఇంటింట ప్రచార కరపత్రాన్ని జడ్పిటిసి సభ్యురాలు పట్టా శైలజ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వడ్లమూడి ప్రకాష్ రావు, ప్రధానోపాధ్యాయులు కడలి వెంకటేశ్వర్లు, హై స్కూల్ ప్లస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నన్నయ ఖోఖో పోటీలకు విశేష స్పందన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** 'ఆదికవి నన్నయ' యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో ఉమెన్ ఇంటర్ కాలేజియేటర్ కం ఛాంపియన్ షిప్ అండ్ యూనివర్సిటీ టీం సెలక్షన్స్ కు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి గోదావరి జిల్లాలోని నన్నయ విశ్వ విద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాల నుండి 16 జట్లు, 240 మంది పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను విశ్వ విద్యాలయం జట్టుగా ఎంపిక చేసి కర్ణాటకలోని దేవాంగరే యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి హాజరై సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఖోఖో క్రీడా ద్వారా చక్కని శారీరక వ్యాయామం, ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. మండుటెండను కూడా లెక్క చేయకుండా ఎంతో ఉత్సాహంతో మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్ గా ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయనిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎంవీవీఎంయూ ఫణీంద్ర, అబ్జర్వర్ మేజర్ డాక్టర్ ప్రమీలారాణి, సెలక్షన్స్ కమిటీ మెంబర్స్ ధర్మేంద్ర, పట్టాభి వ్యవహరించారు.

# మామిడి జీడి మామిడి పూత, పిందె దశలో సస్యరక్షణపై శిక్షణ



**గండేపల్లి (మనసులో మాట) మార్చి5.** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో ఉద్యాన శాఖ అధికారిణి ఏ శ్రీవల్లి ఆధ్వర్యంలో మామిడి,జీడి మామిడి లో పూత,పింది దశలో సస్య రక్షణ పై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో రైతులకు మామిడి పూత దశలో కాయలు,బఠాణి గింజ పరిమాణశీలో ఉన్నప్పుడు లీటరు నీటికి థయోమిథాకామ్ 25 శాతం డబ్ల్యూ జి 0.5 గ్రా మరియు హెకాకోనజోల్ 2 మిలీ కలిపి పిచికారి చేయుట వలన తేనెముంచ్చ పురుగును మరియు భూడిద తెగుళ్లను నివారించవచ్చును.తేనెముంచ్చ పురుగు నివారణకు సస్య రక్షణ మశీదులు పిచికారీ చేసేటపు డు ఆకుల పైనే కాకుశీడా చెట్టు మొదలు కాశీడం,కొమ్మల పైన కూడా పిచికారి చేయాలి . వీలైనంత వరకు పురుగుమశీదులను తెల్ల పూత ఎక్కువగా ఉన్నపుడు పిచికారీ చెయ్యకూడదు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా,ఉద్యాన సహాయకులు సుధ, రైతులు పాల్గున్నారు.



## 'వ్యవసాయం, గ్రామీణ పరివర్తన' వెబినార్

**భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మార్చి 6న వర్చువల్ విధానంలో "వ్యవసాయం, గ్రామీణ పరివర్తన" అంశంపై వెబినార్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, (మనసులో మాట) మార్చి 5 :** వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన కార్యక్రమాల అమలు రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు భారత ప్రభుత్వ వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మార్చి 06, 2026న ఉదయం 10:00 గంటల నుండి వర్చువల్ విధానంలో "వ్యవసాయం మరియు గ్రామీణ పరివర్తన" అంశంపై బడ్జెట్ అనంతర వెబినార్ నిర్వహించనుంది. ఈ వెబినార్ ప్రారంభ సెషన్‌లో గౌరవ ప్రధానమంత్రి ప్రసంగించినట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రత్యేక సెషన్‌లు నిర్వహించబడతాయన్నారు. ముఖ్యంగా ఎఐ ఆధారిత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవసాయం కోసం, వ్యవసాయ అటవీ వ్యవస్థల ప్రోత్సాహం, ఉద్యానవన అభివృద్ధి, వ్యవసాయం మరియు గ్రామీణ జీవనోపాధి బలోపేతం వంటి అంశాలపై చర్చలు ఉంటాయన్నారు. మొత్తం ఎనిమిది సెషన్‌లతో వెబినార్ కొనసాగుతుందని, మొదటి సెషన్ వ్యవసాయ రంగంపై సమగ్ర దృష్టి సాధించేలా చర్చ ఉంటుందన్నారు. మిగతా సెషన్స్ లో వ్యవసాయ రంగంలోని ప్రత్యేక విభాగాలను కవర్ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10:00 గంటల నుండి ప్రధానమంత్రి ప్రసంగం అన్ని సెషన్‌ల లింక్‌లలో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని తెలిపారు. ఈ వెబినార్ లో ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు, సహకార సభ్యులు, రైతులు, ఇతర వాటాదారులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమైన చోట వెబినార్‌ను వీక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## పన్నులు చెల్లించక పోతే మైకులో పేర్లు ప్రచారం

**- బకాయి ఉంటే తక్షణం చెల్లించండి**




**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 5..** మండపేట పురపాలక సంఘం లో ఆస్తి పన్నులు వసూళ్లు వినూత్న రీతిలో నిర్వహిస్తున్నారు. వసూళ్లలో ఇప్పటికే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నంబర్ వన్ స్థానంలో ఉన్న మండపేట ఈ మార్చి నెలాఖరు నాటికి వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలని లక్ష్యం నిర్ధారించింది. దీంతో రెవెన్యూ ఆర్ ఓ మాచిరాజు రవి ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబు ల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దీర్ఘ కాలం పన్నులు చెల్లించని మొండి బకాయిదారుల పేర్లు ఆయా ఇంటి, షాప్ వద్ద మైక్ లో ప్రచారం చేస్తున్నారు. గురువారం మండపేట ఏడిద రోడ్ రాజీవ్ గృహ కల్ప లో మున్సిపాల్టీ జిప్ లో ఈ ప్రచారం నిర్వహించారు. సాయంత్రం విజయలక్ష్మి నగర్, శుక్రవారం శ్రీ నగర్, బ్యాంక్ కాలని, గొల్లపుంత లలో పేర్లు పలుకుతూ ప్రచారం నిర్వహిస్తామని ఆర్ ఓ మాచిరాజు రవి చెప్పారు. ఎవరైనా పన్నులు చెల్లించాల్సిన వారు తక్షణమే పన్నులు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### మార్చి 8న నిర్వహించనున్న

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 5 :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్‌లోని ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమవరం విష్ణు కాలేజీలో నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై స్త్రీ,శిశు సంక్షేమం, డి.ఆర్.డి.ఏ, మెప్మా, విద్యాశాఖ, కార్మిక శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల సూచనల మేరకు కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలను గుర్తించి సన్మానించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వ్యాపార, విద్య, ఉపాధి, క్రీడా, సేవా రంగాలలో విశేష కృషి చేసిన మహిళలకు వేదికపై గౌరవ సత్కారం నిర్వహించాలని తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలకు అందిన ఆర్థిక సహాయం ద్వారా వారు సాధించిన ప్రగతికి సంబంధించిన వివరాలను సేకరించి కార్యక్రమంలో ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. మహిళలు స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులను కార్యక్రమం ప్రాంగణంలో స్టాళ్ల రూపంలో ఏర్పాటు చేసి ప్రదర్శించాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సమావేశం ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే మహిళలకు త్రాగునీరు, అల్పాహారం, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డి.ఆర్.డి.ఏ పిడి ఎం.ఎస్.ఎస్.వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, ఎల్.డి.ఎం నాగేంద్రప్రసాద్, కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మీ, సిపిఓ శివ పార్వతి, మెప్మా ఎఓ హెప్సిబా, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈకేవైసీ నమోదు తోనే పాస్‌బుక్కుల జారీ

**- తాహసిల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్**



**కాజులూరు (మనసులో మాట) మార్చి 5..** ప్రభుత్వం భూసంబంధిత సేవలను పారదర్శకంగా చేయడానికి మరియు రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఈకేవైసీ (ఖ్జ) నమోదు తప్పనిసరి చేసినట్లు తాహసిల్దార్ జి రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈకేవైసీ నమోదు పూర్తయిన తర్వాత మాత్రమే భూమి పాస్‌బుక్కులు జారీ చేయబడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూస్వామ్య వివరాలు సరిచూడడం సులభమవుతుందని చెప్పారు. గురువారం మండలంలోని కోలంక సచివాలయ ఆవరణలో ఈ కేవైసీ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులు తమ ఆధార్, భూమి సంబంధిత పత్రాలు మరియు ఇతర అవసరమైన వివరాలతో గ్రామ సచివాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈకేవైసీ సిబ్బందిని సంప్రదించి ఈకేవైసీ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకేవైసీ ప్రక్రియ పూర్తయిన తరువాత భూస్వాముల వివరాలు అధికారిక రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయబడతాయనీ దీని ద్వారా భూమి యాజమాన్యంపై ఎటువంటి వివాదాలు లేకుండా స్పష్టత ఏర్పడుతుందని తెలిపారు.

అదేవిధంగా, ఈకేవైసీ నమోదు చేయించుకున్న రైతులకు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా సులభంగా అందుతాయని ల వెల్లడించారు. రైతులు ఆలస్యం చేయకుండా తక్షణమే తమ ఈకేవైసీ నమోదు పూర్తి చేయాలని ఆయన కోరారు.

ఈ చర్య వల్ల భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు, రైతులకు సేవలు మరింత వేగంగా అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. అందువల్ల ప్రతి రైతు కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి భూమి పాస్‌బుక్ పొందేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ చందన రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వరరావు, రాధాకృష్ణ , సత్యనారాయణ, రాయుడు,సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, లోవరాజు పలువురు రెవెన్యూ అధికారులు , రెవెన్యూ సహాయకులు ,పాల్గొన్నారు.

### సభ్యత్వ నమోదులో కార్యకర్తలు

# మరింత భాగస్వాములు కావాలి

**- కాకినాడ ఎం పి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత భాగస్వాములు అయ్యి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని మొదటి స్థానం నిలిపేందుకు కృషి చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం కాకినాడ క్యాంపు కార్యాలయంలో జగ్గంపేట, తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాధక్ లతో సమావేశం నిర్వహించి సభ్యత నమోదుపై సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతం అవుతుందన్నారు, పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 26 నుండి ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలా సాగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో సాధక్ లు అంకితభావంతో పనిచేసి ఇంటింటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించి సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఇప్పటికే సభ్యత్వ నమోదులో రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. ఇతర పార్టీలకు భిన్నంగా పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు గౌరవం, గుర్తింపుతో పాటు భీమా రక్షణ ఇస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ తుమ్మల బాబు, జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్(బాబీ), పార్టీ నాయకులు నల్లం వాసు, బార్లపూడి క్రాంతి, చోడిశెట్టి గణేష్, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### స్వయం సహాయక సంఘాలకు

# బ్యాంకు లింకేజి లక్ష్యాలను సాధించాలి

**- రుణాల మంజూరుతో పాటు యూనిట్ల స్థాపన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**- బ్యాంకు లింకేజి రుణాల మంజూరుపై డిఆర్డిఏ, డ్వామా, బ్యాంకు అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**



**ఏలూరు, మార్చి , 5 (మనసులో మాట)..** జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి రుణ లక్ష్యాలను ఈనెలాఖులోగా పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి రుణాలు, యూనిట్ల స్థాపన, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు 1398. 24 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజి రుణాల మంజూరు లక్ష్యం కాగా, ఇంతవరకు 1242. 48 కోట్ల రూపాయలు మంజూరు చేసారని, మిగిలిన 155. 76 కోట్ల రూపాయల రుణాలను ఈనెలాఖరులోగా మంజూరు చేసేలా బ్యాంకర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలు తాము కోరే రుణాలకు సంబంధించి తమ సూక్ష్మ రుణ ప్రణాళికలను బ్యాంకులకు త్వరితగతిన అందించేలా చూడాలని, బ్యాంకర్లు వాటిని పరిశీలించి రుణాలను త్వరితగతిన రుణాలు మంజూరు చేసేలా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు బ్యాంకర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. రుణాలు పొందిన సంఘాలు యూనిట్లను త్వరితగతిన ఏర్పాటుచేసేలా వారికి అవసరమైన సూచనలు, సాంకేతిక సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే రుణాలు మంజూరు చేయాలనీ కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.



## ద్వారపూడి లో సుబ్రహ్మణ్యస్వామి కావడి సంబరాలు ప్రారంభం

**మండపేట (మనసులో మాట ) మార్చ్ 5..** ద్వారపూడి లో గురువారం సుబ్రహ్మణ్యస్వామి కావడి సంబరాలు ప్రారంభమయ్యాయి. గత 65 సంవత్సరాలుగా ద్వారపూడి గ్రామంలో శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కావడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. 41 రోజు మండల దీక్ష చేపడతారు. ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్య స్వాములు దీక్షా విరమణ లో భాగంగా తమిళనాడు నుండి వచ్చిన గురుస్వామి మాదేశ్ ద్వారపూడి పల్లవాసు గురుస్వామి ఆధ్వర్యంలో పాలు పన్నీరు గంధం విభూతి కొబ్బరి బొండాలు ఉంచిన కావడులకు నెమలిపించాలతో అందంగా అలంకరించి డోలు సన్నాయి ల మధ్య దీక్షాధారుల ఇంటికి ఉత్సవం లా వెళ్లి పూజలు నిర్వహిస్తారు. 5 రోజులపాటు జరిగే ఈ సంబరాలు ఆఖరి రోజు మంగళవారం నాడు తీర్థ బిందే తీర్థకావడి మహోత్సవం నిర్వహిస్తారు. తీర్థ బిందెలు (కలశాలను) ఎత్తుకొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి మహిళలు తరిలి వస్తారు. స్వాములు వెంట హరోం హర అంటూ నడుస్తారు. సంతానం కోసం వివాహం కోసం దోష పరిహారం కోసం మొక్కులు చెల్లిస్తారు. వైభవంగా రథోత్సవం జరుగుతుంది. అనంతరం సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద అభిషేకాలు నిర్వహిస్తారు.

## కర్రి పాపారాయుడి కు వై .వి సుబ్బారెడ్డి ఫోన్ లో పరామర్శ



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 5..** సోదరి వియోగం తో బాధపడుతున్న రాష్ట్ర వైసిపి కార్యదర్శి, రాజోలు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కర్రి పాపారాయుడు ను టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఉభయ గోదావరి జిల్లాల వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణలు ఫోన్లో పరామర్శించారు. ఆర్తమురు మాజీ సర్పంచ్ పడాల భూలక్ష్మి ఇటీవల మృతి చెందారు.ఆమె సోదరుడు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడును వీరు ఫోన్ లోపరార్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని వారన్నారు.

## ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**- డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు)**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అందులో భాగంగానే కాకినాడలో పలు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని డీసీసీబీ ఛైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి(బాబు)పేర్కొన్నారు.ఫార్మా డ్రీమ్ జాబ్ పేరిట సెఖ్ మెట్ ఫార్మా వెంచర్స్ సంస్థ కందా శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో బయోలజికల్ ఇంజినీరింగ్,డిప్లొమా బి.ఫార్మసీ విద్యార్థులకు స్థానిక సూర్యకళా మందిరంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తరలి వచ్చి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. యువత తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీమ్ సెఖ్మెట్ పేనల్ నుంచి శ్రీనివాసులు, కిరణ్ కుమార్, పాపయ్య దొర, అరుణ్ కుమార్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## అమలాపురంలో వృద్ధుడిని మోసగించి నగదు దోపిడీ



**అమలాపురం( మనసులోమాట) మార్చి 5:** ఈజీ మనీ కోసం మోసాలు చేయడానికి యువకులు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. యువత ఏ రూపంలో దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తున్నారో ఎవరికీ అంతుపట్టకుండా పోతుంది. ప్రస్తుతం అందుకే ప్రతి విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు ఒకపక్క ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ హెచ్చరిస్తున్నారు. గురువారం అమలాపురం కొంకాపల్లికి చెందిన చవటపల్లి సత్యనారాయణ విశ్రాంతి ఉద్యోగస్తుడు(80)ఒక వృద్ధుడు తన రిటైర్మెంట్ పెన్షన్ డబ్బులు రూ.20వేలు బ్యాంకునుండి తీసుకొని తన ఇంటికి వచ్చే సాడు.ఇంతలో తన ఇంటి ముందు ఒక మోటార్ బైక్ తో ఒక యువకుడు వచ్చిఆగి ఆవృద్ధున్ని పిలిచాడు. అప్పుడే బ్యాంకు నుండి నగదు జేబులో పెట్టుకున్న ఆ వృద్ధుడు ఆ యువకుడి దగ్గరకు రాగానే అయువకుడు మోటార్ బైక్ నుండి పడిపోతున్నట్లు నటించగా ఆవృద్ధుడు అతనిని లేవదీయడానికి ప్రయత్నిస్తుండగా మరొక యువకుడు వచ్చి నాటకీయ పరిణామంలో ఆవృద్ధుడు జేబునుండి 20 వేల రూపాయలు తస్కరించుకుని ఇద్దరు యువకులు మోటార్ బైక్ పై వెళ్ళిపోయారు. ఈ ఘటన సీసీ కెమెరాల్లో నిక్షిప్తమవగా, బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# 8న జిల్లాలో శాప్ లీగ్స్

**- టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శేషగిరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్- విజయవాడ) ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, శాప్ చైర్మన్ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో రెండు క్రీడా విభాగాలలో "శాప్ లీగ్స్" నిర్వహించబడనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శాప్ లీగ్స్‌లో భాగంగా ఈ నెల 8న జిల్లా స్థాయి పోటీలు, ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**టెన్నిస్ పోటీలు..**

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో..

విభాగాలు: 40 సంవత్సరాల పైబడిన పురుషులు (సింగిల్స్- డబుల్స్)

మహిళలు (సింగిల్స్ - మిక్స్ డబుల్స్)

**బ్యాడ్మింటన్ పోటీలు..**

స్థలం: బొప్పన స్పోర్ట్స్ క్లబ్, హుకుంపేట, ఆదిత్యనగర్, రాజమహేంద్రవరం

**విభాగాలు..**

35 సంవత్సరాల పైబడిన పురుషులు (సింగిల్స్ - డబుల్స్), మహిళలు (సింగిల్స్ -మిక్స్ డబుల్స్), 45 సంవత్సరాల పైబడిన పురుషులు (సింగిల్స్ - డబుల్స్) జిల్లా స్థాయిలో ఎంపికైన బ్యాడ్మింటన్ క్రీడాకారులు మార్చి 14, 15 తేదీలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతారు. అలాగే టెన్నిస్‌లో ఎంపికైన క్రీడాకారులు మార్చి 22, 23 తేదీలలో విజయనగరం జిల్లా లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొన దలచిన క్రీడాకారులు తప్పనిసరిగా శాప్ అధికారిక వెబ్‌సైట్‌లో (శాప్ లీగ్) ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన క్రీడాకారులు మాత్రమే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హులు. రిజిస్ట్రేషన్ కోసం దిగువ లింక్..ద్వారా నమోదు అవ్వండి. https://sports.ap.gov.in/#/home/sl/sl`indel`ý మరిన్ని వివరాలకు యోగా శిక్షకుడు బీవీజీ నాగేంద్రన్ 90329 34038ను సంప్రదించాలని డీ ఎంఎం శేషగిరి తెలిపారు.

# జగ్గంపేటలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జ్యోతుల లక్ష్మీదేవి



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 5..** స్థానిక విష్ణాలయం లో ఉన్న లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జన్మ దినోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. ఈనెల మూడవ తేదీన అమ్మవారి జన్మ దినోత్సవం కావడంతో ఆరోజు సూర్యగ్రహణం వల్ల ఆలయాన్ని మూసి వేయడం జరిగింది. గురువారం అమ్మవారికి జన్మదినోత్సవ పూజలు నిర్వహించడంతో పాటు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ప్రాంతంలో లక్ష్మీదేవి అమ్మవారి కృపా కటాక్షాల తో సిరిసంపదలతో పాడిపంటలతో అందరూ ఆనందోత్సాహాలతో జీవించే విధంగా అమ్మవారి ఆశీస్సులు ఇవ్వాలని లక్ష్మీదేవి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త మాదిరి ఆండాళ్, డాక్టర్ ప్రసాద్ సతీమణి మాధవి, కొత్త లక్ష్మీ సాయి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**- ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు - స్వయం సహాయక సంఘాలకు రుణాలు పంపిణీ**

**- నియోజకవర్గ స్థాయిలో కూడా మహిళా దినోత్సవ వేడుకలు - మహిళా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు..**

**- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**





**ఏలూరు, మార్చి, 5(మనసులో మాట)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాట్లపై గురువారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన ఏలూరు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. డిఆర్డిఏ , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యాన వివిధ శాఖల సమన్వయంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేడుకలు నిర్వహించే ప్రాంగణంలో వివిధ శాఖల ఆద్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖలు స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. మహిళల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీనికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో స్వచ్చంద సేవలందిస్తున్న మహిళలు, వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళా ఉద్యోగినులకు ప్రశంసా పత్రాలు అందించాలన్నారు. వివిధ రంగాల్లో సత్తాచాటుతున్న మహిళలను సన్మానించాలన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమాలలో మహిళల హక్కులు, మహిళల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలన్నారు. మహిళల రక్షణకు ఉద్దేశించిన శక్తీ యాప్ వంటి వాటిపై మహిళలకు అవగాహన కలిగించాలన్నారు. మహిళలకు హెల్త్ చెకప్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కు సంబంధించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని సూచించారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్ట లేనిదని - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 5 :** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్ట లేనిదని ఒక కుటుంబం బాగుండాలన్నా, పురోగమించాలన్నా అది మహిళా సాధికారతతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం ఈ నెల 8వ తేదీ ప్రపంచ మహిళా దినోత్సవ ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో నూ పురుషులతో సమానంగా రాణిస్తూ, తమదైన ముద్ర వేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు బాటలు వేయాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున మహిళా భద్రతకు, విద్యకు, ఆరోగ్యానికి మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మహిళలు తమలోని శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. మహిళాసంక్షేమ పథకాల పై అవగాహన సదస్సుల నిర్వహణమహిళా సాధి కారతకు ప్రాధాన్యతనిస్తూ మహిళా సంఘాల అభివృ ద్ధి, ఆర్థిక సాధికారతకు సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలను ఆహ్వానించి వారి ప్రసంగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రేరణ కలిగించేలా అనుభవజ్ఞుల భాగస్వా మ్యంతో ప్రసంగాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే జిల్లాలో పలు అభివృద్ధి పథకాలు ద్వారా విజయాలు సాధించిన మహిళా వ్యవస్థాపకులను ప్రశంసా పత్రాలతో సత్క రించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళా సాధికారతను బలోపేతం చేసే దిశగా ఆర్థిక చేరిక , బ్యాంక్ లింకేజ్ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందు లో భాగంగా బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి లోన్స్, ఉన్నతి మరియు కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ కింద మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. జిల్లా లో సాధించిన విజయాలు మరియు నిర్దేశించిన లక్ష్యాలను ప్రకటించి మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. బ్యాంక్ లింకేజీ లక్ష్యాల పురోగతిని నిరంతరం సమీక్షించి వాటి సాధనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాల ద్వారా ఎంటర్‌ప్రైజ్ ప్రమోషన్, లఖపతి దీదీ కార్యక్రమాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే జిల్లా కార్యాచరణ ప్రణాళికలు రాష్ట్ర లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా సమన్వ యం చేసుకోవాలని సూచించారు. 7 తేదీన మహిళా పోలీసులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు బైక్ ర్యాలీ నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, కొత్తపేట రామచంద్రపురం ఆర్డీఓ జి మమ్మీ ఐసిడిఎస్ పిడి కె నాగమణి పిడి డ్వామా ఎస్ మధుసూదన్ బిఎల్ డిఓ లు ఏపీఎంలో పాల్గొన్నారు.

# అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ (మనసులో మాట )మార్చి 5..** కాకినాడ జిల్లాలో సెజ్‌కు చెందిన భూములను తిరిగి రైతుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసి ఆయా రైతులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతున్నదని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి రెవెన్యూ, సెజ్, రిజిస్ట్రేషన్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ రూరల్, యు. కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో భూమిని సెజ్ పరిధిలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ భూములను అర్హత గల రైతుల వారి పేర్లపై తిరిగి రిజిస్ట్రేషన్ చేయించే చర్యలను ప్రభుత్వం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రత్రాలపై స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు తమ భూములు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, దస్తావేజులు, ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే నోటీసుల వివరాలు అన్ని మార్చి 13 నాటికి ఆయా మండలాల తహశీల్దార్ల కార్యాలయాలలో సమర్పించాలన్నారు. సెజ్ భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి రెవెన్యూ, సెజ్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సెజ్ భూములు రైతులు పేరును బదిలీ చేసే ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఆర్ఓ తిప్పేనాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, ఎన్. శ్రీధర్, జిల్లా రిజిస్టర్ కె. ప్రసాద్ రావు, కాకినాడ రూరల్, తొండంగి, యు.కొత్తపల్లి మండలాల తహశీల్దార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగారమ్మ అమ్మవారిని దర్శించుకుని జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 5..** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారు దట్టమైన అటవీప్రాంతం సింగారమ్మ చింత లో కొలువై ఉన్న అమ్మవారు సింగారమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు మార్చి మూడో తేదీ మంగళవారం నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ జాతర మహోత్సవాల మూడోరోజు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి, కుమారుడు అనీష్ నెహ్రూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు. మల్లిశాల గ్రామ వాసుల ఆరాధ్య దేవతగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధికెక్కారు. ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో అమ్మవారి జాతరను వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. గురువారం అమ్మవారిని వేలాదిమంది దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయ ఆవరణలో మిరుమిట్లు గోలిపే విద్యుత్ దీప కాంతులకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. చిన్నపిల్లలు, యువతను ఆకర్షించడానికి ఆలయ ఆవరణలో జాయింట్ వీల్స్, రంగులరట్నాలు సిద్ధం చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశారు. సింగారమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకొని ఆలయ ఆవరణలో కుటుంబ సభ్యులందరితో సహాపంక్తి భోజనాలు చేస్తారు. ఆలయ ఆవరణలో ఆనందంగా గడుపుతారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .మార్చ్ 3 నుండి 7వరకు అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరగనుంది. అమ్మవారి జాతర పురస్కరించుకొని ఐదుగురు కమిటీ ప్రెసిడెంట్లు పైడిపాల సూరిబాబు, ముండ్రు ఎర్రబాబు,పాలికిరెడ్డి సత్యనారాయణ, నక్కరాజు వీరబాబు, కుప్పల నాగు లను కమిటీ ప్రెసిడెంట్ లుగా నియమించారని, అందరి సమన్వయంతో జాతర ను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ

**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** కాకినాడ లోని రమణయ్యపేట అడబాల ట్రస్టు కార్యాలయంలో కొప్పిశెట్టి సురేష్ అనిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ వివాహ బంధం అనేది భార్యాభర్తల మధ్య ఏర్పడే శాశ్వతమైన బంధం అని అన్నారు. ఇది పరస్పర అవగాహన తో కూడిన శాశ్వత బంధం అని అన్నారు. ఆ దిశగా ప్రవాస భారతీయులైన కొప్పుశెట్టి సురేష్- అనిత దంపతులు వారి పెళ్లి రోజు సందర్భంగా పుట్టిన గ్రామాన్ని మరచిపోకుండా వృద్ధులకు నూతన వస్త్రాలు సమకూర్చడం అభినందనీయమని అన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సురేష్- అనిత దంపతులు ప్రతి ఏట వారి పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు నూతన వస్త్రాలు సమకూర్చడం అభినందనీయమని అన్నారు . గత ఏడాది వారి 25వ పెళ్లిరోజు సందర్భంగా 25 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లను కూడా అందించారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఉంగరాల సుభాకర్ ,ఎస్. శ్రీ నగేష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, పి ధర్మచంద్ర రాజు, రాజా, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐగా పదోన్నతి పొందిన రమేష్ ను సన్మానించిన ఎస్సై టి రామకృష్ణ




**కోటనందూరు (మనసులో మాట) మార్చి 5..** కాకినాడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బిందు మాధవ్ గూరూ ఆదేశాల మేరకు, కోటనందూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ౧జ-2499 కె. రమేష్ హెడ్ కానిస్టేబుల్ పదవి నుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ూూ×) పదవికి పదోన్నతి పొందిన సందర్భంగా ఈ రోజు కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. టి. రామకృష్ణ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి హెడ్ కానిస్టేబుల్ కె. రమేష్ అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. అదేవిధంగా తుని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. చెన్నకేశవరావు కూడా రమేష్ అభినందిస్తూ, ఆయన పోలీస్ శాఖలో మరింత కృషి చేసి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరూ కలిసి రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనావాసాల మధ్య 'బార్' ఏంటీ?

**- వేరే ప్రాంతానికి తరలించాలి**

**- గేదెల నూకరాజు కల్యాణ మండపంలో ప్రజా సంఘాలకు వ్యతిరేకంగా నూతనంగా బార్ ఏర్పాటు**

**- నూతనంగా ఏర్పాటు చేసిన బార్ వద్ద మహిళా సంఘాలు ఆందోళన**

**- బార్ తరలించే వరకు మహిళా సంఘాలతో ఆందోళన నిర్వహిస్తాం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** కొంత కాలంగా గేదెల నూకరాజు కల్యాణ మండపంలో బారు ఏర్పాటు చేయవద్దంటూ ప్రజా సంఘాల ఆందోళన నిర్వహిస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా గురువారం నూతనంగా బార్ ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బార్ ను వెంటనే వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. రాజమండ్రి ఆల్కాట్ గార్డెన్స్ లో ఉన్న గేదెల నూకరాజు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బార్ ను వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ మహిళా సంఘాలు ఆందోళన నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్స్ సొసైటీ నాయకురాలు ఎల్లమెల్లి ఝాన్సీ, కేతపల్లి సీతామాలక్ష్మి మాట్లాడుతూ రాజమండ్రి ఆల్కాట్ గార్డెన్స్ లో గల గేదెల నూకరాజు కల్యాణ మండపంలో "బార్" పెట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం దారుణమని అన్నారు. ప్రజల నివాస స్థలంలో బార్ కి అనుమతి ఇవ్వడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతం అంతా బ్లేడ్ బేచ్, పిక్ పాకెటర్స్, గంజాయి సేవించే వారు ఎక్కువగా తిరుగుతూ తరచూ గొడవలు జరుగుతాయని తెలిపారు. రాత్రి సమయాలలో దొంగతనాలు జరిగే ప్రదేశమని వివరించారు. ప్రభుత్వం ఆ ప్రాంతంలో బార్ ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గేదెల నూకరాజు కల్యాణ మండపంలో బార్ ను వేరే ప్రాంతానికి తరలించుకుంటే మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు నూతనంగా ఏర్పాటు చేసిన బార్ వద్ద ఆందోళన నిర్వహించారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA



## శాసనమండలి చైర్మన్ కుర్చీని అవమానించారా?

- ఆ కుర్చీలో ఉన్న మోషేన్ రాజుని అవమానించారా??
- మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం చెప్పాలి
- రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు సూటి ప్రశ్న

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** “శాసనమండలి చైర్మన్ కుర్చీని అవమానించారా..?, కుర్చీలో ఉన్న మోషేన్ రాజు గార్ని అవమానించారా..మంత్రి అచ్చెం నాయుడు సమాధానం చెప్పాలని“ రాజమండ్రి నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి సభా మర్యాదను ప్రక్కన పెట్టి తెలిసీ తెలియని పరిజ్ఞానంతో నేరుగా ఎస్సీ వర్గానికి చెందిన మోషన్ రాజుని క్రిస్టియన్ గా సంబోధించడం విచారకరం అన్నారు. మంత్రి అచ్చెం నాయుడు ఆరోపణ చేసే ముందు శాసన మండలి చైర్మన్..ఎమ్మెల్సీగా ఎన్నుకున్నప్పుడు, ఆ తర్వాత వారిని శాసన మండలి చైర్మన్‌గా నియమించినప్పుడు వీళ్ళందరూ హిందువు అనుకుని కలిసి శుభాకాంక్షలు చెప్పారా? క్రిస్టియన్ గా చెప్పారా?..మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై అక్కసు ఉంటే నేరు గా ఆయన్ని ప్రశ్నించాలి తప్ప ఇలా డొంకతిరుగుడు గా మాట్లాడటం పై బర్రె కొండబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. దళితులు ఉన్నత స్థాయిలో ఉండటం మంత్రి అచ్చెం నాయుడికి కంటగింపుగా ఉండటంలో ఆక్షేపణ ఏమీ లేదన్నారు. దళితుల్ని వర్గాల పేరునా, మతాల పేరునా వెక్కిరించడమే.. నోటికి ఏది వస్తే అది అనేయడం, ఆనక వ్యతిరేకత వస్తే క్షమాపణ చెప్పడం ఆనవాయితీ గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ సంఘటన జరిగి నప్పుడు శాసన మండలి చైర్మన్ మోషన్ రాజు ఎంతో హుందాగా ప్రవర్తించిన తీరు అభినందనీయం అన్నారు. ఆయన కాకుండా మరెవరో అయివుంటే మైకులు విరిగేవి, బల్లలు పగిలేవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం శాసన మండలిలో బిల్లు ప్రవేశ పెట్టిన ప్పుడు వారి ప్రసంగం ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉండటాన్ని ఈ సందర్భంగా బర్రె కొండబాబు గుర్తు చేసుకున్నారు. 16.2 శాతం ఉన్న ఎస్సీ లకు 15 శాతం రిజర్వేషన్స్ మాత్రమే అందుతున్నాయని, వాటిని కూడా కోత పెట్టేందుకు మతాన్ని అడ్డుపెట్టుకోవాలని చూడటం రాజ్యాంగ ద్రోహం గా అభివర్ణించారు. మాతం మారినా కులం, ఆ కులం పై చూపే వివక్షత, అంటరానితనం ఎక్కడా తగ్గడం లేదని శాసన మండలి చైర్మన్ పై నిండు సభలో రాష్ట్ర మంత్రి చేసిన ఆక్షేపణ అద్దం పడుతోందన్నారు. దళిత నాయకుడిగా బాబా సాహెబ్ అంబేద్కర్ వారసుడిగా జాతిని రక్షించుకునే క్రమంలో ఇలాంటి వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎక్కడ తిరుపతి లడ్డు చర్చ.. ఎక్కడ శాసన మండలి చైర్మన్ మీద మాటలతో మతం మీద దాడి మంత్రి అచ్చం నాయుడు వారి మాటలను వెనక్కి తీసుకున్న దళిత జాతిని మొత్తాన్ని అవమానించినట్లే అన్నారు. త్వరలో దీని మీద కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్రపతికి, నేషనల్ ఎస్సీ కమిషన్ కి ఫిర్యాదులు చేస్తామని తెలియజేశారు. అలాగే పార్టీలకి అతీతంగా దళితులందరూ ఈ సంఘటనని తీవ్రంగా ఖండించాలని, చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని రాజమండ్రి నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## వాడపల్లి వెంకన్న అలయ నిత్య అన్నదాన పధాకానికి రూ. 50వేలు విరాళం

**కోత్తపేట మనసులో మాట మార్చి 5..** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి అలయ నిత్య అన్నదానపధకానికి వాడపల్లి గ్రామనికి చెందిన సరిదే భాను, కుటుంబ సబ్యులు రూ,50,116 విరాళం ని అలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రదర్ రావు కు అందజసారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయుంచి స్వామి చిత్రపటం అందజసారు.



# రోటరీ ఆవిర్భావం ప్రపంచానికి నూతన శకం ఆరంభం

### - డాక్టర్ గోపినాద్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** అంతర్జాతీయ రోటరీ సేవా సంస్థ ఆవిర్భావం ప్రపంచానికే కొత్త మార్గాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో మేలు చేసిందని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అన్నారు.రోటరీ ఆవిర్భవించి నూట ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందని ఇప్పటికీ అనేక లక్ష్యాలతో రోటరీ తన సేవ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చిందని డాక్టర్ గోపీనాథ్ గురువారం తెలిపారు . రోటరీ వివిధ సేవ కార్యక్రమాలను వివరించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానం చేసుకుంటూ అనేక సంక్షేమ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణలోనూ పెద్దపీట వేయడం ద్వారా సమాజానికి అద్భుతమైన ప్రయోజనం చేరుకూరిందని డాక్టర్ గోపీనాథ్ అన్నారు .రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ద్వారా గత మూడు దశాబ్దాలకు పైగా సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలను డాక్టర్ గోపి వివరించారు. సమాజానికి అవసరమైన ప్రధానంగా సకాలంలో రక్తాన్ని అందించేందుకు వీలుగా రోటరీ బ్లడ్ బ్యాంకు ను స్థాపించడంలో పి. డి. జి. డాక్టర్ ఎస్ వి ఎస్ రావు ఆలోచనకు అనుగుణంగా ఆనాడు సభ్యులందరూ సంఘటితంగా చేసిన కృషి ఫలించి నేడు వేలాదిమంది జీవితాలను కాపాడిన ఆత్మ తృప్తి కలిగిందన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ లోనే ఈ బ్లడ్ బ్యాంక్ ప్రత్యేక గుర్తింపు పొందడమే గాక పలువురికి మార్గదర్శకంగా నిలిచింది అన్నారు .ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నవీన్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి స్వీయ పర్యవేక్షణలో అద్భుతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడమే కాక అవసరమైన వారికి సకాలంలో. రక్తాన్ని అందించడంలో ఏ విధమైన జాప్యం లేకుండా తీసుకొన్న శ్రద్ధ ఫలితంగా వందలాది మంది కుటుంబాలకు మేలు జరిగిందన్నారు .



అదే విధంగా రోటరీ వృద్ధాశ్రమం ద్వారా ఎంతో మంది మహిళలకు గృహ వాతావరణం కల్పించడంలో ఆ కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్ కార్యదర్శి నేతి నాగేశ్వరరావు స్వీయ పరిరక్షణలో అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆత్మీయులు గా వ్యవహరిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోందని డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ఈ రోటరీ వృద్ధాశ్రమ ఏర్పాటులో అప్పటి క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛమైన నీటిని సేవించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవకాశం ఉంటుందన్న ఆశయంతో క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అచ్చంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన రోటరీ రక్షత నీటి ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది ప్రజలకు మంచినీరు అందిస్తూ ఆ గ్రామంలో రోటరీ వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చెలికాని సూర్యారావు ఈ అద్భుతమైన సేవలు నేటికీ అందిస్తున్నారని డాక్టర్ గోపి అన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా క్లబ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ టీవీ బాలకృష్ణ టీం తీసుకొని ఆనాడు నాటిన మొక్కలు నేడు పలు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలలో వృక్షాలుగా ఎదిగి అందరికీ రోటరీ పట్ల ఉన్న గౌరవాన్ని నిత్యము గుర్తు చేస్తూనే ఉంటుందని డాక్టర్ గోపీనాథ్ వివరించారు .హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్టు ద్వారా క్లబ్ ఆధ్వర్యంలో పి ఆర్ బాలికోన్నత పాఠశాలను దత్తత తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పనలో క్లబ్ సభ్యులు సహకారంతో ఆ కమిటీ చైర్మన్ చిరంజీవి రెడ్డి చేస్తున్న సేవలు విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడి పరీక్షల ఫలితాలను సైతం ప్రభావితం చేసి అత్యుత్తమ ర్యాంకులను సాధించిన పాఠశాలగా ఎదిగిందని అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న బాలికల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు ,వైద్య సేవలు అందించడంలో క్లబ్ సీనియర్ సభ్యులు లాస్య హాస్పిటల్ అధినేత డాక్టర్ త్రిమూర్తులు రాయుడు పలు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులను అందించడమే కాక ఆరోగ్య సలహాలను అందిస్తూ బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రస్తావించారు .రోటరీ బ్లడ్ బ్యాంకు అనుబంధంగా ఉన్న హెల్త్ కేర్ సెంటర్లో ఏర్పాటు చేసిన రోటరీ చేయూత భవన్ బడుగు బలహీన వర్గాల పిల్లలకు నిరాసురులైన వారికి ఆశ్రయాన్ని కల్పించడంతోపాటు వారి జీవిత రక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఆ కమిటీ చైర్మన్ డాక్టర్ మొండి రవికుమార్ టీం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ ఆశ్రయం పొంది చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు దేశ రక్షణకు అవసరమైన విభాగాలలో ఎంపికై వారి సేవలను కొనసాగించడం గొప్ప విషయమని ప్రస్తావించారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ ద్వారా స్పాన్సర్ చేసిన రోటరాక్ట్ మరియు ఇంటరాక్ట్ క్లబ్బుల ద్వారా పిల్లలకు చిన్నతనం నుండే సేవ చేయడం ద్వారా ఏ విధంగా సమాజానికి మేలు జరుగుతుందో అన్న విషయాన్ని పరిచయం చేస్తూ వ్యక్తిత్వ వికాసానికి నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో విద్యాంజలి పాఠశాల ,అక్షర స్కూల్, ఆదిత్య మహిళా కళాశాల, వనిత ఉమెన్స్ కాలేజీ లలో ఉన్న రోటరాక్ట్ కమిటీల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులు ,యువతి యువకులు సేవా భావం పెంపొందించడంలో జరుగుతున్న కృషి మేలు చేస్తోందని డాక్టర్ గోపి అన్నారు. క్లబ్ సీనియర్ సభ్యులు లంక సాయిబాబు ఆధ్వర్యంలో డ్రైవర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు అనేక పాఠశాలల్లో పలు శాశ్వత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నారని డాక్టర్ గోపీనాథ్ చెప్పారు .తమ క్లబ్ లోని సభ్యులందరూ సేవాభావం కలిగి ఉండడం రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ చేసుకున్న భాగ్యంగా డాక్టర్ గోపి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీటన్నిటికీ 1905 లో పాల్ పి హారీస్ అనే ఒక వ్యక్తి రోటరీ సంస్థను స్థాపించడం ద్వారా నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కోట్లాదిమంది రోటరీ సభ్యులుగా ఉంటూ ప్రతిరోజూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని డాక్టర్ గోపీనాథ్ గుర్తు చేశారు గోల్డెన్ జూబ్లీ క్లబ్బుకు చెందిన సీనియర్ సభ్యులు కాకినాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ కాదా వెంకటరమణ కార్యదర్శిగా డాక్టర్ రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక వారి ప్రసంగాలలో రోటరీ స్ఫూర్తితో తాము ఈ స్థాయికి ఎదిగామని సమాజ సేవకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించడం గొప్ప విషయం గా డాక్టర్ గోపీనాథ్ గుర్తు చేశారు .తమ క్లబ్బు కు చెందిన సీనియర్ సభ్యులు రెడ్ క్రాస్ రాష్ట్ర కమిటీ చైర్ పర్సన్ గా వైడి రామారావు బాధ్యతలు స్వీకరించడం గొప్ప విషయమని, అదేవిధంగా కంటి వైద్యుల రాష్ట్ర సంఘానికి అధ్యక్షులుగా నాయనా హాస్పిటల్ అధినేత డాక్టర్ రావుల శ్రీరామ్ కూడా బాధ్యతలు స్వీకరించడం తమ సభ్యులలో ఉన్న సేవాభావాన్ని స్పష్టం చేస్తోందని ఆయన చెప్పారు. రోటరీ సభ్యులలో అంకిత భావం సేవా భావం తో పాటు విద్య క్రీడా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి వాటి ద్వారా సమాజానికి మేలు చేకూరే విధంగా సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తూ ఉండటం రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారీస్ డాక్టర్ గోపినాథ్ తామిచ్చే భక్త్యాంజలిగా పేర్కొన్నారు.

## ఖాకీల వేటలో.. గంజాయి మూటలు..

**పిఠాపురం, ( మనసులో మాట) మార్చి 5 :** పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా అక్రమ గంజాయి గురువారం పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు జరిపిన మెరుపు దాడిలో సుమారు 92 కేజీల గంజాయిని 4బస్తాలతో స్వాధీనం చేసుకున్నారు.



వివరాల్లోకి వెళ్తే...పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పి. దొంతమూరు గ్రామ శివారులో ఉన్న జగనన్న కాలనీ ఎదురుగా గల పామాయిల్ తోటలో గంజాయి నిల్వ ఉంచినట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై తక్షణమే స్పందించిన పిఠాపురం రూరల్ ఎస్సై, జాన్ బాషా సిబ్బందితో కలిసి పిఠాపురం తాహసిల్దార్, విఆర్వోల సమక్షంలో సదరు ప్రాంతంలో ముమ్మర గాలింపు చేపట్టారు.

ఈ తనిఖీల్లో తోటలో దాచి ఉంచిన 4 గంజాయి బస్తాలను గుర్తించారు. వీటి బరువు 92 కేజీలుగా తేలింది. గుర్తు తెలియని వ్యక్తులు ఏదైనా వాహనంలో ఈ గంజాయిని తరలించి, ఇక్కడ రహస్యంగా దాచి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు తెలిపారు. నిందితులు ఎవరనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశామని, త్వరలోనే నేరస్తులను పట్టుకుని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**యువత భవిష్యత్తు భద్రమేనా?**

పిఠాపురం పరిధిలో ఏకంగా 92 కేజీల భారీ గంజాయి నిల్వలు పట్టుబడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. దొంతమూరు గ్రామంలో నివాస ప్రాంతాల సమీపంలోనే ఇంత పెద్ద మొత్తంలో మత్తు పదార్థాలు లభ్యం కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం గ్రామగ్రామాన గంజాయి వినియోగం వేళ్లూనుకుందని, యువత ఈ మత్తు ఊబిలో కూరుకుపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం పట్టుకోవడమే కాకుండా, విక్రయ గొలుసును పూర్తిగా తెంచేలా పోలీసులు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గంజాయి రవాణాపై నిరంతర నిఘా ఉంచి, మూలాలను అణిచివేస్తేనే తమ పిల్లల భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## రాయవరంలో పొలంబడి కార్యక్రమం..

**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 5 :** పిఠాపురం మండలంలోని రాయవరం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ‘పొలంబడి‘ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా రైతులకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి, ఆముదం, కుంకుడుకాయలను ఉపయోగించి ‘మట్టి ద్రావణం‘ తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ ద్రావణం పంటలకు రక్షణ కవచంలా పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వ్యవసాయ అధికారి గంగాధర్ మాట్లాడుతూ: “మట్టి ద్రావణాన్ని పిచికారీ చేయడం ద్వారా పంటలకు అవసరమైన పోషకాలు అందడమే కాకుండా, తెగుళ్ల మరియు పురుగులను సమర్థవంతంగా నివారించవచ్చు. ఇటువంటి సహజసిద్ధమైన పద్ధతులను అవలంబించడం వల్ల సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. నాణ్యమైన దిగుబడి సాధించడంతో పాటు భూసారాన్ని పెంపొందించుకోవచ్చు. తద్వారా పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చు“ అని వ్యవసాయ అధికారి గంగాధర్ వివరించారు. రైతులు పండించిన ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తయిన తర్వాత, అర్హులైన రైతులకు ఇండి గ్యాప్ గ్రూప్ సర్టిఫికేషన్ అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు





## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట సాధక్ లతో విస్తృత స్థాయి సమావేశం

**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 5..** కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ నివాసంలో జగ్గంపేట నియోజకవర్గం క్రియాశీలక సభ్యత్వాలు చేస్తున్న సాధక్ లతో ముఖ్య సమావేశంనిర్వహించబడిందిఈ సమావేశం ఎంపీ ఉదయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు అధ్యక్షతన జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల కోసం ఇతర రాజకీయ పార్టీలు చేయని విధంగా పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. తన వెంట తిరిగే కార్యకర్త ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల ఇన్సూరెన్స్ అందించే కార్యక్రమాన్ని దేశంలో మొట్టమొదటిసారిగా పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టారని తెలిపారు.గత సంవత్సరం కంటే ఈసారి జగ్గంపేట నియోజకవర్గంలో రెట్టింపు సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. దీనికి పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన క్రియాశీలక సాధక్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో కాకినాడ జిల్లాలో ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్స్

### - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి

**కాకినాడ( మనసులో మాట) మార్చి 5..** కాకినాడ జిల్లాలో ఈ రోజు (డే9) నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్2026 ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన పర్యవేక్షణలో ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. కేశవ రావు తెలిపారు.గురువారం బయాలజీ×, మ్యాథ్స్× (బి ), జువాలజి × మరియు వొకేషనల్ సంబంధిత పరీక్షలు నిర్వహించబడ్డాయి. జిల్లాలో మొత్తం 8,116 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించబడగా, అందులో 7,564 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. 552 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల నిఘా వ్యవస్థలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ ఘటనలు నమోదు కాలేదని వెల్లడించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. కేశవ రావు , జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు డా. జె. రాంబాబు (ఙజుజ1), వి. శ్రీనివాస్ (డి ఈ సి 2), డి.వి.కె. వర్మ (డి ఈ సి 3) పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను సమీక్షించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయా లు లేకుండా సజావుగా కొనసాగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు.

## బాణాసంచా కేంద్ర యజమానులు అరెస్టు

- వారి ఆస్తుల స్వాధీనానికి చర్యలు...
- నిబంధనలు కచ్చితంగా పాటించాలి...
- కాకినాడ ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి..



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 5..** రాష్ట్రంలో సంచలనం కలిగించి సుమారు 28 మందికి పైగా మృతులకు కారణమైన బాణాసంచా యజమానులను అరెస్టు చేసామని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ వెల్లడించారు. వీరికి సంబంధించిన ఆస్తులపై సంబంధిత తహశీల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు తెలియజేశామని పూర్తి వివరాలు వచ్చిన తర్వాత వాటిని స్వాధీనం చేసుకుని మృతులు, బాధిత కుటుంబాల వారికి ఇచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే కాకినాడ జిల్లాలో నిబంధనలు పాటించని, అనుమతించిన దానికంటే అధికంగా నిల్వ చేసిన బాణాసంచా కేంద్రాల తయారీదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో ఆ కేంద్రాలు మూసివేయడం కాకుండా వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

గురువారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి సామర్లకోట మండలం వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో బాణాసంచా పేలిన దుర్ఘటనలో యజమానులైన అడబాల అర్జున్ , అడబాల వీరబాబు వారి తండ్రి అడబాల శ్రీనివాసరావు (దుర్ఘటనలో చనిపోయారు)లపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు 28 మంది చనిపోగా, దుర్ఘటన జరిగిన స్థలంలోనే 20 మంది చనిపోవడం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. పరిమితికి మించి ముడి సరుకు కొనుగోలు చేయడమే కాకుండా అధిక శాతంలో నిల్వ పెట్టుకోవడంతో ఇది ప్రమాదవశాత్తు పేలి పోయి ఉండవచ్చని అనుకుంటున్నట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ నివేదిక రానుందని త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.

బాణాసంచా తయారు చేసే కేంద్రానికి గడువు ఈ ఏడాది మార్చి 37వ తేదీతో ముగుస్తుందని అందువల్ల వీరు అధిక శాతంలో తయారుచేసి విక్రయించాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ జువ్వ గుల్లలు, ప్లాస్టిక్ చిచ్చుబుడ్డి గుల్లలలో మందు గుండు పదార్థాలను అధికంగా నింపారన్నారు. ఈనెల మూడో తేదీన జగ్గంపేట మండలం మల్లిసాలలో జరిగే సింగారమ్మ తల్లి జాతరకు మందు గుండు సామాను అధికంగా ఆర్డర్ రావడం వల్ల ఎక్కువ సామాను కాల్చాలని నిర్ణయించి భారీగా ఈ తయారుచేసి పెట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. అధిక ఆర్డర్లు రావడం, లైసెన్స్ గడువు సమీపించడం, నిబంధనలు పాటించకపోవడం, అధిక మోతాదులో ముడి పదార్థాలు నిల్వ చేయడం, అనుభవం లేని కార్మికులని ఎక్కువ సంఖ్యలో నియమించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టుగా ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు. ఈ దుర్ఘటనపై సామర్లకోట మండల తహశీల్దార్ కె చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బాణాసంచా తయారీ కేంద్ర నిర్వాహకులు అడబాల అర్జున్, అడబాల వీరబాబులు గురువారం మధ్యాహ్నం సామర్లకోట రైల్వే గూడ్స్ షెడ్డు వద్ద రైలులో వెళ్లేందుకు వేచి ఉండడంతో గమనించిన పోలీసులు వారిని అరెస్టు ఎస్పి బిందు మాధవ్ చెప్పారు. వీరిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, సామర్లకోట సీఐ ఎకె క్రిష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# గుండువారిగూడెం లో సారా స్థావరాలపై పోలీసుల దాడి

- 50 లీటర్ల సారా స్వాధీనం, ముగ్గురు పై కేసు నమోదు
- 6000 లీటర్ల బెల్లంఊట ధ్వంసం
- పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**ఎటపాక( మనసులో మాట) మార్చి 5:** పోలవరం జిల్లా ఎటపాక మండలం లోని గుండువారిగూడెం గ్రామంలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఎటపాక సీఐ కన్నప్ప రాజు తన సిబ్బందితో కలిసి దాడులు జరిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశానుసారం మరియు చింతూరు ఏఎస్పీ శ్రీ బొడ్డు హేమంత్ పరిరక్షణలో ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా ఈరోజు ఎటపాక మండలం గుండు వారి గూడెం గ్రామంలో కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ దాడులలో సుమారు 50 లీటర్ల సారాను సీజ్ చేశామని, 6000 లీటర్ల బెల్లపు ఓటను ధ్వంసం చేసామని,అలాగే మూడు కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో ఉన్న అన్ని ద్విచక్ర వాహనాలను పరిశీలించి రికార్డులు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లో ఎటపాక సిఐ ఎం. కన్నప రాజు, ఎస్బి ఎక్స్ సిఐ డి.దుర్గాప్రసాద్,ఎటపాక ఎస్ఐ జి. అప్పలరాజు,మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీతో ఆర్థిక అభివృద్ధి పెరుగుదల



**కాకినాడ (మనసులో మాట) మార్చి 5..** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీపై శాసనసభలో వనమాడి కొండబాబు మాట్లాడుతూ పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీతో ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి పెరుగుదలకు తోడ్పాటు జరుగుతుందని, ఆంధ్ర రాష్ట్ర జనాభా ఐదు కోట్లకు తగ్గకుండా నిర్వహిస్తేనే తెలుగుజాతి శక్తివంతమైన జాతిగా నిలుస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శాసనసభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రవేశపెట్టిన పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీలో భాగంగా అమలు చేయబోతున్న జనాభా పెరుగుదల, ఉమెన్ ఎంపవర్మెంట్, చైల్డ్ కేర్ సెంటర్స్ ఏర్పాటు తదితర అంశాలపై వనవాడి కొండబాబు ప్రసంగిస్తూ పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ అమలపై ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జనాభా పెరుగుదలతోని రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి పెరుగుతుందని, ప్రపంచంలో తెలుగుజాతి శక్తివంతమైన జాతిగా నిలవాలంటే ఆంధ్ర రాష్ట్ర జనాభా 5 కోట్లకు తగ్గకుండా మేనేజ్మెంట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ అమలుపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రతి ఒక్కరూ సహకరించడం జరుగుతుందని, పూర్వకాలం పెద్ద కుటుంబాలకు అధిక ప్రాధాన్యత ఉండేదని, ప్రతి కుటుంబంలో ఐదుగురుకు మించి, 10 మంది వరకు సంతానం కలిగి ఉండేవారని, ఎక్కువమంది సంతానం కలిగి ఉన్న పెద్ద కుటుంబాలతో సంబంధాలు కలుపుకునే వివాహాలు జరిపించే వారిని, నేడు ఒకరు ఇద్దరు పిల్లలతోనే జీవనం సాగిస్తున్నారని, దీని వలన జనాభా తగ్గుదలతో పాటు కుటుంబాల మధ్య సత్సంబంధాలు అంతగా ఉండటం లేదని, జనాభా పెరుగుదలపై పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీలో భాగంగా జనాభా పెరుగుదలపై, ఉమెన్ ఎంపవర్మెంట్, చైల్డ్ కేర్ సెంటర్స్, షీ కాబ్స్, పింక్ టాయిలెట్స్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కొండబాబు పేర్కొన్నారు.

# అదిత్య లో ఉత్సాహంగా థండర్ థర్స్డే






**గండేపల్లి (మనసులో మాట) మార్చి 5..** గండేపల్లి మండలం సూరంపాలెం లో గురువారం అదిత్య విశ్వవిద్యాలయంలో స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ (ఎస్.ఏ.సి) ఆధ్వర్యంలో, అభినయ క్లబ్ నిర్వహిస్తున్న 'థండర్ థర్స్డే' మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ 'థండర్ థర్స్డే' కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోంది అని అన్నారు. ప్రతివారం నిర్వహించే ఈ కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక వ్యక్తీకరణ వేడుకలా మారింది. థండర్ థర్స్డే వేదికపై విద్యార్థులు పాటలు, నృత్యం, నాటకం, కవిత్వం, కథనాలు, మిమిక్రీ, స్టాండ్-అప్ కామెడీ, యాంకరింగ్, కళలు లేదా తాము కలిగిన ఏదైనా ప్రత్యేక ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శించవచ్చు. "ప్రతిభకు పరిమితులు ఉండవు" అన్న ఆలోచనతో ఈ వేదిక విద్యార్థులను ముందుకు నడిపిస్తుంది. ఈ కార్యక్రమం విద్యార్థులలో స్టేజ్ భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. వివిధ విభాగాల విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ద్వారా స్నేహభావం, సమన్వయం, సాంస్కృతిక వైవిధ్యం పెరుగుతుంది. అభినయ క్లబ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తోంది. ఈ క్లబ్ కోఆర్డినేటర్ డా. నీలిమ సమర్థవంతమైన నాయకత్వంలో విజయవంతంగా నిర్వహిస్తూ సోషల్ మీడియా ను సైతం షేక్ చేస్తుంది అనడంలో సందేహం లేదు. ఈ కార్యక్రమంలో డీన్. డా. డి. కిషోర్, అభిలాష్, సుమ, సుగంధి వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 10న కాకినాడలో మున్సిపల్ కార్మికుల

# జిల్లా మహాసభ జయప్రదం చేయండి!



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 05:** మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘ నాయకులు సాకా రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మస్టర్ ఆఫీసు వద్ద మార్చి 10న కాకినాడలో జరగనున్న జిల్లా మహాసభల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు కుప్పతెప్పలుగా పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 10న కాకినాడ జిల్లా మహాసభలోనూ, ఏప్రిల్ 26 నుండి 29 వరకు తిరుమలలో జరిగే రాష్ట్ర సమితి సమావేశాలలోనూ ఈ సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఏళ్ల తరబడి ఏఐటీయూసీ చేస్తున్న పోరాటం ఫలితంగా పిఠాపురం మున్సిపాలిటీలో కొత్తగా 40 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఈ కొత్త పోస్టుల నియామకాలు ఖచ్చితంగా యూనియన్ సంప్రదింపులతో, పారదర్శక పద్ధతిలో జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

పట్టణంలో వార్డులు పెరగడంతో సిబ్బందిపై పనిభారం పెరిగిందని, నియామకాలతో పాటు పర్మినెంట్ ఉద్యోగుల జీతాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాల వర్తింపు వంటి పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. అలాగే కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 12 గంటల పనిదినాల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ముత్యాల అప్పారావు, గూడుపు సత్యవతి, చెక్క అప్పలకొండ, పొట్నూరి నరేష్, ధనాల రాఘవ, ఏడిది మార్తా, చిటికెల దాసు, లంకా ప్రసాద్, యర్రంశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవ వేడుకలు



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 5..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. మహిళల మరియు బాలికల హక్కులు,సమానత్వం సాధికారిత న్యాయ అవగాహనపై 20 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో మహిళలు తెలుసుకోవలసిన విషయాలపై అవగాహన కల్పించారు. విద్య, న్యాయస్థానం,చట్టం,ఆరోగ్యం తదితర అంశాలపై విద్యార్థులు మహిళలకు ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడలలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా మణులను ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతిను మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సన్మానం ద్వారా సత్కరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి,డాక్టర్ సౌభాగ్య మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాల్య దశలో బాల్య వివాహాలకు ఎవరూ చేసికోరాదని సూచించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. విద్యార్థి దశ నుంచే సమాజాన్ని చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,ప్రముఖ న్యాయవాది బుగత శివ,డాక్టర్ సౌభాగ్య సరోజ,ఎంఈఓ వరలక్ష్మి,ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్,మెప్మా మేనేజర్ ప్రసాద్,ఆరోగ్య సిబ్బంది,ఐ సి డి ఎస్ సిబ్బంది,పలువురు విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# టమోటా కొనుగోలుకు మార్కెటింగ్ శాఖ చర్యలు



**పిఠాపురం మనసులో మాట మార్చి 5:** టమోటా ధరలు పతనం కావడం వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు ఉద్యాన శాఖ, మార్కెటింగ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తాటిపర్తి గ్రామం లో రైతుల వద్ద నుండి టమోటాలను కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా విక్రయించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తి రైతు సేవా కేంద్రంలో టమోటా పండించే రైతులతో పిఠాపురం ఉద్యాన అధికారి వై. సోమ రాజా శేఖర్, కాకినాడ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు గోవిందరాజులు, కృష్ణరావు గురువారం సమావేశమయ్యారు.

జిల్లా మార్కెటింగ్ అధికారి బి. భారతి ఆదేశాల మేరకు రైతుల వద్దకే టమోటా ట్రేలను సరఫరా చేసి, టాటా ఏస్ వాహనాల ద్వారా టమోటాలను కాకినాడ రైతు బజార్లకు తరలించి అక్కడ విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దీని ద్వారా రైతులు దళారుల బెడద నుంచి బయటపడి కొంతమేరకు అధిక ధరలకు టమోటాలను విక్రయించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

టమోటా రైతులు తమ ఉత్పత్తుల విక్రయం కోసం రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ గోవిందరాజులు (ఫోన్: 9581308666) లేదా తమ గ్రామంలోని వ్యవసాయ / ఉద్యాన సహాయకులను సంప్రదించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తి, చెందుర్తి, వన్నెపూడి, దుర్గాడ, కొడవలి గ్రామాల్లో సుమారు 250 ఎకరాల్లో టమోటా సాగు జరుగుతోందని తెలిపారు. ఈ సంవత్సరం రైతులు అధిక దిగుబడులు సాధించినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్పత్తి పెరగడం వల్ల ధరలు తగ్గాయని చెప్పారు. రైతులు పంట మార్పిడి పద్ధతులు అనుసరించి, కాలానుగుణంగా సరైన పంటలను ఎంపిక చేసుకోవడంలో ఉద్యాన శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. సమావేశం అనంతరం గ్రామంలోని టమాటా క్షేత్రాలను సందర్శించి రైతుల వివరాలు ఉత్పత్తి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభాస్, రైతులు దాసం నాగసత్యనారాయణ, కుంపట్ల లోవరాజు, భవిరిశెట్టి వీరబాబు, అడపా వీరబాబు, దాసం అయ్యప్ప పాల్గొన్నారు.



# హైస్కూల్ కు జనసేన కార్యకర్తలు విరాళం

**మండపేట (మనసులో మాట ) మార్చ్ 5..** ఇటీవల వెలగతోడు హైస్కూల్లో విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి వెళ్లిన సందర్భంగా గ్రామస్తులు సైన్స్ ఉపాధ్యాయుడు ఉందుర్తి వీర వెంకటరావును, విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను సైన్స్ లాబ్ నిర్వహణకు నిధులు అవసరమని కోరారు. ఈ సభలో ఉన్న జనసేన కార్యకర్తలు తాము రూ 10 వేలు సమకూర్చగలమని వాగ్దానం చేశారు. ఈ మేరకు బుధవారం వెలగ తోడు జనసేన కార్యకర్తలు పదివేల రూపాయలు నగదును పాలతోడు నీటి సంఘం అధ్యక్షులు బొబ్బిలి నాగేశ్వరరావు, వెలగతోడు పంచాయతీ వార్డు నెంబర్ రెడ్డి త్రిమూర్తులు, జనసేన క్రియాశీల కార్యకర్తలు బూసిపాక రాము, దేవరాజు శేషగిరిరావు లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొంటేని శ్రీనివాసరావు, సైన్సు ఉపాధ్యాయులు వీర వెంకట్రావు లకు అందజేశారు. ఈ నగదును సైన్స్ ల్యాబ్ నిర్వహణకు వినియోగించి, విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా చూడాలని కోరారు. నగదును అందజేసిన జనసేన కార్యకర్తలకు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకుల వీర్రాజు, యేసురాజు, సాయిబాబు, జనార్ధన రావు, వీరభద్రరావు, తారకం, కృపామణి, ఆనంద్, శ్రీహరి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

### వీరవరం-మర్లావ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తోట రవి, తోట గాంధీ 49 లక్షల వ్యయంతో ఎన్ఆర్జిఈఎస్ నిధులతో

# రోడ్డు పనులు ప్రారంభం



**కిర్లంపూడి,(మనసులో మాట) మార్చ్ 5..** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం నుండి మర్లావ గ్రామానికి వెళ్లే పుంత రోడ్డును రూ.49 లక్షల వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో తారు రోడ్డుగా అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,మర్లావ గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణ పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,తోట గాంధీ మాట్లాడుతూ వీరవరంమర్లావ గ్రామాలను కలిపే ఈ పుంత రహదారి చాలా కాలంగా దెబ్బతిని ఉండటంతో ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ తారు రోడ్డును నిర్మించడం ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగు పడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కూడా సులభమవుతుందని పేర్కొన్నారు. రహదారి అభివృద్ధి పనులు పూర్తయ్యాక స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. వీరవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు,కాతా పెద్దరాయుడు, యాళ్ల రాంబాబు,యామన వెంకటేశ్వరావు తదితర నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

### లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే

# జైలు శిక్ష తప్పదు..



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 5:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇందుకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇందిరానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బత్తుల జయరామ్ హెచ్చరించారు. గురువారం పిఠాపురంలోని పలు సచివాలయాల్లో పీసీ, పి ఎన్ డి టి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారికి 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయలు వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేస్తామన్నారు. ఎక్కడైనా అక్రమంగా పరీక్షలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తాళ్లూరులో ఘనంగా శ్రీకిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

**గండేపల్లి (మనసులో మాట) మార్చి 5..** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ శివారున శ్రీ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతనంగా నిర్మించబడ్డ పాఠశాలలో మొదటి సంవత్సరం వార్షికోత్సవం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కృతి కార్యక్రమాలు,ఆట పాటలతో విద్యార్థులు తల్లిదండ్రులు మధ్య ఆనందోత్సవాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమం అనంతరం ఆటపాటల్లో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా కార్యక్రమాల ద్వారా మానసిక ఉల్లాసం కలిగే విధంగా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా కరప గ్రామానికి చెందిన గద్వాజుల వీరాంజనేయ కుమార్ (కొండయ్య సిద్ధాంతి) కి దుస్సాలువా కప్పి సన్మానించి సత్కరించారు.



# ఆయిల్ మిల్లులపై విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



**పల్నాడు, మార్చి 5, (మనసులో మాట):** గుంటూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు నరసరావుపేటలో ఆయిల్ మిల్లులపై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో పలు ఆయిల్ మిల్లులపై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఆయిల్ మిల్లులు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించి, నూనె నమూనాల సాంపిల్స్ అధికారులు సేకరించారు. అధికారుల ఆకస్మిక దాడులతో కొన్ని మిల్లుల యజమానులు తమ మిల్లులకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు సమాచారం. అధికారులు సేకరించిన నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.

# వేతనాల చెల్లింపు కోసం విజయవాడలో ఆశా కార్యకర్తల ఆందోళన



**పల్నాడు, మార్చి 5, (మనసులో మాట):** ఆశా వర్కర్ల వేతనాలు విడుదల చేయాలని, గురువారం నిరసన బాట చేపట్టారు. అచ్చంపేట మండలం నుంచి ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నామని తాళ్ల చెరువు ఆశా కార్యకర్త రాణి తెలిపారు. ఉద్యోగ భద్రత, పేస్ స్కేల్ అమలు, ఈఎస్ఐ, పి ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నెలవారీ వేత్తనాలు చెల్లింపు జరగాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఆశా కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేశారు.

# యువతి ని మోసగించిన వ్యక్తి అరెస్ట్

**మండపేట (మనసులో మాట) మార్చ్ 5..** సామాజిక మాధ్యమాలు పరిచయాలు కొందరికి ప్రాణాల పై కి తెస్తుండటం...మరికొందరు ఆర్థికంగా మోసపోవడం... ఇంకొందరు ప్రేమ ఆకర్షణ లకు లోనై మోసపోవడం నిత్య కృత్యం గా మారింది. ఈ కోవలోనే మండపేట నియోజకవర్గం లో ఓ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకుమండపేట న్యూ కాలనీకి చెందిన ఎన్.శ్రీనివాస్ ఆత్రేయపురం మండలం వద్దిపర్రు లో వెటర్నరీ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. రాయవరం గ్రామానికి చెందిన ఓ యువతితో ఇంస్టా గ్రామ్ లో పరిచయమైంది. ప్రేమ వ్యవహారం నడిపి సన్నిహితం గా మెలిగారు. చివరికి గర్భవతిని చేశాడు. పెళ్లి చేసుకోమని యువతి నిలదీసింది. ఆమెనుండి తప్పించుకుంటూ తిరిగాడు. వేరే అమ్మాయితో వివాహం చేసుకుంటున్నాడని మోసపోయిన యువతి కి తెలిసింది. తనను నమ్మించి మోసం చేశాడంటూ రాయవరం పోలీసులను ఆశ్రయించింది. దీంతో రాయవరం ఎస్ ఐ సురేష్ యువకుడుని అదుపులో తీసుకుని అరెస్టు చేశారు. రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాలు ద్వారా ఏర్పడే పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

## బొమ్మూరు శాటిలైట్ సిటీలో
# విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్

- నెంబర్లు, రికార్డులు లేని 19 ద్విచక్ర వాహనాలు , మూడు ఆటోలు సీజ్
- 6 గురు పాత నేరస్తుల ఇళ్లు తనిఖీ
- జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న తూర్పు గోదావరి జిల్లా పోలీసులు
- సమస్యలు సృష్టించినా లేదా ప్రేరేపించినా అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు శాటిలైట్ సిటీలో పోలీసులు ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున పోలీసు అధికారులు, సిబ్బంది, స్టేట్ ఈగల్ టీం, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా టీములుగా ఏర్పడి విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. నెంబర్ లేని, రికార్డులు లేని ద్విచక్ర వాహనాలు 19, మూడు ఆటోలు సీజ్ చేశారు. అలాగే ఆరుగురు పాత నేరస్థుల ఇళ్ళను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలలో ప్రతి రోజు ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించినారు. ఈ క్రమంలో జిల్లాలోని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు నిర్వహించామన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులను ఉపేక్షించబోమని అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో బొమ్మూరు ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథం, స్టేట్ ఈగల్ టీం ఇన్స్పెక్టర్ సూర్య, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల భద్రత, చిన్నారుల చట్టాలపై
# విస్తృత అవగాహనా కార్యక్రమాలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా డీఎల్ఎస్ఏ- ఐసీడీఎస్ సంయుక్త ర్యాలీ
- డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 5:** నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఛైర్మన్ సూచనలతో మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రత, చిన్నారుల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించే దిశగా వివిధ కార్యక్రమాలు రూపొందించి సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి తెలిపారు. గురువారం సాయంత్రం రాజమహేంద్రవరం లోని పుష్కర్ ఘాట్ నుంచి దేవి చౌక్ వరకు ఐసీడీఎస్, డీఎల్ఎస్ఏ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీకి ముఖ్య అతిథిగా ఆమె హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు ఉద్యోగ బాధ్యతలతో పాటు గృహ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. మహిళలు కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ సమాజంలో ఇంకా వివక్ష ధోరణులు, దాడులు కొనసాగడం శోచనీయం అని అన్నారు. ఆడపిల్లలతో పాటు అబ్బాయిలకు కూడా సమానంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ బాధ్యత తల్లిదండ్రులు, సమాజం పంచుకోవాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రత కోసం అమల్లో ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ నెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భవ్య కిషోర్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టీ శ్రీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవన్ జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది, పోలీసులు, మహిళలు, డీఎల్ఎస్ఏ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల రక్షణ మనందరి బాధ్యత

- ఐసీడీఎస్ సీడీపీఓ దుర్గాదేవి



**పిఠాపురం మనసులో మాట మార్చి 5:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం యూ.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీసీ పి ఎన్ డి టీ చట్టం, కౌమార బాలికల ఆరోగ్యం'పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి గారి ఆదేశాల మేరకు, పిఠాపురం ఐసీడీఎస్ సీడీపీఓ సిహెచ్.ఎస్.కె. దుర్గాదేవి ఆధ్వర్యంలో క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా సీడీపీఓ దుర్గాదేవి మాట్లాడుతూ.. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణను నివారించి, బాలికల సంఖ్య తగ్గకుండా చూడటమే చట్టం ప్రధాన ఉద్దేశమన్నారు. 1994లో అమలులోకి వచ్చిన ఈ చట్టం 2003 సవరణల తర్వాత మరింత కఠినతరమైందని గుర్తుచేశారు. గర్భ పరీక్షలు కేవలం వైద్య అవసరాలకే చేయాలని, అల్ట్రాసౌండ్ సెంటర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు.
సీహెచ్ఓ టి. బాలత్రిపుర సుందరి మాట్లాడుతూ చట్ట ఉల్లంఘనకు పాల్పడితే ఎదురయ్యే శిక్షల గురించి వివరించారు. మొదటిసారి తప్పు చేస్తే 3 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా, మళ్లీ తప్పు చేస్తే 5 ఏళ్ల జైలు మరియు రూ. 50 వేల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే డాక్టర్ల మెడికల్ లైసెన్స్ కూడా రద్దవుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు పి. శ్వేత, సుష్మ, జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ బి. దుర్గారాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు సారమ్మ, వీరలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణ ప్రసాద్, క్రాఫ్ సోషల్ వర్కర్ చంద్రిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కౌమార బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన పొందారు.

## వైభవంగా ముగిసిన
# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 8వ వార్షికోత్సవ వేడుకలు

ఆలయం వద్ద భారీ అన్నదానం



**కిర్లంపూడి (మనసులో మాట) మార్చ్ 5..** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేయున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఎనిమిదో కల్యాణ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ముగిసాయి.స్వామివారి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,ఆలయ కమిటీ సభ్యుల మాట్లాడుతూ స్వామివారి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాముల వీరబాబు, శరకణం భద్రం,వేగి రామకృష్ణ, పాముల చంటిబాబు,పెంటకోట శ్రీరాములు, మళ్ల నాగు, నక్కా అప్పలరాజు,శరకణం తాతాజీ,గౌతు చిన్నా,యల్లపు నానాజీ,బొడ్డేటి గణపతి,లంక మూర్తి, నైదాన బాబ్జి,సంగన వెంకటేశ్వరరావు, మద్దాల రాంబాబు,కాళ్ళ పోలారావు పలువురు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చేనేతల సమస్యలు పరిష్కరించాలి

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ళ వినతి పత్రం అందజేత

మండపేట (మనసులో మాట ) మార్చ్ 5
అమరావతి లో బి.సి సంక్షేమం, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత ను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. చేనేతలకు రావలసిన పావలా వడ్డీ, రిబేటు, త్రిఫ్ట్ ఫండ్, ఇతర బకాయిలు ఉచిత కరెంట్ పై చేనేత మంత్రితో చర్చించారు. వీలైనంత త్వరగా చేనేతలకు రావలసిన బకాయిలను అందించి, వారిని ఆదుకోవాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి. జయ నాగేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.పి.సోడియా, ఐ.ఎ.ఎస్., కమీషనర్ జి.రేఖరాణి, తదితరులు ఉన్నారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు పంపిణీ



**భీమవరం, (మనసులో మాట) మార్చి 5 :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం నాగిడి పాలెం పంచాయితీ నాగేంద్రపురం హైస్కూల్ నందు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడైన నాగవర్ధిరాజు భీమవరం మండల అధ్యక్షుడు అశోక్ కలిసి పరీక్ష ఫ్యాడ్లు అందజేసినారు. ఈ దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సుమారు 12 ఏళ్లుగా అనేక ధార్మిక కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా పేద విద్యార్థులకు పుస్తకాలు ప్రతి సంవత్సరం ఫ్యాడ్లు అందజేస్తూ వస్తుందని, ఈనాటి విద్యార్థి విద్యార్థులకు స్వదేశీ భావజాలం చాలా అవసరం అని, అలా లేకపోతే దేశ విద్రోహ శక్తులతో కలిసి దేశద్రోహులుగా మారే అవకాశం ఉందని అందువలన స్వదేశీ భావజాలం కలిగి దేశం పట్ల ప్రేమ అభిమానాలు కలిగి ఉండాలని అన్నారు. ఈనాటి విద్యార్థులు దేశ భవిష్యత్తును నిర్మించే పనిలో భాగస్వాములు కావాలని అందుకు చదివే ఉత్తమ మార్గం అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ పాల్గొన్నారు.

## దృశ్య మాధ్యమం ద్వారా
## మహిళా సాధికారత, భద్రతపై జిల్లా పోలీసు శాఖ
# వినూత్న అవగాహన



**భీమవరం, (మనసులో మాట) మార్చ్ 5 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., గారి ఆదేశానుసారం జిల్లా పోలీస్ శాఖ నేడు ఒక వినూత్నమైన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం మరియు చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రధాన కేంద్రాలు మరియు విద్యాసంస్థల్లో "మహిళా సాధికారత లఘు చిత్రాలు మరియు మహిళా భద్రతా వీడియోల ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించారు. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.
ఈ ప్రదర్శనలో భాగంగా మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించి సాధించిన విజయగాథలు మరియు మహిళా హక్కుల ప్రాధాన్యతను చాటిచెప్పే స్ఫూర్తిదాయక చిత్రాలను ప్రదర్శించారు. ముఖ్యంగా ఆపద సమయాల్లో మహిళలు తమను తాము ఎలా రక్షించుకోవాలి, వేధింపులకు గురైనప్పుడు పోలీసు యంత్రాంగాన్ని ఎలా ఆశ్రయించాలి అనే అంశాలపై రూపొందించిన 'సేఫ్టీ వీడియోలు' వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వీడియోల ద్వారా 112, 100 మరియు సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై ప్రత్యక్ష వివరణ ఇచ్చారు. అలాగే, సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు మరియు వ్యక్తిగత భద్రతకు సంబంధించిన కీలక అంశాలను దృశ్య రూపంలో వివరించడం ద్వారా విద్యార్థినులు, మహిళల్లో గొప్ప చైతన్యం నెలకొంది.
ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మాట్లాడుతూ... సమాజంలో మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు, వారిని మానసికంగా బలోపేతం చేసేందుకు పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. మార్చి 8వ తేదీ వరకు కొనసాగే ఈ వారోత్సవాల్లో ప్రతి రోజూ ఒక ప్రత్యేక కార్యక్రమంతో మహిళా చైతన్యాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, మహిళా సంరక్షణ కార్యకర్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప


### మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు
- ఒక్క అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ సక్రమంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, మార్చి 05:** ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఉదయం 9 గంటలకే సెంటర్లు చేరుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ పరీక్షా కేంద్రం లోపలికి ఫోన్లు తీసుకురాకూడదన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్ లలో పాత సామాన్లు లేకుండా గదులను శుభ్రంగా ఉంచాలని, విశాలంగా, మంచి



గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, అన్ని సెంటర్ లలో బెంచీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని కలెక్టర్ ఆదేశించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా, పెద్ద అక్షరాలతో కనిపించేలా ప్రింట్ తీసి అతికించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ షాప్ సెంటర్లు మూయించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. 34 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఈఓ సుధాకర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో రెగ్యులర్ కింద 33,796, ప్రైవేట్ కింద 1975 విద్యార్థులు మొత్తం 35,771 మంది హాజరు కానున్నారన్నారు. 160 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8 కేంద్రాలను సమస్యాత్మక పరీక్ష కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి పి ఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.





## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలి

- జిల్లా ఎస్పీ తుషార్ దూడే పిలుపు

పలమనేరు మార్చి 5 (మనసులో మాట): సమాజ అభివృద్ధిలో యువత పాత్ర చాలా ముఖ్యమని వీరు మాదకద్రవ్యాల జోలికి పోకుండా స్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి పిలుపునిచ్చారు. పలమనేరులోని మదర్ తెరిసా విద్యాసంస్థలు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి పాల్గొని మాట్లాడుతూ... యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని చెడు అలవాట్లు జోలికి వెళ్లకుండా ఎదగాలని స్త్రీల భద్రత విషయంలో బాధ్యతతో వ్యవహరించాలని యువతకు పిలుపునిచ్చారు. ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎంబీఏ విద్యార్థులు ప్రదర్శించిన మారకద్రవ్యాల జోలికి పోవద్దు అనే ముకాభినయం స్క్రిప్ట్ అందరిని అలరించాయి. మదర్ తెరిసా యాజమాన్యం విద్యార్థులకు కొంతమంది ఉద్యోగస్తులకు ఉచితంగా హెల్మెట్ల పంపిణీ ఎస్పి తుషార్ దూడే చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడే తో పాటుగా ట్రైనీ ఐపీఎస్ తరుణ్ పావ, పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, సిఐలు మోహన్ రెడ్డి, రాంభూపాల్, ఎస్సైలు స్వర్ణ తేజ, హెచ్వోడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం చెత్త సేకరణలో ప్రజలే కీలకం

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- 489 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు



నగరంలో వంద శాతం చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళు_న్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా, తొలిదశగా 387 మైక్రో పాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు రాయించే ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5ఐ3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్లలో ఫీడ్ చేసుకుని, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరని సూచించారు. కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్నా.. కాలినడకన తిరుమలకు కవిత

- చేయని తప్పుకు నాలుగేళ్లు నరకం అనుభవించాను
- న్యాయం జరగాలని శ్రీవారిని మొక్కుకున్నాను
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడి



**తిరుమల (మనసులో మాట):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అలిపిరి నుండి కాలినడకన తిరుమల వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కవిత, అక్కడి నుంచి అలిపిరికి చేరుకున్నారు. నడక మార్గంలో ఆమెను చూసిన కొంతమంది ఆప్యాయంగా పలకరించారు. అలిపిరిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో చేయని తప్పుకు తాను నాలుగేళ్లు మానసిక వేదన అనుభవించానని అన్నారు. దేవుడి దయ వల్ల న్యాయస్థానం ఈ కేసును పూర్తిగా కొట్టివేసిందని హర్షం వ్యక్తం చేశారు. కేసు నుంచి విముక్తి లభిస్తే కాలి నడకన తిరుమల వస్తానని శ్రీవారికి మొక్కుకున్నానని, తన మొక్కు చెల్లించుకోవడం కోసం గురువారం తిరుపతికి వచ్చానని అన్నారు.

## గుండెపోటుపై ముందస్తు జాగ్రత్తలు చాలా అవసరం

- స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత. డాక్టర్ బషీర్

**ధర్మవరం మార్చి 01 (మనసులో మాట)..** గుండెపోటుపై ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గుండెపోటుపై (హార్ట్ ఎటాక్) అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ బషీర్ తో పాటు అనస్తియా డాక్టర్ అరుణ్, క్రిటికల్ కేర్ డాక్టర్ నియాజ్, డాక్టర్ రితీక్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బషీర్ తో పాటు డాక్టర్ అరుణ్, డాక్టర్ నియాజ్ మాట్లాడుతూ సర్వసాధారణంగా ఇప్పుడు 40 నుండి 50 సంవత్సరాల లోపు ఉన్నవారికి గుండె పోటుతో రావడం మృతి చెందడం జరుగుతోందన్నారు. ఎదనొప్పి, చాతి నొప్పి వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా అది చిన్నదైనా సరే అనుకూలం ఉన్నచోట వెంటనే వైద్య చికిత్సలు




అందించుకోవాలన్నారు. ఒకవేళ ముందస్తుగా గుండెపోటు అని తెలిస్తే మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్య వైద్య చికిత్సలు పొందాలని తెలిపారు. లేనియెడల గుండెపోటు ముదిరితే మృతి చెందడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ ఉన్నవారు రైలు, బస్సు, సొంత వాహనం, విమానములలో ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా మందులతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరు శ్రద్ధ వహించాలని తెలిపారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రమాదం తప్పదని తెలిపారు. కుటుంబ యజమాని ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా బాగుంటుందని తెలిపారు. మంచి ఆహారం అలవాట్లు చిన్న వయసు నుంచి నేర్చుకోవాలని తెలిపారు. ఇక ఆల్కహాల్, షుగర్, సిగరెట్లు, త్రాగే వాళ్ళకి హార్ట్ ఎటాక్ వస్తుందని తెలిపారు. ఈ అలవాట్లు ఉన్నవారు వెనివెంటనే అన్ని మానుకోవాలని తెలిపారు. ఇక సి పి ఆర్ పద్ధతిపై అందరూ అవగాహన ఉంటే చాలా మంచిదని తెలిపారు. రక్తనాళాలు గడ్డకడితే మృతి చెందడం ఖాయమన్నారు. కావున వాకింగ్ తప్పనిసరి ఉండాలని తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ విధానమును ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది దిల్దార్, బాబా ఫక్రుద్దీన్, సిస్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన- జిల్లా కలెక్టర్

**పలమనేరు ఫిబ్రవరి 5( మనసులో మాట)** : పలమనేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్చిత్తూరు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ( డి ఆర్ ఎస్ సి ) చైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఏఎస్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుషార్ దూడి , రవాణా శాఖ ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో కలిసి పలమనేరు వద్ద



పల్లరుచులు హోటల్ ఎదురుగా ఎన్ హెచ్ 69 రహదారిపై జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రధాన అంశాలు:బెంగళూరు కేఆర్ పురం నుండి వస్తున్న కే ఏ 02 ఎం ఎన్ 7132 నంబర్ గల కారు, ఏపీ 07టీజె2121 నంబర్ గల లారీ వెనుక భాగాన్ని ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమయంలో కారు వేగం సుమారు 130 కిలోమీటర్లు ప్రతిగంటగా నమోదైనట్లు గుర్తించారు.ప్రమాద ప్రదేశంలో తక్షణ భద్రతా చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఎ ఐ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రమాద ప్రాంతానికి 500 మీటర్ల ముందుగానే కనీసం 5 హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని సరుకు వాహనాల వెనుక భాగంలో రియర్ అండర్ రన్ ప్రొటెక్షన్ డివైస్ ( ఆర్ యుపి డి ) / భద్రతా గ్రిల్లులు తప్పనిసరిగా అమర్చేలా రవాణా శాఖకు ఆదేశాలు జారీ చేశారు. టోల్ గేట్ల ద్వారా వెళ్లే వాహనాల వివరాలను ఉపయోగించి వాహన యజమానులకు భద్రతా గ్రిల్లులు అమర్చాలని సందేశాలు పంపించాలని సూచించారు. పోలీస్, రవాణా శాఖ ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు సమన్వయంతో పని చేసి ఈ చర్యలను అత్యవసరంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. ఏ మధుసూదన్ రావు, డి.ఎస్.పి దేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా విద్యా విలువలు కాపాడాలి



**ధర్మవరం మార్చి 05 (మనసులో మాట)..** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని విద్యా విలువలు కాపాడే విధంగా కృషి చేయాలని వివిధ ప్రభుత్వ కళాశాలల మహిళా ప్రిన్సిపాల్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి ఒకరినొకరు కృతజ్ఞతాపూర్వకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలుపుకున్నారు. మహిళలు అందరూ తమ తమ హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ బాలికల ప్రిన్సిపాల్ వనిత వాణి, జూనియర్ కళాశాల బాలుర ప్రిన్సిపాల్ ప్రశాంతి తో పాటుపలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్ల ను పరిష్కరించాలని ఈనెల.6.7 తేదీలలో రిలే నిరాహార దీక్షలు, సిఐటియు

**ధర్మవరం మార్చి 05 +మనసులో మాట)..** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, స్థానిక పట్టణ మున్సిపల్ పారిశుద్ధ్య విభాగానికి చెందిన కార్మికులు వారి డిమాండ్లను పరిష్కారం చేయాలని, ఈనెల 6. 7. తేదీలలో, రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని స్థానిక మునిసిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు, పట్టణ ఒకటవ పి ఎస్ సిఐ నాగేంద్ర ప్రసాద్ కు వినతిపత్రాలు సిఐటియు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా



మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏం బాబూ, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, మాట్లాడుతూమున్సిపల్ కార్మికుల ప్రధాన డిమాండ్, జీవో ఆర్ టి నెంబర్ 1615 ప్రకారం జీతాలు చెల్లించాలని, డి ఏ, మధ్యంతర భృతి ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ జీతాలు .. అక్రమ తొలగింపులు ఆపాలని తెలిపారు పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,తదితర డిమాండ్ల సాధన కోసం, రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు, చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ కన్వీనర్ పెద్దక్క, వెంకటేష్ రామకృష్ణ, పాల్గొన్నారు.

## దాతల సహకారంతోనే ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలను నిర్వహించుట. శ్రీ సత్య సాయి సేవా సమితి



ధర్మవరం మార్చి 05 (మనసులో మాట) దాతల సహకారంతోనే ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శ్రీ సత్యసాయి సేవా సమితి పిఆర్టి సర్కిల్ ధర్మవరం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు బిస్కెట్లను 150 మందికి పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ అల్పాహార సేవా కార్యక్రమానికి దాతగా పెనుకొండ వీఆర్వో బాలయ్య నిర్వహించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సత్య సాయి సేవ సమితి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఇటువంటి సేవాసమితి ధర్మారంలో ఉండడం రోగులకు వరం లాగా మారిందని తెలుపుతూ, ఆసుపత్రి తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు ఆపం

- 7వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు. జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్

**ధర్మవరం మార్చి 05 (మనసులో మాట)..** మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ దీక్షా శిబిరం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు



పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు, దీక్షలో జల్లా కార్తీక్, జుజారు నాగరాజు, శ్రీనివాసులు, దారా పోతులయ్య, కాచర్ల రాజు, జిమ్ పృథ్వి, యాదవ్ నాగరాజు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో అన్నదానం

**ధర్మవరం మార్చి 05 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం జ్వాలా పురం గ్రామానికి చెందిన కీ. శే. శ్రీ మతి ఉమ్మడి పార్వతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా భర్త ఉమ్మడి సీతారామి రెడ్డి సహకారం తో ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కుటుంబ సభ్యులు నారాయణ రెడ్డి పద్మావతి సాయి నాథ రెడ్డి ప్రభావతి, రమణా రెడ్డి పద్మజ తదితరులు పాల్గొని శ్రీ మతి ఉమ్మడి పార్వతమ్మ కు ఘనంగా నివాళులు అర్పించారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 6 మార్చి 2026


# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**కడియం విచారణ పూర్తి..**

**దానం విచారణ 7కు వాయిదా**



**హైదరాబాద్, మార్చి 5:** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# తెలంగాణలో భారీ వర్షాలు




- మార్చి 18 లేదా 19 తర్వాత భారీ వానలు
- అప్పటి వరకు తప్పని భానుడి భగభగలు
- వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు

**హైదరాబాద్, మార్చి 5 :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో వాతావరణం అనూహ్యంగా మారనుంది. మార్చి మధ్య వరకు భానుడి భగభగలు కొనసాగనుండగా.. ఆ తర్వాత అకాల వర్షాలు పలకరించనున్నాయని వాతావరణ శాఖ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ముదిరిపోతున్నాయి. మార్చి 18వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకు చేరవచ్చు. హైదరాబాద్ నగరంలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుంచి 37 డిగ్రీల మధ్య నమోదు కానున్నాయి. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య ప్రజలు అనవసరంగా బయటకు రాకూడదని.. ముఖ్యంగా వృద్ధులు , చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తూ మార్చి 18 లేదా 19వ తేదీ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈసారి కురిసే వర్షాలు గత ఫిబ్రవరిలో వచ్చిన వానల కంటే తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పంట కోత దశలో ఉన్న రైతులు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది తెలంగాణలో వాతావరణ మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఫిబ్రవరి రెండో వారం నుంచే వేసవి ఛాయలు మొదలవ్వడం, మళ్ళీ నెలాఖరులో అకాల వర్షాలు ముంచెత్తడం దీనికి నిదర్శనం. ఈ ఏడాది ఎల్-నినో ప్రభావం వల్ల సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఉష్ణోగ్రతల పెరుగుదల దృష్ట్యా రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేశారు. ఎండల వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా నిమ్మరసం, కొబ్బరి నీళ్లు వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం



**హైదరాబాద్, మార్చి 5:** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్‌సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

## నేటి నుంచి 'ప్రజాపాలన'

**హైదరాబాద్, మార్చి 5 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ నేటి నుంచి సరికొత్త దశకు చేరుకోనుంది. ఈ నెల 6 నుంచి 15 వరకు పది రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్ధ్యం, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా 'నోడల్ సెల్'ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ క్షేత్రస్థాయి పురోగతిపై నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేపు (మార్చి 6న) ఉమ్మడి జిల్లాల స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల అధ్యక్షతన సన్నాహక సమావేశాలు నిర్వహించి, కార్యాచరణను ఖరారు చేయనున్నారు. ఈ 10 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పత్రాలు మరియు పురస్కారాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం వంటి అంశాలకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ డ్రైవ్‌ను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

## ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

**హైదరాబాద్, మార్చి 5:** నగరంలోని టోలిచౌకీలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఐదంస్తుతల భవనం నుంచి పడి పలువురు కార్మికులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్.. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు పైనుంచి కిందకు పడిపోయారు. దాంతో ముగ్గురు అడికక్కడే మృతిచెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. టోలిచౌకీలో జరిగిన ప్రమాదానికి సంబంధించి బిల్డింగ్‌కి జీ౦2 మాత్రమే పర్మిషన్ ఉన్నట్టుగా గుర్తించారు. ఈ విషయంపై షేక్ పేట్ ఎమ్మార్వో స్పందించారు. 'మిగతా ఫ్లోర్లకు పర్మిషన్ లేనందున బిల్డింగ్‌ని సీజ్ చేయబోతున్నాం. ఇద్దరు ఇక్కడికి ఇక్కడే మృతి చెందారు. ఇంకొకరు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మొత్తం ముగ్గురు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న ఓలివ్ హాస్పిటల్‌లో చేర్చాం. మృతి చెందిన మృతదేహాలను ఉస్మానియా



# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

**కాంగ్రెస్ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి**

- ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించని స్వతంత్ర అభ్యర్థి
- చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు
- సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం



**హైదరాబాద్, మార్చి 5:** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.

### చివరి రోజు కోలాహలం

కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

# కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

**హైదరాబాద్, మార్చి 5:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ప్రజాపాలన ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి5:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం చేశారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, మార్చి 5:** హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. అలాగే చర్లపల్లిని అత్యాధునకంగా తయారు చేశామని అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సాగుతున్నాయని అన్నారు.

# ఖమేనీ మృతికి భారత్ సంతాపం

**రాయబార కార్యాలయంలో విక్రమ్ మిస్రీ సంతకం**

**న్యూఢిల్లీ, మార్చి 5:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లిన భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ భారత్ తరపున సంతాప సందేశాన్ని రాశారు. అనంతరం ఇరాన్ రాయబారితో మిస్రీ మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితులపై వారు చర్చించారు. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు దాడిచేసి ఆ దేశపు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హతమార్చాయి. దాంతో పొరుగు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. దాడులు, ప్రతిదాడులతో మధ్యప్రాచ్యం దద్ధరిల్లుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో జీవనాడి లాంటి హార్ముజ్ జలసంధిని మూసివేసింది.

# ఏసీబీకి చిక్కిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగి

**హైదరాబాద్, మార్చి 5:** జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో అకౌంట్ సెక్షన్ విభాగంలో ఎగ్జామినర్‌గా పనిచేస్తున్న సూర్య వంశీ సంతోష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిటీ రేంజ్ 2 ఏసీబీ అధికారులు కార్యాలయంపై మెరుపు దాడి చేసి రూ.35 వేలు లంచం తీసుకున్న ఎగ్జామినర్‌ను పట్టుకున్నారు.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతులను ఉన్నతాధికారులకు పంపాలని కోరగా అందుకు రూ.40 వేలు డిమాండ్ చేసి రూ.35వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఎగ్జామినర్‌ను పట్టుకుని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరుచగా జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

# మంగపేటలో 39 డిగ్రీలు నమోదు

**హైదరాబాద్, మార్చి 5:** తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మంలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రక్షాళన పేరిట రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి ధ్వజం
- నాగోల్ వద్ద మూసీ పరివాహక ప్రాంతాల పరిశీలన



**హైదరాబాద్,మార్చి 5:** మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్‌ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్‌ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్‌ఎస్



ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# త్వరలో కొత్త రాజకీయ పార్టీ

- 'తెలంగాణ ఫస్ట్' నినాదంతో ముందుకు..
- జాగృతి అధ్యక్షురాలు కవిత
- లిక్కర్ కేసు కొట్టేయడంతో శ్రీవారి సేవలో..



**తిరుపతి, మార్చి 5:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్‌ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

**ప్లాట్ల పేరుతో జనానికి కుచ్చుటోపీ**



**హైదరాబాద్, మార్చి 5:** హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్స్ట్రక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ చేశారు . మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు. అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్స్ట్రక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్ళారా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు. 2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజక వర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు. తిరిగి హైదరాబాద్ కు చేరుకొని కొద్ది రోజులు బీజేపీలో చేరాడు. తర్వాత కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తానంటూ టీడీపీ, వైసీపీ ముఖ్యనేతలతో లాబీయింగ్ చేశాడు. కానీ అవేవి పని చేయలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాలేదు. 2019, 2024 ఎన్నికల్లో దాదాపు 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశాడు సుధాకర్. అప్పటివరకు తాను సంపాదించిన దానితో పాటు ప్లాట్ల పేరుతో జనం నుంచి వసూలు చేసిన డబ్బును కూడా ఎన్నికలలో ఖర్చు పెట్టేసాడు. దీనితో ఇంకేముంది జనం ముందు దోషిగా నిలబడ్డాడు. పసుపులేటి సుధాకర్ పై గతంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నయీంకి బినామిగా పని చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే కొందరు ప్రముఖ రాజకీయ నేతలతో సన్నిహిత సంబంధాలను అడ్డం పెట్టుకొని త్రిపురా కన్స్ట్రక్షన్స్ కంపెనీని ఏర్పాటు చేశాడు. అయితే ప్లాట్ల విక్రయాల్లో జనం నెత్తిన కుచ్చుటేపి పెట్టేసాడు. దీంతో లబోదిబో అంటున్నారు బాధితులు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# సిద్దిపేట జిల్లాలో 99 రోజుల ప్రణాళిక విడుదల

- నాలుగు దశల్లో వైద్య సేవలు అందించనున్న యంత్రాంగం
- మహిళలు, విద్యార్థులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
- ప్రజల ముంగిటకే నిపుణులైన డాక్టర్ల సేవలు: డీఎంహెచ్ఓ ధనరాజు



**మనసులో మాట - సిద్దిపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న 99 రోజుల "ప్రజాపాలన ఉ ప్రగతి ప్రణాళిక" నేపథ్యంలో సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజు జిల్లాలో చేపట్టబోయే ఆరోగ్య కార్యక్రమాల ప్రణాళికను వెల్లడించారు. ఈ కార్యక్రమాలు మార్చి 6 నుండి జూన్ 12 వరకు జిల్లాలో విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా మొత్తం నాలుగు దశల్లో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శిబిరాలు, గ్రామస్థాయి అవగాహన సదస్సులు, ప్రత్యేక వైద్య నిపుణుల చేత పరీక్షలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### మొదటి దశ: మార్చి 6 నుండి మార్చి 31 వరకు

ఈ దశలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్య నిపుణుల బృందాలు పాల్గొని ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తాయి. గైనకాలజీ, ఆర్థోపెడిక్, చిన్నపిల్లల వైద్యం, డెంటల్, కంటి వైద్యులు సేవలు అందిస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 నుండి మార్చి 31 వరకు మహిళలకు ప్రత్యేక ఆరోగ్య సేవలు ఉంటాయి. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య విధాన పరిషత్ సిబ్బంది, ఆర్‌బీఎస్‌కే బృందాల సమన్వయంతో ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు చేస్తారు. స్వచ్ఛంద సంస్థలు, యువత, ఉద్యోగులకు సీపీఆర్ పై శిక్షణ, రక్తహీనత పరీక్షలు, రుతు సంబంధ సమస్యలు, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తారు.

### రెండవ దశ: ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 15 వరకు

ఈ దశలో జిల్లాలోని అన్ని ఉపకేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అసంక్రమిత వ్యాధులు, క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుండి 11 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. ఏప్రిల్ 6న ఆహార భద్రతపై ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుతారు. ఏప్రిల్ 8న సబ్ జైల్ ఖైదీలు, ట్రక్ డ్రైవర్లు, ట్రాన్స్‌జెండర్లకు హెచ్ఐవి అవగాహన కల్పిస్తూ పరీక్షలు చేస్తారు. ఏప్రిల్ 9న సేఫ్ మదర్ డే సందర్భంగా గృహ సందర్శనలు చేస్తారు. ఏప్రిల్ 10న ఎండల వల్ల వచ్చే సమస్యలపై అవగాహన కల్పిస్తూ ఓఆర్ఎస్ పంపిణీ చేస్తారు. ఏప్రిల్ 11న మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తారు.

### మూడవ దశ: ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు

ఈ దశలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అంటువ్యాధులు, కీటకజనిత వ్యాధులు, క్షయవ్యాధి నియంత్రణపై దృష్టి సారిస్తారు. ఎండాకాలంలో సంభవించే ఆరోగ్య సమస్యల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### నాల్గవ దశ: మే 16 నుండి జూన్ 12 వరకు

చివరి దశలో ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. క్షేత్రస్థాయిలో గృహ సందర్శనల ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన వారిని పెద్ద ఆసుపత్రులకు పంపిస్తారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని విస్తృతం చేయడం, మహిళల రుతు సంబంధ సమస్యల గుర్తింపు, మాతా-శిశు ఆరోగ్యంపై చర్యలు చేపడతారు. సీజనల్ వ్యాధుల నివారణ, ఆహార భద్రత, మానసిక ఆరోగ్యంపై ప్రచారం చేస్తారు. వృద్ధుల ఆరోగ్య సమస్యల గుర్తింపు, సీపీఆర్ శిక్షణ విస్తరణ, రికార్డుల నిర్వహణ చేపడతారు. పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారు. గర్భిణీలు, తల్లులు, విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు కూడా నిర్వహిస్తామని డాక్టర్ ధనరాజు తెలిపారు.





# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్
- రంజాన్ సందర్భంగా మసీదు పరిసరాల శుభ్రం, వీధి దీపాల ఏర్పాటు
- పిట్టల వాడలో పగిలిన పైపులైనుకు తక్షణమే మరమ్మతులు
- మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

**జమ్మికుంట, మార్చి 05 (మనసులో మాట):**

జమ్మికుంట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఐదవ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులతో మమేకమై పనిచేస్తున్నారు. గురువారం వార్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలపై దృష్టి సారించారు. అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించే క్రమంలో భాగంగా, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేపట్టిన వేళ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మసీదు పరిసరాలను బాగు చేయించారు. అక్కడ పేరుకుపోయిన మట్టి కుప్పలను మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి జేసీబీ, ప్రోక్లిన్ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించారు. మున్సిపల్ సిబ్బందితో మసీదు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించడంతో పాటు అక్కడ కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేయించారు.

ముఖ్యంగా పిట్టల వాడకు ప్రతిరోజూ సరఫరా అయ్యే తాగునీరు పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతుండగా, మున్సిపల్ ఏఈ వికాస్ తో మాట్లాడి తక్షణమే మరమ్మత్తులు చేయించారు. కౌన్సిలర్ వెంట యువజన నాయకులు ఎలగందుల రాజేష్, రాయిళ్ళ సాయికుమార్, రోమల రాజ్ కుమార్, దాసరి రామ్మూర్తి, జమీర్, అక్బర్ షా, అబ్బాస్, సప్పిడి రాజయ్య ఉన్నారు. వీరితో పాటు మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, జవాన్ రాజు పిట్టర్, వాటర్ బాయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టోలీచౌకి భవన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

**నిర్మాణంలో ఉన్న భవనం కూలి పలువురు కార్మికుల మృతి**

**బాధితులకు తక్షణ వైద్య సాయం అందించాలని అధికారులకు సూచన**

**భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని డిమాండ్**



**టోలీచౌకి, మార్చి 05:** టోలీచౌకి భవన ప్రమాద స్థలాన్ని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పరిశీలించారు. టోలీచౌకి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనంలో కర్రల నిర్మాణం కూలిపోవడంతో కార్మికులు కిందపడిపోయి పలువురు మృతి చెందారు. కొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘోర ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందేలా అధికారులతో మాట్లాడారు. భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**నియోజకవర్గ అభివృద్ధి పనులపై సీఎంకు వినతిపత్రం సమర్పణ**

**చేవెళ్ల, మార్చి 05 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనకు వినతిపత్రం సమర్పించారు. చేవెళ్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణాలు, తాగునీటి సమస్యల పరిష్కారం గురించి చర్చించారు. విద్యా, వైద్య సదుపాయాల విస్తరణ వంటి ముఖ్యమైన అంశాలపై ముఖ్యమంత్రితో విస్తృతంగా మాట్లాడారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

**108 కలశాలతో వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు**

**వెండి చీర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

**వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా హోమాలు**



**జమ్మికుంట, మార్చి 05 (మనసులో మాట):**

జమ్మికుంట పట్టణంలోని ఆర్యవైశ్యుల కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం 30వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుండే వాసవి మాతకు 108 కలశాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని వెండి చీరతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సూక్త, దేవి సూక్త, దుర్గసూక్త పారాయణాలు జరిగాయి. అనంతరం వాసవి మాత మూల మంత్ర హవనాలు, హోమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముక్క కాశయ్య చారిటబుల్ ట్రస్టు సభ్యులు, వాసవిసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

**శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి**

**బేగంపేట రైతు వేదికలో సాగు విధానాలపై అవగాహన**

**మెలకువలు, సస్యరక్షణ చర్యలపై రైతులకు దిశానిర్దేశం**



**బెజ్జంకి, మార్చి 05 (మనసులో మాట):**

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామంలో గల రైతు వేదికలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు సాగులో మెలకువలు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు సందేహాలను రైతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంతోష్, బీటీఎం శ్రీనివాస్, ఏటీఎం సాయి చరణ్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

# కేతనపల్లి మున్సిపల్ పీఠం మాకే దక్కాలి: జాడి యేసయ్య


**ప్రజల తీర్పును గౌరవించి పదవిని బేషరతుగా అప్పగించాలని డిమాండ్**

**మంత్రి వివేక్ వెంకటస్వామి కుటిల రాజకీయాలపై మాజీ ఎంపీపీ విమర్శలు**

**టీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని వెల్లడి**

**జైపూర్, మార్చి 05 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కేతనపల్లి మున్సిపాలిటీలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మాజీ ఎంపీపీ టీఆర్ఎస్ నాయకులు జాడి యేసయ్య కోరారు. ఛైర్మన్ పదవిని బేషరత్‌గా అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. జైపూర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీతో కలిసి టీఆర్ఎస్ పోటీ చేసిందని తెలిపారు. మొత్తం 22 వార్డుల్లో 14 మంది కౌన్సిలర్లు గెలుపొందడం ద్వారా స్పష్టమైన ఆధిక్యం సాధించామని పేర్కొన్నారు.



మెజారిటీకి అనుగుణంగా తమ కూటమి సభ్యులే మున్సిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ పదవులకు ఎన్నిక కావాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ ప్రక్రియను సజావుగా సాగనివ్వకుండా అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఉద్రిక్తతలు సృష్టించి మాజీ ఎంపీ బాల్క సుమన్ తో పాటు పలువురు నాయకులపై కేసులు పెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కుటిల రాజకీయాలకు పాల్పడుతూ టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టించడం సరికాదని అన్నారు.

సౌమ్యుడిగా పేరున్న మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా ఇలాంటి రాజకీయాలకు పాల్పడుతున్నారా అనే సందేహం ప్రజల్లో కలుగుతోందని యేసయ్య పేర్కొన్నారు. ప్రజా తీర్పును గౌరవించకపోతే ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తారని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి రైతుల సమస్యల పరిష్కారంపై మంత్రి దృష్టి సారించాలని ఈ సందర్భంగా జాడి యేసయ్య కోరారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**మార్చి 6 నుండి 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ అమలు**

**వార్డుల వారీగా పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి**

**అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన కమిషనర్ అశ్రిత్ కుమార్**



**మనసులో మాట - సిద్దిపేట**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ఉ ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి పనుల తీరుపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మార్చి 6 నుండి జూన్ 12 వరకు ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడటమే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మార్చి 6 నుండి 15 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఇందులో భాగంగా మొదటి రోజు బస్టాండ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి, పారిశుద్ధ్య పనులపై ప్రతిజ్ఞ చేయించనున్నారు. రెండో రోజు ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని శుభ్రం చేయాలని సూచించారు. కార్యాలయంలోని పాత రికార్డులను సరిచేయడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. మూడో రోజు ఇంటింటి చెత్త సేకరణను 100 శాతం పూర్తి చేయాలని, నాలుగో రోజు 5 కిలోమీటర్ల రన్ నిర్వహించడంతో పాటు ఈ-వేస్ట్ సేకరణ చేపట్టాలని చెప్పారు.

ఐదో రోజు ప్రధాన కూడళ్లలో వేస్ట్ టు ఆర్ట్ ఏర్పాటు, కాలువల్లో మట్టి తొలగింపు పనులు చేపట్టనున్నారు. ఆరో రోజు హోటళ్లు, టాయిలెట్ల తనిఖీతో పాటు "విమెన్ ఫర్ ట్రీస్" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఏడో రోజు ప్రజాప్రతినిధులకు శిక్షణ, బల్క్ వేస్ట్ జనరేటర్లకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూచించారు. ఎనిమిదో రోజు నీటి నిల్వ కేంద్రాల శుభ్రత, 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తొమ్మిదో రోజు నర్సరీల సందర్శన, జంతు జనన నియంత్రణ పనులు చేపడతారు. పదో రోజు ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పీపీఈ కిట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. పట్టణ అభివృద్ధి కోసం సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.





# టీఎన్జీవో సభ్యత్వ నమోదు జోరు

- **సభ్యత్వమే సంఘానికి అసలైన పునాది.. దారం శ్రీనివాస్ రెడ్డి**
- **వివిధ శాఖల్లో ఉత్సాహంగా సాగుతున్న కార్యక్రమం**

**కరీంనగర్, మార్చి 05 (మనసులో మాట):**

తెలంగాణ ఎన్జీవో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతోంది. గురువారం వైద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా ట్రెజరీ శాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వం తీసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు గోవిందపతి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, పాండు, ప్రదీప్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల హక్కుల సాధనలో టీఎన్జీవో సంఘం ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. సభ్యత్వం అనేది కేవలం డబ్బుల వసూలు కాదని, అది సంఘం బలాన్ని చాటే పునాది అని అభివర్ణించారు. ప్రశ్నించే పోరాట యోధులను ఒకే వేదికపైకి తీసుకురావడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. అత్యవసర సమయాల్లో వారు ప్రాణాలకు తెగించి సైనికుల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

పశుసంవర్ధక శాఖలో జరిగిన నమోదు కార్యక్రమంలో గిరిధర్ రావు, కమలాకర్, అభిషేక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మూగజీవాలకు సేవ చేస్తూ వీరు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ట్రెజరీ శాఖలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, కొండయ్య, శశి, మహేందర్, రాధా లక్ష్మి పాల్గొన్నారు. ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర స్థాయి నేతలు మారం జగదీశ్వర్, ముజీబ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జేడీ నల్ల లింగారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ పాల్గొన్నారు. నాయకులు సంగ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్, సర్దార్ అరవింద్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వరరావు పర్యవేక్షించారు. ఉద్యోగులు రాజేష్, హైమావతి, హరిప్రియ, జగన్ గౌడ్, విజయలక్ష్మి, తోటరాజు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



- **10వ వార్డు కౌన్సిలర్ సంగీత ఆధ్వర్యంలో వేడుకలు**
- **పౌష్టికాహారంపై అవగాహన కల్పించిన అధికారులు**
- **అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు అందజేత**

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం

**వేములవాడ, మార్చి 05 (మనసులో మాట):**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని పదో వార్డు ఓల్డ్ అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం వేడుకను ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత, సీడీపీఓ సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గర్భిణీలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించడంతో పాటు వారికి సాంప్రదాయ పద్ధతిలో శ్రీమంతాలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. గర్భిణీలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ అంగన్వాడీ సేవలని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ అధికారి రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్ ఎస్. జ్యోతి పాల్గొన్నారు. వీరితో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# బాలికల పాఠశాలలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట

- **బిచ్కుందలో ఘనంగా నిర్వహించిన మహోత్సవం**
- **మల్లికార్జున్ అప్ప స్వామి ఆధ్వర్యంలో వేద పూజలు**
- **మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కర్ ముఖ్య అతిథిగా హాజరు**




**జుక్కల్, మార్చి 05 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కథగావ్ మఠాధిపతి మల్లికార్జున్ అప్ప స్వామి నేతృత్వంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రీయంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కర్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి ప్రేమ్ షెట్ హాజరయ్యారు. వారితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు నౌషా నాయక్, దర్బల్ గంగాధర్, సందాని, ముజ్జు, మారుతి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు మఠం సంతప్ప, సోపాన్ సార్, బి. సాయిలు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు టి. మనోహర్, భూమన్న, మల్లికార్జున్, పద్మభూషణ్, దేవారావ్ సహా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేశారు.

# పట్టుదలతో చదివితేనే విజయం

**టీఆర్జీపీఏ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్**

**పదవ తరగతి పరీక్షలపై గురుకుల విద్యార్థులకు అవగాహన**

**క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలని పిలుపు**

**కోహెడ, మార్చి 05 (మనసులో మాట):**

పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని టీఆర్జీపీఏ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ వంతడుపుల పేర్కొన్నారు. ఈ పరీక్షలు కేవలం మార్కుల కోసమే కాకుండా, భవిష్యత్తు చదువులు, జీవిత లక్ష్యాలకు పునాదిగా నిలుస్తాయని తెలిపారు. గురువారం కోహెడ గురుకుల విద్యార్థులను కలిసి వారికి పరీక్షలపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల విద్యార్థులు మంచి ప్రతిభ కలవారని, క్రమశిక్షణతో చదివితే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని భరోసా ఇచ్చారు. విద్యార్థుల విజయమే తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు గౌరవం తీసుకువస్తుందని చెప్పారు. గురుకులంలో చదివే వారికి మంచి వాతావరణం, ప్రతిభావంతులైన గురువులు ఉన్నారని, ఈ అవకాశాన్ని కష్టపడి చదివి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షలను భయం లేకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, రేపటి దేశ భవిష్యత్తుకు సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం వెంకట్రామిరెడ్డి, అధ్యాపకులు సంతోష్, తిరుపతి రెడ్డి, సుజాత పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల సంఘం సభ్యులు హాజరయ్యారు.





# పాముకాటుతో పాడి గేదె మృతి

**రైతుకు పుట్టెడు దుఃఖం**

**బస్వాపూర్‌లో 80 వేల విలువైన పశువు బలి**

**ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థుల వేడుకోలు**

**కోహెడ, మార్చి 05 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాలెం శ్రీనివాస్ గౌడ్ అనే రైతుకు చెందిన పాడి గేదె పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే బుధవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద గేదెను కట్టివేశారు. గురువారం ఉదయం వెళ్లి చూసేసరికి గేదె మృత్యువాత పడి ఉంది. సుమారు 80 వేల రూపాయల విలువైన పాడి గేదె చనిపోవడంతో ఆ రైతు బోరున విలపించాడు. తన జీవనోపాధిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. పాముకాటుతో నష్టపోయిన పేద రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశం
- వెల్లుల్ల గ్రామంలో నిర్మాణాల పరిశీలన



**జగిత్యాల, మార్చి 05 (మనసులో మాట):**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లబ్ధిదారులను కోరారు. గురువారం మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణానికి వాడుతున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ ధరలతో పాటు వాటి నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరగాలని సూచించారు. ఇళ్లు త్వరగా పూర్తయితేనే ప్రభుత్వ నిధులు వేగంగా విడుదలవుతాయని, కాబట్టి లబ్ధిదారులు పనులను జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో హౌసింగ్ పీడీ ప్రసాద్, మెట్ పల్లి ఎంపీడీవో, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# బకాయిలు కట్టని మిల్లర్లపై క్రిమినల్ కేసులు

- కలెక్టర్ హెచ్చరిక
- శనివారం లోగా జరిమానా చెల్లించాల్సిందే
- డిఫాల్టర్ల ఆస్తుల లావాదేవీలపై ఆంక్షలు

**పెద్దపల్లి, మార్చి 05 (మనసులో మాట):**

బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెండింగ్ సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బకాయిలపై డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిఎంఆర్ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని మిల్లర్లు తమకు విధించిన జరిమానా సొమ్మును శనివారం నాటికి చెల్లించాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి రికార్డుల్లో ఉన్న ధాన్యం మిల్లుల్లో కనిపించడం లేదని, ఇందుకు సంబంధించి బకాయిలను కచ్చితంగా వసూలు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. బకాయిలు చెల్లించని వారిని బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు వారి డైరెక్టర్లు, లీజుదారులు, కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని వెల్లడించారు. డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ.. డిఫాల్టర్లుగా మారిన మిల్లర్లపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని, జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తెచ్చుకోకుండా సకాలంలో బకాయిలు కట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# చెన్నాయపల్లిలో తల్లిదండ్రుల నిరసన

- స్పీడ్ బ్రేకర్లు వేయాలని డిమాండ్
- పాఠశాల పక్కన మృత్యువులా దూసుకెళ్తున్న భారీ వాహనాలు
- విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన



**చిన్నశంకరంపేట, మార్చి 05 (మనసులో మాట):**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలోని చెన్నాయపల్లి గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం నిరసన చేపట్టారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న బీటీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని వారు డిమాండ్ చేశారు. రహదారిపై వాహనాలు అతివేగంగా వెళ్తుండటంతో గతంలో పలువురు విద్యార్థులు ప్రమాదాల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం, రహదారికి అతి దగ్గరగా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నట్లు తెలిపారు. ఇదే మార్గంలో ఉన్న కావేరి స్టీల్ కంపెనీకి చెందిన భారీ లారీలు నిత్యం అతివేగంగా వెళ్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి తమ పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.

# నిరుపేద వధువు పెళ్లికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**కల్వకుంటలో పది వేల రూపాయల విరాళం అందజేత**

**పేదలకు అండగా ఉంటామన్న కాంగ్రెస్ నేతలు**



**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**

మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో గురువారం జరిగిన ఓ నిరుపేద వధువు వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన ఎన్నె రజిత – లక్ష్మణ్ దంపతుల కుమార్తె నందిని పెళ్లికి కాంగ్రెస్ నాయకులు చింతల స్వామి, రంగరాజ కిషన్, రావిపల్లి రవీందర్ రెడ్డి హాజరయ్యారు. వారు బాధిత కుటుంబానికి పది వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ఆపద సమయాల్లోనూ తమ వంతు సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బ్యాగరి రాజేష్, పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు రంగ శేఖర్, బురాని లక్ష్మీ నర్సింలు, బొడిగె ఎల్లం, ఎన్నె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

**చైర్‌పర్సన్ లావణ్య**

**మార్చి 6 నుండి 99 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు**

**పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దృష్టి**

**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ కార్యాచరణ కొనసాగుతుందని వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ చేరవేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ 99 రోజుల ప్రణాళికలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. రామాయంపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సంఘ సేవకుడు రాజిరెడ్డి ఉదారత**

**వెంకటాపూర్‌లో విషాదం.. అండగా నిలిచిన గ్రామస్థులు**

**ప్రమాదవశాత్తు మృతి చెందిన రేఖయ్య కుటుంబానికి పరామర్శ**



**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**

మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాదం అందరినీ కలిచివేసింది. గ్రామానికి చెందిన నడిపోళ్ల రేఖయ్య ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి తీరని దుఃఖంలో మునిగిపోయింది. బాధిత కుటుంబం పరిస్థితిని తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి మానవత్వంతో స్పందించారు. గురువారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కష్టాన్ని చూసి చలించిన ఆయన.. తన వంతు సహాయంగా తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సమాజం అంతా ఏకమై బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్థులు కూడా ఈ ఉదారతను అభినందిస్తూ.. రేఖయ్య కుటుంబానికి అవసరమైన ఇతర సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని రాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, నరేష్, ఎల్లయ్య, యాదయ్య, నాగమల్లయ్య, రాములు, సునీల్ తో పాటు ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మండల విద్యాధికారిగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఎంఆర్‌సీ కార్యాలయంలో ఘనంగా అభినందన సభ**

**విద్యాభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఎంఈఓ వెల్లడి**



**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల నూతన విద్యాధికారిగా (ఎంఈఓ) మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి సంగాని యాదగిరి పాల్గొని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ నిజాంపేట్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాందేవ్ వెంకటేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేశరాజు రమేష్ బాబు పాల్గొన్నారు. వారితో పాటు తిరుపతి, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, రవీందర్ రెడ్డి, దేవయ్య, శ్రీనివాస్, సీఆర్‌పీ రాజు, ఎంఐఎస్ స్వామి హాజరై నూతన విద్యాధికారిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# పేదల వైద్యమే మా లక్ష్యం

## డాక్టర్ మోహన్ నాయక్

**'మీ ఇంటింటికి - మీ గడప గడపకు' కార్యక్రమంలో పర్యటన**

**రామాయంపేట అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారం**

**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**

సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ అన్నారు. 'మీ ఇంటింటికి – మీ గడప గడపకు' కార్యక్రమంలో భాగంగా ఆయన తన సతీమణి మీనాక్షితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇటీవలే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు, మందుల పంపిణీపై ప్రజల స్పందనను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

వైద్య శిబిరాల ద్వారా చాలా మంది లబ్ధి పొందారని, భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని మోహన్ నాయక్ హామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్త మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారంతో రామాయంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. వెనుకబడిన ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు తోడ్పడాలని కోరారు.

ప్రజల కోరిక మేరకు ఇంకా ఎలాంటి సామాజిక, వైద్య కార్యక్రమాలు చేపడితే బాగుంటుందనే అంశంపై సలహాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిలుక స్వామి, నాయకులు పీట్ల ప్రకాష్, కిష్టారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందనలు

**రాజ్యసభ అభ్యర్థికి శుభాకాంక్షల వెల్లువ**

**మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి బి-ఫాం ప్రక్రియలో పాల్గొన్న నేత**




**పెద్దపల్లి, మార్చి 05 (మనసులో మాట):**

కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన తన ఆత్మీయ సోదరుడు వేం నరేందర్ రెడ్డికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బి–ఫాం స్వీకరణ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సహచర శాసనసభ్యులతో కలిసి నరేందర్ రెడ్డిని విజయరమణ రావు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ భవన నిర్మాణానికి భూమి పూజ

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్ అనూష**

**యాదవ సంఘం నేతల సమక్షంలో వైభవంగా శంకుస్థాపన**



**పెద్దపల్లి, మార్చి 05 (మనసులో మాట):**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 11వ వార్డులో యాదవ చారిటబుల్ ట్రస్ట్ భవన నిర్మాణ పనులకు గురువారం ఘనంగా అంకురార్పణ జరిగింది. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ వేడుకలో 11వ వార్డు కౌన్సిలర్ పూదరి అనూష మహేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మారం తిరుపతి యాదవ్, మేకల మల్లేశం యాదవ్, గంట రాములు యాదవ్ పాల్గొన్నారు. అలాగే సందనబోయిన రాజేందర్ యాదవ్, తమ్ముడబోయిన ఓదెలు యాదవ్, రాజాం కొమురయ్య యాదవ్, బత్తిని లక్ష్మయ్య యాదవ్, కొమ్ము సంపత్ యాదవ్, అట్ల లక్ష్మయ్య యాదవ్ తో పాటు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యాదవ సామాజిక వర్గ అభివృద్ధికి ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**సీఐ కరుణాకర్**

**సూర్య గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా 'చాంపియన్స్ చాలెంజ్'**

**చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు పిలుపు**



**జగిత్యాల, మార్చి 05 (మనసులో మాట):**

క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో "చాంపియన్స్ చాలెంజ్" పేరిట స్పోర్ట్స్ మీట్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ కరుణాకర్ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో ముందడుగు వేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, స్థానిక సర్పంచ్ దావ తిరుపతి పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.







# వెంకటాపూర్‌లో వైభవంగా గడప ప్రతిష్ఠాపన

- ఎల్లమ్మ ఆలయ నిర్మాణంలో కీలక ఘట్టం
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సర్పంచ్ దంపతులు, గ్రామస్థులు

**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకకు గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి దంపతులతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు భారీగా తరలివచ్చారు.

ఉదయం 9:42 గంటల శుభ ముహూర్తంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ క్రతువు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, కలశ పూజ, ప్రత్యేక హోమాలు జరిగాయి. గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హారతులు ఇచ్చి దేవతకు నైవేద్యాలు సమర్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, శాంతి సౌభాగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలి

**తహసీల్దార్ తహసీల్దార్ రజని కుమారి**


**ప్రజా పాలనపై సమీక్ష**



**రామాయంపేట, మార్చి 05 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను మండలంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు తహసీల్దార్ రజని కుమారి చర్యలు చేపట్టారు. గురువారం మండల, గ్రామ స్థాయి సిబ్బందితో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత పాటించాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించాల్సిన సేవలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# తమ్ముడిని చంపిన అన్నలకు 10 ఏళ్ల జైలు




- కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు
- పదేళ్ల క్రితం మాదాపూర్‌లో జరిగిన దారుణం

**శేరిలింగంపల్లి, మార్చి 05 (మనసులో మాట):**

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పదేళ్ల క్రితం జరిగిన ఓ దారుణ హత్య కేసులో ముగ్గురు నిందితులకు రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పు వివరాలను సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేంద్ర ప్రసాద్ మిశ్రా (29), ధర్మేంద్ర ప్రసాద్ మిశ్రా (45), బీరేంద్ర ప్రసాద్ మిశ్రా (37) అన్నదమ్ములు మాదాపూర్ సిద్ధిక్‌నగర్‌లో అద్దెకు ఉండేవారు.

నవంబర్ 18, 2016న వీరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రాపై ముగ్గురు అన్నలు కత్తి, కిటికీ గాజు పలకతో దాడి చేశారు. ఈ దాడిలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రా గొంతు వద్ద తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. దర్యాప్తు తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన కూకట్‌పల్లి ఆరో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి సి. పావని నిందితులను దోషులుగా తేల్చారు. ముగ్గురికీ పదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# బాగలాంబిక అమ్మవారిని దర్శించుకున్న అదనపు ఎస్పీ

**జిల్లా ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు**

**శివంపేటలో అదనపు ఎస్పీ మహేందర్ కు ఘన స్వాగతం**



**శివంపేట, మార్చి 05 (మనసులో మాట):**

మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గురువారం శివంపేట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ బాగలాంబిక దేవి శక్తి పీఠాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. మహేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ శాంతి, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా ఈ వేడుకలో భాగస్వాములయ్యారు.



# న్యాయవాదిపై ఎస్ఐ దాడి.. మెదక్ బార్ అసోసియేషన్ నిరసన

- కోర్టు గేటు వద్ద న్యాయవాదుల ఆందోళన.. విధుల బహిష్కరణ
- పాపన్నపేట ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు

**మెదక్, మార్చి 05 (మనసులో మాట):**

పాపన్నపేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ న్యాయవాది సతీష్ పై చేయి చేసుకోవడాన్ని మెదక్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నిరసనగా గురువారం మెదక్ జిల్లా కోర్టు ప్రధాన గేటు వద్ద న్యాయవాదులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్కంటి రాములు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన సతీష్ ను ఎస్ఐ దుర్భాషలాడటం, దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.



తాను న్యాయవాదిని అని పరిచయం చేసుకున్నప్పటికీ ఎస్ఐ ఏమాత్రం పట్టించుకోకుండా దుర్మార్గంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడికి పాల్పడిన ఎస్ఐపై కేసు నమోదయ్యే వరకు న్యాయవాద వృత్తిని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించాలని.. లేనిపక్షంలో రాష్ట్ర డిజిపి, ఐజీ దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోరాడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి, ఫజల్ అలీ, జీవన్ రావు, రవీందర్, వెంకటేశం, రామ శర్మ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# వరల్డ్ కప్ షాక్..

## పాపం ఆఫ్ఘన్ క్రికెట్ టీం కెప్టెన్ ఔట్!

## కొత్త సారథి ఎవరంటే?

**ఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. టీ20 వరల్డ్ కప్ 2026లో జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో కెప్టెన్సీలో మార్పులు చేస్తూ కీలక ప్రకటన విడుదల చేసింది. స్టార్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ స్థానంలో యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ ను ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు కొత్త కెప్టెన్‌గా నియమించింది. టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ 'డి'లో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఘోరంగా విఫలమైంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి, మొదటి రౌండ్‌లోనే ఈ మెగాటోర్నీ నుంచి ఆఫ్ఘన్ నిష్క్రమించింది. రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో బోర్డు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### ఎవరీ ఇబ్రహీం జద్రాన్..

డిసెంబర్ 12, 2001 ఖోస్త్, ఆఫ్ఘనిస్థాన్‌లో జన్మించిన ఇబ్రహీం జద్రాన్ ఆఫ్ఘన్ జట్టులో నమ్మదగ్గ ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన వయస్సు 24 ఏళ్ల 83 రోజులు. ఇబ్రహీం జద్రాన్ క్రికెట్ ప్రస్థానం పరిశీలిస్తే.. కుడిచేతి వాటం బ్యాటర్, పార్ట్ టైమ్ మీడియం పేస్ బౌలర్‌గా జట్టుకు సేవలందిస్తున్నాడు. ఇబ్రహీం జద్రాన్ ప్రస్తుతం ఆఫ్ఘన్ జట్టులో కీలక ఓపెనర్‌గా మూడు ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. ఇప్పటివరకు ఇబ్రహీం జద్రాన్ తన టీ20 కెరీర్‌లో అద్భుతమైన గణాంకాలను నమోదు చేశాడు. ఆడిన 65 మ్యాచుల్లో 1865 పరుగులు, 33.30 సగటు, 114.83 స్ట్రైక్ రేట్‌ను నెలకొల్పాడు. ఇందులో 16 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి.

### ఇబ్రహీం రికార్డులు ఇవే:

ఇబ్రహీం కేవలం టీ20ల్లోనే కాకుండా టెస్టులు, వన్డేల్లోనూ నిలకడగా రాణిస్తున్నాడు.. ఇప్పటి వరకు 8 టెస్టు మ్యాచులు ఆడి 602 పరుగులు (సగటు: 37.62) నమోదు చేశాడు. అలాగే 39 వన్డే మ్యాచుల్లో 1869 పరుగులు (సగటు: 51.91) చేశాడు. టీ20ల విషయానికి వస్తే.. 65 మ్యాచుల్లో 1865 పరుగులు (సగటు: 33.30) చేశాడు. 2026 వరల్డ్ కప్ వైఫల్యం తర్వాత ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్‌ను మళ్లీ గాడిలో పెట్టాల్సిన భారీ బాధ్యత ఇప్పుడు ఇబ్రహీం భుజస్కంధాలపై ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# క్యూరేటర్‌తో గంభీర్ వాగ్వాదం

**ముంబై:** ముంబైలోని ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియంలో టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ఆతిథ్యమిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న ఈ హై వోల్టేజ్ పోరుకు ముందు పిచ్ రిపోర్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా వాంఖడే పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంలా ఉంటుంది, కానీ ఈసారి బయటకు వచ్చిన పిచ్ దృశ్యాలు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను కాస్త కలవరపెడుతున్నాయి. పిచ్‌పై స్పష్టంగా కనిపిస్తున్న పచ్చని గడ్డి, పేస్ బౌలర్లకు వరంగా మారేలా కనిపిస్తోంది. పిచ్ కండిషన్స్ చూసిన భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, పిచ్ క్యూరేటర్‌తో తీవ్రంగా చర్చించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్ సమయంలో గంభీర్ క్యూరేటర్‌తో చాలా సీరియస్‌గా మాట్లాడటం, అసంతృప్తి వ్యక్తం చేయడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల బంతి అనూహ్యంగా స్వింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లాండ్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ ఉడ్ వంటి వారు భారత టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది.వాంఖడే స్టేడియం చరిత్రను పరిశీలిస్తే, ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభమని పేరుంది. కానీ ఈ గడ్డి పిచ్ కనుక మారకపోతే, టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని దెబ్బకొట్టాలని చూస్తుంది. ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఐపీఎల్ వల్ల ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ఒకవేళ పిచ్ పేసర్లకు అనుకూలిస్తే, ఇంగ్లాండ్ బౌలింగ్ అటాక్ భారత్‌కు కఠిన సవాల్ విసరడం ఖాయం. మరోవైపు భారత్ కూడా జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లపై భారీ ఆశలు పెట్టుకుంది. ఈ పిచ్ వివాదంపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్‌లో మనకు అనుకూలమైన స్పిన్ పిచ్ కాకుండా, పేస్ ఫ్రెండ్లీ పిచ్‌ను సిద్ధం చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తుంటే, అసలైన పోరు పిచ్‌తో సంబంధం లేకుండా ఆటగాళ్ల ప్రతిభపైనే ఆధారపడి ఉంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, గంభీర్ ఆందోళన చూస్తుంటే మ్యాచ్ గమనాన్ని పిచ్ శాసించబోతోందని స్పష్టమవుతోంది.







# ఫైనల్‌కు చేరిన టీమిండియా

- 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై భారత్ విజయం
- భారత్-253/7.. ఇంగ్లండ్-246/7

**ముంబై:** టీ20 ప్రపంచకప్‌లో భారత క్రికెట్ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో జరిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఇంగ్లండ్ ఓపెనర్లు బట్లర్ (25), సాల్ట్ (5) త్వరగానే అవుట్ అయినప్పటికీ, యువ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో భారత్‌ను వణికించాడు. కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో సెంచరీ బాదిన బెథెల్, విల్ జాక్స్‌తో కలిసి 77 పరుగులు, శామ్ కరన్‌తో కలిసి 50 పరుగుల భాగస్వామ్యాలను నెలకొల్పి ఇంగ్లండ్‌ను విజయం అంచులకు తీసుకెళ్లాడు. కానీ.. మ్యాచ్ ఉత్కంఠగా మారుతున్న సమయంలో భారత ఫీల్డింగ్, ముఖ్యంగా అక్షర్ పటేల్ పట్టిన క్యాచ్‌లు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాయి. హ్యారీ బ్రూక్ ఇచ్చిన కష్టమైన క్యాచ్‌ను పరుగెత్తుకుంటూ వెనక్కి వెళ్లి అక్షర్ అందుకోవడం హైలైట్‌గా నిలిచింది. అలాగే విల్ జాక్స్ అవుట్ అయిన సమయంలో అక్షర్, దూబేలు కలిసి చేసిన రిలే క్యాచ్ స్టేడియంను హోరెత్తించింది. చివరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరమవ్వగా, సూర్యకుమార్ యాదవ్ బంతిని శివమ్ దూబే చేతికి ఇచ్చాడు. మొదటి బంతికే ప్రమాదకరంగా మారిన బెతెల్ రనౌట్ కావడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత జోఫ్రా ఆర్చర్ వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో ఇంగ్లండ్ 246/7 పరుగులకు పరిమితమైంది. హార్దిక్ పాండ్యా కీలక సమయంలో శామ్ కరన్ వికెట్ తీయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ వేగాన్ని అడ్డుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా తన 4 ఓవర్లలో కేవలం 33 పరుగులు ఇచ్చి హ్యారీ బ్రూక్ వికెట్ తీసి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ భారీగా పరుగులు ఇచ్చుకున్నప్పటికీ విల్ జాక్స్ వికెట్ తీసి కీలక బ్రేక్ ఇచ్చాడు. అద్భుతమైన బ్యాటింగ్, చురుకైన ఫీల్డింగ్, సమయస్ఫూర్తితో కూడిన బౌలింగ్‌తో టీమిండియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు అందరి కళ్లు న్యూజిలాండ్‌తో జరగబోయే గ్రాండ్ ఫైనల్‌పైనే ఉన్నాయి.

## రఫ్ఫాడించిన సంజు, దూబే..

ముంబై: టి20 వరల్డ్ కప్ 2026 రెండవ సెమీ-ఫైనల్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 07 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. ఇంగ్లండ్ కు 254 పరుగుల భారీ టార్గెట్ ను నిర్దేశించింది. సంజు సామ్సన్ , అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అభిషేక్ మంచి ఫామ్‌లో ఉన్నట్లు కనిపించాడు. కానీ 9 పరుగులకే విల్ జాక్స్ చేతిలో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు, ఇషాన్ జాగ్రత్తగా ఆడి పవర్‌ప్లేలో (6 ఓవర్లు) స్కోరును 67/1కి తీసుకెళ్లారు. పవర్‌ప్లే ముగిసిన వెంటనే, సంజు 26 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ 8.3 ఓవర్లలో 100 పరుగులు సాధించింది, ఇది ా20 ప్రపంచ కప్ నాకౌట్‌లో ఒక జట్టు చేసిన






రెండవ వేగవంతమైన స్కోరు, నిన్న (మార్చి 4) దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ 7.5 ఓవర్లలో 100 పరుగులు చేసిన విషయం తెలిసిందే. ఇషాన్ కిషన్ (39) మంచి ఫామ్‌లో కనిపించాడు, కానీ ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో పెద్ద షాట్‌కు దిగాడు. విల్ జాక్స్ లాంగ్-ఆఫ్‌లో అద్భుతమైన క్యాచ్ తీసుకున్నాడు. ఇషాన్ అవుట్ కావడంతో భారత స్కోరు 117/2కి తగ్గింది. ఆ తర్వాత సంజు దుబేతో కలిసి ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కానీ విల్ జాక్స్ వేసిన బంతిని సంజు ఇన్సైడ్-అవుట్ షాట్ కోసం కొట్టాడు. సామ్సన్ 42 బంతుల్లో 89 పరుగులు చేసి సెంచరీ మిస్ అయ్యాడు. సంజు అవుట్ అయ్యాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు. శివమ్ దూబే రనౌట్ అయ్యాడు. 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. ఆరో వికెట్ తిలక్ వర్మ రూపంలో పడిపోయింది. 7 బంతుల్లో 03 సిక్సర్లతో 21 పరుగులు చేశాడు. ఏడవ వికెట్ హార్దిక్ పాండ్యా 27 పరుగులు చేశాడు.

# ఐపీఎల్ షెడ్యూల్ ముక్కలుగా ఎందుకు?

## ఐపీఎల్ షెడ్యూల్‌పై అసెంబ్లీ ఎన్నికల ప్రభావం

- టీ20 వరల్డ్ కప్, స్టేడియంల ఏర్పాట్లపై సన్నాహాలు
- ఇతర ఫ్రాంచైజీల హోమ్ గ్రౌండ్ సమస్యలు
- షెడ్యూల్ రిలీజ్ సమయం.. ప్రారంభ తేదీ

**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 (ఐపీఎల్ 19) సందడి మొదలైంది. అయితే, గతంలోలా కాకుండా ఈసారి బీసీసీఐ పూర్తి షెడ్యూల్‌ను ఒకేసారి ప్రకటించకుండా, రెండు విడతలుగా విడుదల చేస్తోంది. మార్చి 6 లేదా 7న మొదటి విడత షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ వినూత్న నిర్ణయం వెనుక ఉన్న బలమైన కారణాలను పరిశీలిస్తే...




### 1. అసెంబ్లీ ఎన్నికల ప్రభావం

ఈ ఏడాది ఐపీఎల్ జరిగే సమయంలోనే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ , పుదుచ్చేరి వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లకు భారీ ఫ్యాన్ బేస్ ఉంది. ఎన్నికల నిర్వహణలో పోలీసులు , భద్రతా బలగాలు నిమగ్నమై ఉండటం వల్ల, అదే సమయంలో స్టేడియంల వద్ద భారీ భద్రతను కల్పించడం సవాలుగా మారుతుంది. అందుకే కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలను ప్రకటించిన తర్వాతే, ఆయా నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణపై క్లారిటీ వస్తుందని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

### 2.ా20 వరల్డ్ కప్ , స్టేడియంల సర్దుబాటు

ఐపీఎల్ ప్రారంభానికి కొద్దిరోజుల ముందే (మార్చి 8) ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ముగుస్తుంది. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా , చెన్నై వంటి ప్రధాన స్టేడియంలు ప్రస్తుతం వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ స్టేడియంలను అంతర్జాతీయ టోర్నమెంట్ మోడ్ నుండి ఐపీఎల్ బ్రాండింగ్‌కు మార్చడానికి, పిచ్‌లను తిరిగి సిద్ధం చేయడానికి గ్రౌండ్ స్టాఫ్‌కు కొంత సమయం అవసరం. రెండు విడతల షెడ్యూల్ వల్ల ఆయా స్టేడియంలకు తగినంత సమయం దొరుకుతుంది.

### 3. ఇతర ఫ్రాంచైజీల హోమ్ గ్రౌండ్ సమస్యలు

రాజస్థాన్ రాయల్స్ తమ హోమ్ గ్రౌండ్ అయిన జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంకు సంబంధించి కొన్ని సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటోంది. దీంతో వారు కొన్ని మ్యాచ్‌లను గౌహతి లేదా పూణేలో నిర్వహించే ఆలోచనలో ఉన్నారు. అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా తమ హోమ్ మ్యాచులలో కొన్నింటిని రాయ్‌పూర్‌లో నిర్వహించాలని భావిస్తోంది. ఇలాంటి వేదికల మార్పులపై స్పష్టత రావడానికి కూడా కొంత సమయం పడుతుంది. మొదటి విడతలో సుమారు 15-20 రోజుల మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల కానుంది. ఎన్నికల తేదీల ప్రకటన తర్వాత మే 31న జరిగే ఫైనల్ వరకు పూర్తి షెడ్యూల్ అందుబాటులోకి వస్తుంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.


KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక




## మెగాస్టార్ మూవీలో రాశీ?

మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం దర్శకుడు బాబీ (కె.ఎస్. రవీంద్ర)తో మరో సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపికపై ప్రస్తుతం ఫిల్మ్ నగర్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో రెండో కథానాయికగా రాశీ ఖన్నా కనిపించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. గ్లామర్‌తో పాటు నటనతో గుర్తింపు పొందిన రాశీ ఖన్నా ఈ ప్రాజెక్ట్‌లో భాగమైతే సినిమాకు మరింత ఆకర్షణ పెరుగుతుందని భావిస్తున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో కూడా నటిస్తున్నట్లు సమాచారం. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది.

## మోనోకినిలో ఖుషీ కపూర్ గ్లామర్



యువ నటి ఖుషీ కపూర్ తాజాగా చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో ఆకర్షణగా మారింది. ఈ ఫోటోల్లో ఆమె మోనోకిని స్టైల్ డ్రెస్‌లో స్టైలిష్‌గా కనిపించింది. పైభాగంలో కార్సెట్ తరహా ఫిట్‌తో సున్నితమైన లేస్ డిజైన్ ఉండగా, కింద భాగంలో పూల ఆకృతులతో ఉన్న డిజైన్ డ్రెస్‌కు ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చింది. ఈ అవుట్‌ఫిట్ ఆమె లుక్‌ను గ్లామర్‌గా చూపిస్తూ కూడా క్లాసీ టచ్‌ను ఇచ్చింది. ఫోటోషూట్‌లో ఖుషీ కాస్త వాలి కూర్చుని కెమెరాకు సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఆకట్టుకునే పోజులు ఇచ్చింది. ఆమె స్టైల్ చాలా సహజంగా కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ కూడా ఫోటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పింక్ రంగు గోడపై ఉన్న పాతకాలపు డిజైన్ ప్యానెల్స్, వెనుక కనిపించే పెయింటింగ్ కలిసి ఫోటోలకు పాతకాలపు అందాన్ని తీసుకొచ్చాయి. అలాగే వింటేజ్ వేవ్స్ తరహా హెయిర్ స్టైల్ ఆమె ముఖాన్ని మరింత అందంగా హైలైట్ చేసింది. మొత్తానికి ఈ ఫోటోషూట్‌తో ఖుషీ కపూర్ గ్లామర్‌తో పాటు తన స్టైల్‌ను మరోసారి చూపించింది.




## ఎట్టకేలకు ఓటిటిలోకి భర్త మహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

## ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

### 19నే వస్తున్న భగత్ సింగ్



'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.



## ఫాంటసీ టచ్‌తో వృషకర్మ.. గ్లింప్స్

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హారర్ అంశాలకు తోడు సామాజిక సందేశం కూడా ఉండేలా దర్శకుడు కథను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి పాత్ర కూడా కథలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, మ్యూజిక్ అన్నీ కలిసి ఈ సినిమాను ఒక కొత్త అనుభూతిగా మార్చేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్లింప్స్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. చాలా మంది అభిమానులు ఈసారి నాగ చైతన్య ఖచ్చితంగా ఒక బిగ్ హిట్ అందుకుంటాడు అని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విభిన్న కథలతో ముందుకు వస్తున్న నాగ చైతన్య, 'వృషకర్మ'తో మరో కొత్త ప్రయోగం చేయబోతున్నాడని చెప్పొచ్చు. మొత్తానికి, భయానక వాతావరణం, థ్రిల్లింగ్ అంశాలు, ఫాంటసీ టచ్‌తో 'వృషకర్మ' ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌తోనే ఈ సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇక పూర్తి కథ ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.